హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక...
దినపత్రిక
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

విలేకరులు కావలెను
పీపుల్స్ న్యూస్
9866330400

www.peoplesnews.in తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 221 మంగళవారం, ఏప్రిల్ 22, 2025 , పేజీలు - 12 వెల: 2/-
Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad



## ఒసాకా ఎక్స్ పోలో తెలంగాణ పెవిలియన్

- పెవిలియన్‌లో భారత రైజింగ్ బృందం

**హైదరాబాద్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ):** జపాన్‌లోని ఒసాకాలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ఒసాకా ఎక్స్ పోలో తెలంగాణ రాష్ట్రం తన ప్రత్యేకమైన పెవిలియన్‌ను ఘనంగా ప్రారంభించింది. కిటాక్యూషు నుంచి ఒసాకా చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం భారత పెవిలియన్లో అడుగు పెట్టింది. భారత పెవిలియన్లో ప్రత్యేకంగా ఏర్పాటు- చేసిన తెలంగాణ జోన్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు, ఐటీ- పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ప్రారంభించారు. ??ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఒసాకో ఎక్స్ పో నిర్వహిస్తారు. ఒసాకో ఎక్స్ పోలో పాల్గొన్న మన దేశంలోని తొలి రాష్ట్రం తెలంగాణ కావటం విశేషం. ఒసాకా ఎక్స్ పో వేదికపై తెలంగాణ తన వైవిధ్యమైన సంస్కృతి, అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక అనుకూల వాతావరణం, సాంప్రదాయ కళలు,పర్యాటక ఆకర్షణలను ప్రపంచం నలుమూలాల నుంచి వచ్చే సందర్శకులకు చాటిచెప్పనుంది. తెలంగాణ పెవిలియన్‌లో రాష్ట్ర సాంకేతిక పురోగతి, సాంస్కృతిక వారసత్వం, పర్యాటక సంపదను ప్రతిబింబించే ప్రదర్శనలు ఏర్పాటు- చేశారు. ఈ వేదిక ద్వారా అంతర్జాతీయ పెట్టు-బడులను ఆకర్షించడంతో పాటు-, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించే దిశగా తెలంగాణ అడుగులు వేస్తోంది.

## పేదల గుడిసెలు కూల్చి రోడ్లు వేస్తారా...?

- ఎపి అధికారి తీరుపై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ):** ఏపీ అధికారి హైకోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన పై సుప్రీం కోర్టు ఘాటైన వ్యాఖ్యలు చేసింది. 2013లో హైదరాబాదులో మురికి వాడలను కూల్చొద్దని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. 80 మంది పోలీసులను పెట్టి ఉత్తర్వులను ఉల్లంఘిస్తారా అని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి

వివరాలు 2లో

## అంబేడ్కర్ అందరివాడు...

- కొందరికే పరిమితం చేయడం తగదు
- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి



**కరీంనగర్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ):** అంబేడ్కర్ అందరివాడని, ఆయనను కేవలం దళితులకు చెందిన నేతగా చూడరాదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ శుభమంగళ గార్డెన్ లో జయంతి ఉత్సవాల్లో కేంద్రమంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. కొంతమంది ఆ మహనీయుడిని దళితులకే పరిమితం చేస్తున్నారని .. కాని ఆయన భారతదేశ ప్రజలందరికి దేవుడన్నారు. అంబేడ్కర్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని బండి సంజయ్ సూచించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పడినన్ని అవమానాలు ఎవరు ఎదుర్కోలేదన్న కేంద్రమంత్రి వాటినే సోపానాలుగా మార్చుకొని తన చదువును దేశానికి ధారపోసిన గొప్పనేత అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను అవమానించిందని.. ఆయనకు భారతరత్న ఇవ్వకుండా... ఎన్నికల్లో ఓడించిందన్నారు. అంబేద్కర్ చనిపోతే ఢిల్లీలో అంత్యక్రియలు చేసేందుకు అభ్యంతరం తెలిపిన కాంగ్రెస్ పార్టీ .. ఆయన పార్థివ దేహాన్ని ముంబయికి పంపి అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ విమాన చార్జీలు వసూలు చేసిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను బీజేపీ అమలు చేస్తుంటే కాంగ్రెస్ ఆయన చరిత్రను కనుమరుగు చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు. ఒకప్పుడు రిజర్వేషన్లను వ్యతిరేకించిన కాంగ్రెస్ ఓట్లకోసం ముస్లిం రిజర్వేషన్లకు కుట్ర చేసిందని కేంద్రమంత్రి బండిసంజయ్ అన్నారు.

## అమెరికా వేదికగా ఇసిపై రాహుల్ ఆరోపణలు


- మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై వ్యాఖ్య
- రాహుల్ తీరుపై భగ్గుమన్న బిజెపి
- విదేశీ గడ్డపై ఇలాంటి వ్యాఖ్యలా అంటూ విమర్శలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ):** భారత ఎన్నికల కమిషన్ పూర్తిగా రాజీ పడిందని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అమెరికాలో ఓ కార్యక్రమంలో ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో హాజరైన వోటర్ల గణాంకాలను రాహుల్ ఉటంకిస్తూ ఎన్నికల కమిషన్‌పై విరుచుకుపడ్డారు. యుఎస్ చేరుకున్న రాహుల్ గాంధీ ఆదివారం బోస్టన్ లో ఒక కార్యక్రమంలో ఆ వ్యాఖ్యలు చేశారు. మామూలుగా చెప్పాలంటే

వివరాలు 2లో

## కెటిఆర్‌కు హైకోర్టులో ఊరట



- ఉట్నూరు కేసు కొట్టివేత

**హైదరాబాద్,ఏప్రిల్21:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. గతేడాది సెప్టెం బర్‌లో కేటీఆర్‌పై ఉట్నూరు పీఎస్‌లో కేసు నమోదు అయింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

వివరాలు 2లో

## గోదావరి పుష్కరాలకు పోలవరం సిద్ధం

- ఆరు నెలల ముందే పూర్తి చేసేలా ప్రణాళిక
- మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి



**రాజమహేంద్రవరం,ఏప్రిల్ 21:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పోలవరం డెడ్‌లైన్ మారిపోయింది.. మరో ఆరు నెలల ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది.. గోదావరి పుష్కరాల నేపథ్యంలో 2027 జూన్ నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని అనుకుంటు-న్నామని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు వెల్లడించారు. అయితే, 2027 డిసెం బర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా ప్రకటించారని అన్నారు. రాజమండ్రిలో మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ నిన్నటికి 202 మీటర్లు పూర్తి అయ్యిందని ప్రకటించారు.



2లో
## ఎసిబికి చిక్కిన లంచగొండి ఉద్యోగులు

- నాలుగు చోట్ల నలుగురు పట్టివేత

## పసుపు బోర్డు ఘనత మాదే

- బోర్డు పనులు ఇంకా ప్రారంభించని కేంద్రం
- కాళేశ్వరంతో రాష్ట్రం దివాళా
- ప్రాణహిత చేవెళ్ల చేపట్టివుంటే నిజామాబాద్‌కు నీరందేది
- నిజామాబాద్ రైతు మహోత్సవ సభలో మంత్రిఉత్తమ్
- పామాయిల్ సాగుతో మంచి లాభాలన్న మంత్రి తుమ్మల




**నిజామాబాద్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ):** పసుపు బోర్డు తెచ్చిన ఘనత తమదేనని, దానికోసం తాను పోరాటం చేశానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బోర్డు ఏర్పాటు చేశారు కానీ ఇంకా పనులు ఎందుకు ప్రారంభించలేదని కేందరాన్ని ఆయన ప్రశ్నించారు. గత పదేళ్లలో ప్రాణహిత చేవెళ్లను పట్టించుకోలేదని విమర్శించారు. 22వ ప్యాకేజికి వెంటనే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిజామాబాద్‌లో రైతు సభలో మాట్లాడుతూ ..నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా

వివరాలు 2లో

## భారత్ చేరుకున్న జెడి వాన్స్

- ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం



**న్యూఢిల్లీ,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ):**భారత పర్యటనకు వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దిల్లీ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ- అయ్యారు. ఇరునేతల మధ్య వాణిజ్యం, సుంకాలు, ప్రాంతీయ భద్రతతోపాటు పలు ద్వైపాక్షిక అంశాలు చర్చకు రానున్నట్లు- సమాచారం. అమెరికా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జేడీ వాన్స్ భారత్ పర్యటనకు రావడం ఇదే తొలిసారి. ఆయన వెంట భార్య ఉషా వాన్స్, ముగ్గురు పిల్లలతో పాటు- ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధులు ఉన్నారు. సోమవారం ఉదయం దిల్లీలో దిగిన జేడీ వాన్స్ దంపతులకు

వివరాలు 2లో

మంగళవారం, ఏప్రిల్ 22, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 2

## పేదల గుడిసెలు కూల్చి రోడ్లు వేస్తారా...?

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి మురికివాడలను కూల్చారు నాటి తహసిల్దార్. దీంతో కోర్టు ధిక్కరణ కింద జైలు పాలయ్యారు ఆ అధికారి. విభజన సమయంలో ఈ ఘటన జరిగిందని, అధికారికి పిల్లలు ఉన్నారని వదిలివేయాలని అధికారి తరపు న్యాయవాది సుప్రీంకోర్టును అభ్యర్థించారు. కూలిన ఇళ్లలోని చిన్నారుల పరిస్థితి ఏమిటి అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఇల్లు కూల్చినందుకు భారీ ఎత్తున నష్టపరిహారం విధిస్తామని హెచ్చరించింది. హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిం చడానికి ఎంత ధైర్యం ఉండాలి.. మా ఉత్తర్వులను ఉల్లంఘిస్తే అరెస్టు ఉత్తర్వులు ఇస్తాం.. ఆ అధికారి హైకోర్టు కంటే ఎక్కువనా అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ప్రస్తుతం ఆయన తాసిల్దార్ స్థానంలో లేరని ప్రోటోకాల్ డైరెక్టర్ గా ఉన్నారని పిటిషన్ తరపున న్యాయవాది వెల్లడించారు. అయితే మురికివా డలు కూల్చి విఐపిల కోసం రోడ్లు వేస్తారా అని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. ఇలాంటి వ్యవహార శైలి అంగీకరించమని స్పష్టం చేసింది. ఘాటైన వ్యాఖ్యల తర్వాత పిటీషనర్ వాదనను వినేందుకు జస్టిస్ బిఆర్ గవాయి ధర్మాసనం అంగీకరించింది.

## కెటిఆర్‌కు హైకోర్టులో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ఈ కేసును ఛాలెంజ్ చేస్తూ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుకు సంబంధించి న్యాయస్థానంలో సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఇరువైపుల వాదనలు విన్న జస్టిస్ కె.లక్ష్మణ్ బెంచ్ కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందని కేటీఆర్ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణమ్మ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాకుండా మాజీ మంత్రి కామెంట్స్‌పై స్థానికంగా ఉన్న ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మూసీ ప్రక్షాళనపేరుతో కుంభకోణం చేశారంటూ కేటీఆర్ అన్నారని, ఎలాంటి ఆధారాలు లేకుండా మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారంటూ సుగుణమ్మ పోలీసులకు కం÷-లపైంట్ చేశారు. ఈ క్రమంలోనే కేటీ-ఆర్‌పై ఉట్నూరు పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసులను సవాల్ చేస్తూ కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ చేశారు. ఉట్నూర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. దీనిపై సుదీర్ఘంగా వాదనలు జరుగగా.. హైకోర్టు ఈరోజు (సోమవారం) తుది తీర్పును వెల్లడించింది. మాజీ మంత్రి కేటీ-ఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ జస్టిస్ కె.లక్ష్మణ్ బెంచ్ తీర్పును వెలువరించింది.

## హెలికాప్టర్ గాలికి కూలిన రైతు సభ టెంట్లు

**నిజామాబాద్,ఏప్రిల్21:** నిజామాబాద్‌లో సోమవారం రైతు మహోత్సవ సభ సందర్భంగా గందరోళం చెలరేగింది. సభ ప్రాంగణం పక్కనే హెలికాప్టర్ ల్యాండింగ్ కావడంతో హెలికాప్టర్ గాలికి టెంట్లు కూలాయి. గాలి దుమారంతో స్వాగత తోరణం కూలింది. హెలికాప్టర్‌లో మంత్రులు తుమ్మల నాగేశ్వ రరావు, జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, షబ్బీర్ అలీ ఉన్నారు. హెలికాప్టర్ గాలికి సభా ప్రాంగణం నుంచి రైతులు పరుగులు పెట్టారు. సభలో స్వల్ప తొక్కిసలాట జరిగింది.

## హైకోర్టు ఆదేశాలతో జరిమానా కట్టిన చెన్నమనేని

**హైదరాబాద్,ఏప్రిల్21:** ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ రూ.25లక్షల డీడీని హైకోర్టులో అందించారు. జర్మన్ పౌరసత్వం ఉండి రమేశ్ వేములవాడ ఎమ్మెల్యేగా పోటీ చేశారని గతంలో శ్రీనివాస్ హైకోర్టుని ఆశ్రయించారు. రమేశ్ జర్మన్ పౌరసత్వం నిజమేనని గతేడాది డిసెంబర్ లో నిర్ధారించిన కోర్టు, శ్రీనివాస్ కు రూ.25లక్షలు, న్యాయసేవ ప్రాధికార సంస్థకు రూ.5లక్షలు చెల్లించాలని ఆదేశించింది. దీంతో సోమవారం రమేశ్ జరిమానా కట్టారు. వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ ఇండియన్ సిటిజన్ కాదని తాను ముందు నుంచీ చెబుతూనే ఉన్నానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. చెన్నమనేని తప్పుడు పత్రాలు సృష్టించి ఎన్నికల్లో పోటీ- చేయకుంటే పదేండ్ల క్రితమే తాను ఎమ్మెల్యే అయ్యేవాడిని తెలిపారు.

### నిషేధిత ఇ- సిగరెట్లు విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

**హైదరాబాద్,ఏప్రిల్21(:** విద్యా సంస్థల సమీపాల్లో నిషేధిత ఈ-సిగరెట్లు-, వేప్స్ విక్రయిస్తున్న ముఠాను తెలంగాణ యాంటీనార్కోటిక్స్ బ్యూరో , హైదరాబాద్ సిటీ- పోలీసులతో కలిసి అరెస్ట్ చేసింది. ఈ ముఠా చిన్నారులు, యువతపై లక్ష్యంగా ఈ ఉత్పత్తులను విక్రయిస్తోంది. సాదిక్ లలాని, అనిల్ లలాని అనే సోదరులు, నాంపల్లి ప్రాంతంలో నివసిస్తూ, ఆయ గ్రూప్ ద్వారా 500 మందికి పైగా సభ్యులకు ఈ ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో ప్రొమోట్ చేసి విక్రయించేవారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా కొత్త స్టాక్ వచ్చినప్పుడల్లా ప్రకటనలు పెట్టేవారు. వినియోగదారులు వారి కుటుంబ సభ్యుల ఖాతాలకు వాలెట్, బ్యాంక్ మార్గాల్లో డబ్బులు పంపించేవారు.భారీ మొత్తాల కోసం హవాలా మార్గాలు కూడా ఉపయోగించేవారు.

## అమెరికా వేదికగా ఇసిపై రాహుల్ ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి)

మహారాష్ట్రలో ఉన్న వయోజనుల సంఖ్య కన్నా అధికంగా అసెంబ్లీ ఎన్నికల్లో వోట్లు- పడ్డాయని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ ఆరోపించారు. 'ఎన్నికల కమిషన్ మాకు సాయంత్రం 5.30 గంటలకు వోటింగ్ గణాంకాలు ఇచ్చింది. సాయంత్రం 5.30 గంటలు, రాత్రి 7.30 గంటల మధ్య 65 లక్షల మంది వోటర్లు వోటు- వేశారు. అలా జరగడం భౌతికంగా అసాధ్యం. ఒక వోటర్ వోటు- వేయడానికి సుమారు మూడు నిమిషాలు పడుతుంది. మీరు లెక్క వేస్తే తెల్లవారు జామున 2 గంటల వరకు వోటర్ల లైన్లు ఉన్నాయని అర్థం. కానీ అది జరగలేదు' అని ఆయన చెప్పారు. 'మేము వీడియోగ్రఫీ కోసం అడిగినప్పుడు వారు నిరాకరించడమే కాకుండా మేము వీడియోగ్రఫీ కోసం అడిగే వీలు లేకుండా చట్టాన్ని కూడా మార్చారు' అని రాహుల్ ఆరోపించారు. 'ఇసి రాజీ పడిందనేది సుస్పష్టం. వ్యవస్థతోనే ఏదో లోపం ఉందనేది కూడా సుస్పష్టం. నేను ఇది ఎన్నో సార్లు చెప్పాను' అని రాహుల్ తెలిపారు. నిరుడు నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి శివసేన ఎన్‌సిపి కూటమి మహాయుతి కాంగ్రెస్, ఎన్‌సిపి(ఎస్‌పి), శివసేన (యుబిటి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) కూటమిని చిత్తు చేసింది. రాహుల్ ఆరోపణలకు బిజెపి తీవ్రంగా స్పందించింది. రాహుల్‌ను ఒక 'దేశద్రోహి'గా బిజెపి అభివర్ణించింది. తాను గతంలో కూడా ఈ అంశాన్ని లేవనెత్తానని చెప్పిన రాహుల్ 'అసలు వ్యవస్థలోనే ఏదో లోపం ఉంది' అని ఆరోపించారు. అయితే, నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి చర్యతో ఆయన విమర్శను బిజెపి ముడిపెట్టింది. రాహుల్ విదేశీ గడ్డపై దేశీయ వ్యవస్థలను 'అవమానించడమే' కాకుండా, అవినీతికి కూడా పాల్పడ్డారని పార్టీ ఆరోపించింది. రాహుల్, ఆయన తల్లి 'నిధుల స్వాహా'కు 'జైలుకు వెళతారు' అని బిజెపి సూచించింది. ఇసిపై రాహుల్ వ్యాఖ్యలను బిజెపి ఎంపి, జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా తీవ్రంగా ఆక్షేపిస్తూ, నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి చర్యపై ఆగ్రహాన్ని ఆయన ఇసిపై వెళ్లగక్కుతున్నారని ఆరోపించారు. 'అలా చేయడం వల్ల ఏమీ జరగదు. ఇడి మిమ్మల్ని వదలిపెట్టదు. సంస్థలు వాస్తవాల ఆధారంగా పని చేస్తుంటాయి, నేషనల్ హెరాల్డ్ వ్యవహారం అందరికీ తెలిసినదే. నేరం దృష్టా మీరు, మీ తల్లి అరెస్టయి జైలుకు వెళతారు' అని సంబిత్ పాత్రా ఢిల్లీలో బిజెపి ప్రధాన కార్యాలయంలో విలేకరుల గోష్ఠిలో చెప్పారు. రాహుల్ గాంధీ, ఆయన తల్లి సోనియా గాంధీ ఇద్దరూ ఈ కేసు సందర్భంగా జైలుకు వెళతారు' అని ఆయన స్పష్టం చేశారు. 'విదేశీ భూభాగంపై భారతీయ సంస్థలను, భారతీయ ప్రజాస్వామ్యాన్ని మీరు అవమానిస్తున్నందుకే కాకుండా నేషనల్ హెరాల్డ్ కేసులో కోట్లాది రూపాయల దేశం సొమ్మును మీరు, మీ తల్లి స్వాహా చేసినందుకు కూడా మీరు దేశద్రోహి. మీరు, మీ తల్లి దీనితో తప్పించుకుపోలేరు' అని పాత్రా అన్నారు. రూ. 988 కోట్ల మేరకు దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతరులపై ఇడి న్యూఢిల్లీలోని ఒక ప్రత్యేక కోర్టులో ఇటీ-వల ఒక చార్జిషీట్ దాఖలు చేసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ)లోని వివిధ సెక్షన్ల కింద కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను నంబర్ 1, 2 నిందితులుగా పేర్కొంటూ ప్రాసిక్యూషన్ 9న ఫిర్యాదు దాఖలు చేసింది. రాహుల్ గాంధీ శనివారం రాత్రి బోస్టన్ చేరుకుని వాణిజ్యవేత్తలు, భారతీయ సమాజం సభ్యులతో సమాలోచనలు ప్రారంభించారు. ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ విశ్వవిద్యాలయాన్ని సందర్శిస్తారు. రాహుల్ అక్కడ ప్రసంగించి, ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులతో ముఖాముఖి సాగిస్తారు.

## పసుపు బోర్డు ఘనత మాదే

(మొదటి పేజీ తరువాయి)

చూడాలని సూచించారు. కాళేశ్వరంతో కొత్తగా ఆయకట్టు పెరగలేదని అన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టును ఆధునీకరిస్తామని స్పష్టం చేశారు. పూడికతీత పనులకు వచ్చే నెలలో టెండర్లు పిలుస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. పెండింగ్‌లో ఉన్న ధాన్యం బోనస్ డబ్బులను త్వరలోనే విడుదల చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించి ఉంటే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ఎంతో ఉపయోగం ఉండేదన్నారు. గత ప్రభుత్వం సాగునీటిపై రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసినా.. అదనంగా ఒక్క ఎకరానికీ నీరు ఇవ్వలేదని విమర్శించారు. నిజాంసాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టులను నిర్మించింది కాంగ్రెస్ హయాంలోనేనని చెప్పారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు మరిన్ని చెక్ డ్యామ్‌లు మంజూరు చేస్తాం. రైతు పక్షపాతిగా ఈ ప్రభుత్వం సాగుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని అన్నారు. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి రూ.లక్ష కోట్లు అప్పు తెచ్చి కాళేశ్వరం నిర్మించారు. భారాస నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయిందని ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. పసుపు పంటకు మద్దతు ధర వస్తేనే.. పసుపు రైతు తలెత్తుకుని ఉండగలడని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణకు సాటి వచ్చే రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రానికి పసుపుపారాణి లాంటిది నిజామాబాద్ జిల్లా అని పేర్కొన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు ఒకే విడతలో రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చి మిగతా అన్ని పథకాలను నిలిపివేసింది. అకాల వర్షాలకు పంట నష్టపోయిన వారికి త్వరలోనే పరిహారం అందజేస్తాం. భారాస హయాంలో పదేళ్ల పాటు- వ్యవసాయ యంత్ర పరికరాలను ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ వాటి పంపిణీని పునరుద్ధరించింది. ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమ ఏర్పాటు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఈ సాగు పెరగాల్సి ఉంది. 4 ఎకరాల వరిసాగుతో వచ్చే లాభం ఎకరం ఆయిల్‌పామ్ తోటతో వస్తుందని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అయితే జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. పసుపు బోర్డు రైతులకు ఉపయుక్తంగా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. తెలంగాణకు పసుపుపారాణి లాంటిది నిజామాబాద్ జిల్లా అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నిజామాబాద్‌లో రైతు మహోత్సవాన్ని ఆయన మరో మంత్రి జూపల్లితో కలిసి ప్రారంభించారు. పసుపు పంటకు మద్ధతు వస్తేనే.. పసుపురైతు తలెత్తుకుని ఉండగలడు అని పేర్కొన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణకు సాటివచ్చే రాష్ట్రం మరొకటి లేదని.. రైతులకు రూ.2 లక్షలు వరకు ఒకే విడతలో రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. కొన్ని కారణాల వల్ల రైతు భరోసా అర్ధంతరంగా నిలిచిపోయిందని అన్నారు. మిగిలిన రైతులకు కూడా త్వరలో రైతుభరోసా నిధులు ఖాతాల్లో వేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిన మిగతా అన్ని పథకాలను నిలిపివేసిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు- వ్యవసాయ మంత్ర పరికరాలను ఇవ్వలేదని.. ఈ ప్రభుత్వం ఇస్తోందని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని.. నష్టాలు వస్తున్నప్పటికీ.. అన్ని పంటలను మద్దతు ధరకు రాష్ట్ర ప్రభుత్వం కొనగోలు చేస్తోందని తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగు చాలా పెరగాల్సి ఉంది... ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమ ఏర్పాటు- చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకున్నది పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగు చేయకపోతే రైతులే నష్టపోయే పరిస్థితి వస్తుంది తెలిపారు. 4 ఎకరాల వరి సాగుతో వచ్చే లాభం ఎకరం అయిల్‌పామ్ తోటలో వస్తుందని.. దేవరకొండలో ఒక రైతు కుంకుడుకాయల సాగుతో రూ.6 లక్షలు సంపాదిస్తున్నారని వివరించారు. ఆర్థికపరంగా ప్రభుత్వానికి కష్టాలు ఉన్నా రూ. 33 వేల కోట్లు- రైతుల ఖాతాల్లో వేశామని చెప్పారు. త్వరలోనే రైతు భరోసా ఇస్తామని అన్నారు. వడగండ్ల వానల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం త్వరలోనే అందజేస్తామని మంత్రి తుమ్మల మాటిచ్చారు. రైతు మహోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. శాస్త్రవేత్తల సూచనలకు అనుగుణంగా సాగు చేయాలని అన్నారు. ఆయిల్ ఫాం పంట వేయండి.. ప్రభుత్వ సహకారం ఉంటుందని తెలిపారు. 24 గంటల్లో పంట కొని.. వెంటనే డబ్బులు రైతుల ఖాతాల్లో వేయిస్తామని చెప్పారు. అన్నదాతలు ఆదాయం ఉన్న పంటలను పండించాలని సూచించారు. ప్రకృతి, క్రిమికీటకాలు, వ్యాపార వర్గాలు రైతుల మీద దాడి చేస్తున్నా వారిని ఆదుకునేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి జిల్లాలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు- కోసం కృషి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఓటేసినందునే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని...ఇది రైతు ప్రభుత్వమని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. రైతులను విదేశాలకు తీసుకెళ్లాలని మంత్రులు, అధికారులకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ లక్షల కోట్ల అప్పులు నెత్తిన పెట్టి పోయినా రేవంత్ సర్కార్ ఆరు గ్యారంటీ-లతో పాటు- సన్నబియ్యం పథకం అమలు చేస్తుందని ఉద్ఘాటించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన చేస్తున్నామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో 90 సీట్లకు పైగా గెలుస్తామని ధీమా వ్యక్త చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మాట నిలబెట్టు-కునేలా పాలన అందిస్తామని చెప్పారు. నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల్లో సీల్టు తీసి సాగునీరు పెరిగేలా చూడాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. ఎందుకూ పనికిరాని కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్షల కోట్లు- ఖర్చు చేసి వృథా చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని విమర్శలు చేశారు. ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులదని బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

## ఏసిబికి చిక్కిన లంచగొండు ఉద్యోగులు

**● నాలుగు చోట్ల నలుగురు పట్టివేత**



**హైదరాబాద్,ఏప్రిల్21:** ఏసీబీ అవినీతి అధికారుల భరతం పడుతోంది. ఒక్క రోజే పలు ప్రాంతాల్లో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సీఐ, జనగామ జిల్లా చిల్పూర్ తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారి, నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పంచాయతీరాజ్ సీనియర్ అసిస్టెంట్ పట్టుబడగా..తాజాగా లంచం తీసుకుంటూ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా నాగారం మున్సిపల్ డీఈ రఘు ఏసీబీకి దొరికాడు.నాగారం మున్సిపాలిటీలో రమేష్ అనే కాంట్రాక్టర్ దగ్గర రూ. 75 వేల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నాగారం మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. జనవరి 27 , 2025 నుంచి నాగారం మున్సిపాలిటీ- పదవి కాలం పూర్తయింది. ఆ రోజు నుంచి జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్త స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టారు. జిల్లా అధికారి స్పెషల్ ఆఫీసర్ ఉన్నా.. అధికారులు లంచం తీసుకోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.భద్రాద్రి కొత్తగూడెం మణుగూరు పోలీస్ స్టేషన్ లో ఏసీబీ అధికారులు రైడ్ చేశారు. పీఎస్ లో రూ. లక్ష లంచం తీసుకుంటుండగా సీఐ సతీష్ కుమార్, ఆయన అనుచరుడు ఓ తెలుగు న్యూస్ ఛానల్ జర్నలిస్ట్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఓ భూమి సెటిల్ మెంట్ విషయంలో ఆరుగురు వ్యక్తుల దగ్గర నుంచి రూ.15 లక్షల వరకు డిమాండ్ చేశాడు మణుగూరు సీఐ సతీష్ కుమార్. 4 లక్షలు ఇచ్చేందుకు ఒప్పుకున్నాడు. ఇందులో భాగంగా ముందుగా రూ. లక్ష పీఎస్ లో సీఐ అనుచరుడికి ఇస్తుండగా.. ముందస్తు ప్రణాళికతో ఏసీబీ అధికారులు అతడిని పట్టుకున్నారు. లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డ టీ-వీ ఛానల్ జర్నలిస్ట్ తో పాటు స్టేషన్ సీఐ ఫోన్లను తీసుకుని ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. లంచం తీసుకుంటూ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎసిబి అధికారులకు పట్టుబడ్డాడు. ఈ సంఘటన జనగామ జిల్లా, స్టేషన్ ఘన్‌పూర్ మండలంలో సోమవారం చోటుచేసుకుంది. ఎసిబి డిఎస్‌పి సాంబయ్య కథనం ప్రకారం.. చిల్పూరు మండలానికి చెందిన ఆవుల లింగయ్య తన 1.20 ఎకరాల భూమిని సర్వే చేయమని కోరగా ఆర్ఐ వినయ్‌కుమార్ రూ.26 వేలు లంచం డిమాండ్ చేశాడు. ఈ విషయాన్ని బాధితుడు ఎసిబి అధికారులకు వివరించాడు.

## భారత్ చేరుకున్న జెడి వాన్స్

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వాన్స్ పిల్లలు మీడియా దృష్టిని ఆకర్షించారు. కుమారులు ఇవాన్, వివేక్, కుమార్తె మిరాబెల్ భారతీయ సంప్రదాయ దుస్తుల్లో కన్పించారు. అనంతరం వారు దిల్లీలోని అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శించారు. భేటీ అనంతరం వాన్స్ దంపతులు, అమెరికా అధికారులకు ప్రధాని మోదీ ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ట్రంప్ టారిఫ్ దూకుడు వేళ.. ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## లగచర్ల రైతులపై రెండు ఎఫ్ఐఆర్‌ల కొట్టివేత

**● మొదటి ఎఫ్ఐఆర్‌పై దర్యాప్తునకు అనుమతి**

**హైదరాబాద్, ఏప్రిల్ 21:** లగచర్లలో భూసేకరణ వివాదానికి సంబంధించిన కేసులో పోలీసులు ఇష్టారీతిన ఎఫ్ఐఆర్‌లను దాఖలు చేయడాన్ని హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇష్టం వచ్చినట్టు మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడానికి వీల్లేదని తేల్చిచెప్పింది. ఒకే ఎఫ్ఐఆర్ (153)పైన మాత్రమే కేసు దర్యాప్తు చేయాలని పోలీసులకు ఉత్తర్వులు జారీ చేసింది.ఎఫ్ఐఆర్ 154, 155లో ఇప్పటివరకు ఎవరి వాంగ్మూలాలనైనా నమోదు చేసి ఉంటే వాటిని 153 ఎఫ్ఐఆర్‌లో పరిగణనలోకి తీసుకోవాలని చెప్పింది. ఎఫ్ఐఆర్ 154, 155లను కొట్టివేస్తూ సోమవారం జస్టిస్ కె.లక్ష్మణ్ తీర్పు వెలువరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ వివాదంలో అధికారులపై దాడులు చేశారంటూ బొమ్రాస్‌పేట పోలీసులు తొలుత ఎఫ్ఎఆర్ (నం.153) నమోదు చేశారు.ఆ తర్వాత అదే ఆరోపణలపై మరో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడాన్ని రైతులు హైకోర్టులో సవాల్ చేశారు. నిరుడు నవంబర్ 11న లగచర్లలో భూసేకరణపై ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో నిర్వహించిన సమావేశంలో ఉద్రిక్తత చోటుచేసుకున్నది. ఈ క్రమంలో కొందరు రైతులు అధికారులపై దాడి చేశారంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో పిటిషనర్ల తరఫు న్యాయవాది టీవీ రమణరావు చేసిన వాదనలను హైకోర్టు ఆమోదించింది.



## కిరాణా షాపులలో అక్రమంగా నిల్వ చేసిన డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్న సివిల్ సప్లై అధికారులు





**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 21( పీపుల్స్ న్యూస్):** పస్రా గ్రామం గోవిందరావుపేట్ మండలం లో ఉన్న లో ఉన్న వివిధ హోటల్లు గ్యాస్ రిఫిల్లింగ్ చేసే షాపుల పైన చికెన్ సెంటర్స్ , టీ స్టాల్స్ కిరాణా షాప్ షాపులలో అక్రమంగా నిలువ చేసి వాడుతున్న వారిపై సివిల్ సప్లై జిల్లా అధికారి ఫైసల్ హుస్సేన్ డిప్యూటీ తాసిల్దార్ పౌర సరఫరా ములుగు ఏటూరు నాగారం సంయుక్తంగా తనిఖీ చేసి లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ రెగ్యులేషన్ ఆఫ్ సప్లై అండ్ డిస్ట్రిబ్యూషన్ కంట్రోల్ ఆర్డర్ఆర్డర్ 2000 ప్రకారం అట్టి షాప్ యజమానులపై కేసు నమోదు చేసినారు. తదుపరి డొమెస్టిక్ సిలిండర్ వాడుతున్న హోటల్, చికెన్ సెంటర్ యజమానులకి డొమెస్టిక్ సిలండర్ వాడవద్దని కమర్షియల్ సిలిండర్ మాత్రమే వాడాలని సూచించారు.ద

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి.**




**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 21 (పీపుల్స్ న్యూస్):**ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేం దర్ జి. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరే ట్ సమావేశ మందిరంలో ప్రజా వాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిం చారు.ఈ సందర్భంగా కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 39 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా రెవిన్యూ భూమి సమస్యల పై 16 దరఖాస్తులు, ఉపాధి కల్పన కోసం 4, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోరుతూ 3 ఇతర శాఖల కార్యాలయా లకు సంబంధించినవి 16 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర



**గణపురం ఏప్రిల్ 21 (పీపుల్స్ న్యూస్):**భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం లోని సీతారాంపూర్ గ్రామానికి వెళ్ళే మార్గంలో వెళ్తుర్లపల్లి క్రాస్ నుండి సీతారాంపూర్ వరకు నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సోమవారం పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ వర్షాల వలన మోరంచ వాగు ప్రవహించి అటు వైపు వెళ్ళు గ్రామాల రాకపోకలకు ఇబ్బందిగా ఉండేదని, చాలా సంవత్సరాల నుండి ఈ సమస్య ఉందని, గత ప్రభుత్వాలకు ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ బ్రిడ్జికి సుమారు 15 కోట్ల రూపాయల వ్యయంతో మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. ఈ నిర్మాణ పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు, అధికారులను ఆదేశించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే పలు గ్రామాల ప్రజలకు రాకపోకలకు రవాణా సౌకర్యాలు సులభతరం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు,ఆయా గ్రామాల ప్రజలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సొంతగూటికి చేరిన చిన్నకోడేపాక నాయకులు



**గోరికొత్తపల్లి ఏప్రిల్ 21 (పీపుల్స్ న్యూస్):** గోరికొత్తపల్లి మండలం, చిన్నకోడేపాక గ్రామ (మాజీ సర్పంచ్) సీనియర్ నాయకులు గుండు సధానందం కాంగ్రెస్ పార్టీని వీడి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు.వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షుడు కూనూరు సధనందం, పి ఎ సి ఎస్ డైరెక్టర్ చక్రపాణి,యూత్ నాయకులు కొత్త కొండ భానుతేజ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల గుండె ధైర్యం ఈ గులాబీ జెండా..

**-బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం - కెటిఆర్ సేన**



**భూపాలపల్లి :(పీపుల్స్ న్యూస్ ):ఏప్రిల్ 21:**ఈ నెల 27 న వరంగల్ లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయలని కెటిఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేశ్ భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీపి రావు సినియర్ నాయకులు ఆశోక్ కొరారు,రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటిలు 420 హామీలతో అధికారం చేపట్టి 18 నెలలు గడిచినప్పటికీ గ్యారెంటిలు హామీల ఆమలు విషయంలో పూర్తిగా విఫలం అయిందన్నారు ..రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నివసిస్తూ బిఅర్ఎస్ అధ్వర్యంలో ఆందోళన కార్యక్రమలు చేపట్టడం జరుగుతుందన్నారు ...ప్రతి గులాబి కార్యకర్త ఈనెల 27 న వరంగల్ లో జరిగె బిఅర్ఎస్ రజతోత్సవ సభ కు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయలని తెలంగాణ ప్రజల గుండె ధైర్యమే ఈ గులాబి జెండా అని వారు కొరడం జరిగింది.

# భూ భారతి చట్టం ద్వారా ఎక్కువ మొత్తంలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయి

**భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**








**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 21 (పీపుల్స్ న్యూస్ ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సమస్యలను పరిష్కరించడానికి అమలు చేయనున్న భూ భారతి చట్టం ద్వారా ఎక్కువ మొత్తంలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం మల్లంపల్లి మండల కేంద్రంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని రైతులకు,ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని పొరపాట్లని సవరించేందుకు కలెక్టర్ కి మినహా ఏ అధికారికీ అవకాశం లేదని చెప్పారు.దీనివల్ల తాహసిల్దార్ స్థాయిలో పరిష్కారమయ్యే చిన్న సమస్యలు కూడా వేలసంఖ్యలో పేరుకు పోయేవని అన్నారు.చిన్న చిన్న సమస్యలు కూడా తహసిల్దార్లు, ఆర్డీవో పరిష్కరించలేని పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ సమస్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా పొరపాట్ల సవరణకు అవకాశం ఉందని, మ్యూటేషన్ దరఖాస్తులు త్వరిత గతిన పరిష్కారం అవుతాయని తెలిపారు.రెండింతల అప్పి లు వ్యవస్థతో రైతులు, ప్రజలు భూ సమస్యలపై కోర్టు వరకు వెళ్ల వలసిన అవసరం దాదాపు ఉండదని తెలిపారు.2014 సంవత్సరంలో సాదా బైన మా కోసం కానీ 2020 సంవత్సరం లో అప్పటి ధరణి పోర్టల్ లో పేరు నమోదు చేసుకొని పట్టాలు పొందదానికి ప్రయత్నించినప్పటికీ సమస్యలు పరిష్కారం కానివి నేటి ప్రజా ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.గతంలో ఉన్న చట్టానికి అనుగుణంగా మరో 14 నూతన అంశాలను ప్రభుత్వం పొందుపరిచిందని,2010 సంవత్సరంలో ప్రతి వ్యక్తి తన గుర్తింపు కోసం ఆధార్ కార్డు ఎలా పొందారో అదే తరహాలో భూ భారతి చట్టం ద్వారా భూమి హక్కు పట్టాలను పొందగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమములో ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి బీఆర్ఎస్ లో మళ్లీ మొదలైన వర్గపోరు

**-సిరికొండ వర్సెస్ గండ్ర..రెండు వర్గాలుగా చీలిపోనున్న బీఆర్ఎస్ క్యాడర్**
**-మదన్న కావాలి..మదన్నే రావాలి..నినదిస్తున్న మధుసూదనాచారి వర్గం**
**- అభిమానుల కోరిక మేరకు భూపాలపల్లిలో రెండవ బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ ఏర్పాటుకు రంగం సిద్ధం చేసుకున్న మధుసూదనాచారి**
**-ఎటువైపు వెళ్లాలో తేల్చుకోలేకపోతున్న ద్వితీయ శ్రేణి నాయకత్వం**
**-అయోమయంలో నియోజకవర్గ ప్రజలు**



**భూపాల పల్లి ఏప్రిల్ 21 (పీపుల్స్ న్యూస్):** భూపాలపల్లి బీఆర్ఎస్ లో మళ్లీ వర్గపోరు మొదలైంది.సిరికొండ వర్సెస్ గండ్ర వర్గీయులుగా క్యాడర్ విడిపోనుంది. ఒక ప్రక్క మదన్న రావాలి..మదన్నే కావాలి అంటూ సిరికొండ వర్గీయులు బాహాటంగానే సోషల్ మీడియాలో పోస్టులను పెడుతున్నారు. భూపాలపల్లిలో బీఆర్ఎస్ పార్టీ బాగుపడాలంటే నియోజకవర్గంలో కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో మీరే ఉండాలి. ప్రస్తుతం స్వార్థం తప్ప కలుపుకుపోయే నాయకుడు లేకుండా పోయాడని, పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న వారికి కన్నీళ్లు తప్ప..కనీస ఓదార్పు కూడా లేదని, అభివృద్ధి లేదు..కార్యకర్తలకు ఆసరా లేదు.. అందుకే మిమ్మల్ని భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు కోరుకుంన్నారంటూ సిరికొండ అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ వైరల్ చేస్తున్నారు. ఇక భూపాలపల్లిలో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి ఎలా ఉందంటే ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉందంటున్నారు జనాలు..కాగా ఈ నెల 27న బీఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పర్యటిస్తూ బీఆర్ఎస్ నాయకత్వాన్ని, ప్రజలను జాగృతం చేస్తున్నారు.అసలు భూపాలపల్లి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీలో ఏం జరుగుతుందో ప్రజలకు అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయి. ఒక ప్రక్క శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి భూపాలపల్లి నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ రెండవ ఆఫీసును ప్రారంభించి భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రజలు, కార్యకర్తలు, నాయకులకు అందుబాటులో ఉండేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మరో ప్రక్క మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నియోజకవర్గాన్ని కలియ తిరుగుతూ బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాలలో ఉన్న బీఆర్ఎస్ క్యాడర్ రెండుగా చీలిపోయే ప్రమాదం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. కొందరు మాత్రం ఎటు తేల్చుకోలేక పోతున్నారు. ఇప్పటికైనా అధిష్టానం భూపాలపల్లి నియోజకవర్గంపై దృష్టి సారించి ఇద్దరి నాయకుల వర్గ పోరు మధ్యలో క్యాడర్ నలిగిపోకుండా చూసుకోవాలని, లేకుంటే బీఆర్ఎస్ క్యాడర్ మొత్తం వేరే పార్టీలోకి మారేందుకు మొగ్గు చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, దీంతో బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గంలో భారీ మూల్యం చెల్లించక తప్పదని మేధావులు బీఆర్ఎస్ అధిష్టానాన్ని హెచ్చరిస్తున్నారు.

## పేదింటి పెళ్లికి 50వేల రూపాయిలు ఆర్థిక సహాయం అందజేసి అన్ని తనై అప్పగింతల దాక చూసుకున్న బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు





**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 21 (పీపుల్స్ న్యూస్):**వారు మాట్లాడుతూ కష్టం వచ్చినా నష్టం వచ్చిన పార్టీ అధికారంలో ఉన్నా లేకున్న పార్టీ ఆవిర్భ వించిన నాటి నుండి నేటి వరకు పార్టీని వీడక అహర్నిశలు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషిచేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ప్రతి కార్యకర్త బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుడని చాటి చెప్పారు ప్రియతమ నాయకులు బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ములుగు జిల్లా జంగాల పల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు పార్టీ వెన్నంటి ఉంటున్న సీనియర్ కార్యకర్త శ్రీ ఎల్ల బోయిన రవీందర్ కుమార్తె వివాహ వేడుకకు హాజరైన లక్ష్మణ్ బాబు ఆ పేదింటి కుటుంబం లో జరుగుతున్న శుభకార్యానికి హాజరై తనవంతుగా 50వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించి నూతన వధూ వరులను ఆశీర్వదించాడు అదే విధంగా ప్రతి కార్యకర్త బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుడిని తన కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చిన అండగా నిలుస్తానని తెలిపాడు.పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరు నా యొక్క పిలుపుతో ఎల్ల బోయిన రవీందర్ కుమార్తె వివాహానికి ఎవరికి తోచిన విధంగా తమ వంతు సహాయ సహకారాలు అందించడంలో ఎల్లవేళలా ముందుంటు కుటుంబ భావనను కొనసాగిస్తున్నారని ప్రతి ఒక్క నాయకులను కార్యకర్తలను వారు అభినందించారుసహకరించిన వారు ముడతన పెల్లి మోహన్ 10,000 రూపాయలు, లాయర్ వినయ్ కుమార్ 10,000 రూపాయలు, వెంకటాపురం మాజీ జడ్పిటిసి గైని రుద్రమదేవి 5,000 రూపాయలు, తస్లీమా 5,000, రూపాయలు, చప్పట్ల గణపతి 2,000 రూపాయలు, బాంబే రమేష్ 2,000 రూపాయలు, ఆదిరెడ్డి 1,000 రూపాయలు, వేల్పు సత్యం 1,000 ఇంకా తదితరులు సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పొరిక గోవింద నాయక్, కాకులమర్రి ప్రదీప్ రావు ముడతన పెల్లి మోహన్, కంకణాల రఘుపతి, గణపతి, దొంతెల బిక్షపతి, మేకల రవీందర్, మేకల మహేందర్, సామల రమేష్, వెల్ శెట్టి రాజు, గంగయ్య, మేకల కిషోర్, రవీందర్, ఎండి ఖాజా పాషా, తాడూరి రఘు, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, కాళ్ల రామకృష్ణ, దేపాక శ్రీరామ్, వావిలాల రామ్ నర్సయ్య, వావిలాల కిషోర్, బాస శరత్, కటుకూరి రాఖి, తదితరులు పాల్గొనడం జరిగింది

## చూసేందుకు అచ్చం కాలిఫ్లవర్‌లా ఉండే దీని గురించి మీకు తెలుసా..? ఇది అందించే ప్రయోజనాలు అద్భుతం..!

బ్రోకలీ.. చూసేందుకు ఇది అచ్చం కాలిఫ్లవర్‌లా ఉంటుంది. కాలిఫ్లవర్ పువ్వు తెలుపు రంగులో ఉంటుంది. కానీ బ్రోకలీ ఆకుపచ్చ రంగులో ఉంటుంది. అయితే ఇవి ఒకే వర్గానికి చెందిన కూరగాయలు. ఇక కాలిఫ్లవర్ కన్నా బ్రోకలీ కాస్త ధర ఎక్కువగానే ఉంటుంది. కానీ ఇది అందించే ఆరోగ్య ప్రయోజనాలు అద్భుతమనే చెప్పాలి. బ్రోకలీ మనకు ఎక్కువగా సూపర్ మార్కెట్లలో లభిస్తుంది. దీన్ని మరీ ఎక్కువగా ఉడికించకూడదు. అలా చేస్తే పోషకాలు పోతాయి. పెనంపై కాస్త నెయ్యి వేసి బ్రోకలీ ముక్కలను వేసి కాస్త వేయించాలి. అంతే.. కాస్త ఉప్పు, మిరియాల పొడి చల్లి తినేయడమే. అయితే ఆకుపచ్చ రంగులో ఉంటాయి కనుక వీటిని అలా తినేందుకు చాలా మంది వెనుకాడుతుంటారు. కానీ ఒక్కసారి తింటే వీటి రుచిని అసలు మరిచిపోరు. ఇవి రుచిగా ఉండడమే కాదు, అనేక పోషకాలను, ఆరోగ్య ప్రయోజనాలను మనకు అందిస్తాయి. బ్రోకలీని తరచూ తింటే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.గుండె ఆరోగ్యానికి..బ్రోకలీలో ఫైబర్ అధికంగా ఉంటుంది.కనుక దీన్ని తరచూ తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి.శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే కొలెస్ట్రాల్ తగ్గుతుంది.దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉంటారు. బ్రోకలీలో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీని తగ్గిస్తుంది. హైబీపీ నియంత్రణలో ఉంటుంది. బీపీ ఉన్నవారు తరచూ బ్రోకలీని తింటే ఎంతో మేలు జరుగుతుంది. బ్రోకలీలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి గుండెకు వెళ్లే రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హృదయ సంబంధ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది.రోగ నిరోధక శక్తికి..బ్రోకలీలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. దీంతో అజీర్తి తగ్గుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అలాగే జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం నుంచి బయట పడవచ్చు. బ్రోకలీలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. బ్రోకలీలో క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. బ్రోకలీలో ఉండే విటమిన్ కె కూడా ఎముకలను సురక్షితంగా ఉంచుతుంది. అలాగే శరీర మెటబాలిజం సక్రమంగా ఉండేలా చేస్తుంది. దీంతో క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

### అక్రమ నిర్మాణమే కానీ అందరూ కడుతున్నారు..


# నేను కడితే తప్పా..!?

## హెచ్ ఏ ఎల్ కాలనీలో నిర్మాణదారుడు తీరు.! చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్.!






**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 21 (పీపుల్స్ న్యూస్)**
గాజులరామారం సర్కిల్ 26 పరిధిలోని హెచ్ ఏ ఎల్ కాలనీలో ఓ నిర్మాణదారుడు అనుమతులకు మించి అంతస్తులు పెంచి నిర్మిస్తున్నాడు. టౌన్ ప్లానింగ్ నుండి G+2 అనుమతి తీసుకుని ఆపై G+4 నిర్మాణం చేస్తున్నారు. కొందరు ఈయన నిర్మిస్తున్న అక్రమ కట్టడంపై అధికారులకు ఫిర్యాదులు చేయగా.. సదరు నిర్మాణదారుడు " నగరంలో అక్రమ నిర్మాణం నేనొక్కడినే కడుతున్నానా.. అందరూ కడుతున్నారు నేను కూడా కడుతున్న" అంటూ బుకాయిస్తున్నాడని కొందరు పేర్కొంటున్నారు. అక్రమ నిర్మాణం ఎవరు చేసిన తప్పని తెలిసినా కూడా సదరు నిర్మాణదారుడు మాత్రం ఆయన చేస్తున్న అక్రమ నిర్మాణాన్ని సమర్ధించుకోవడం



OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION — TG-bPASS

TG-bPASS - BUILDING PERMIT ORDER

To,

Sri. KALLURI SUBRAMANYAM
S/o KALLURI SITA RAMA MURTHY
H.No. 7-1-276/40/1, SUBRABATH NAGAR COLONY, BALKAMPET, AMEERPET, HYDERABAD

| | |
|---|---|
| Application No / Permit No | 472743/GHMC/0773/2025 |
| Permit No. | 472743/0674/GHMC/2025 |
| Date | 27-01-2025 |

Sir/Madam,

**Sub:** Greater Hyderabad Municipal Corporation - Construction of Individual Residential Building consisting of Stilt for Parking + 2 Upper Floor to an extent of 167.2 Sq.Meters (199.97 Sq.Yds)situated at Plot No: 663/PART, 664/PART AND 665/PART, Locality: GAJULARAMARAM, Survey No: 219, Gajularamaram(V), Gajularamaram Circle 26, Kukatpally Zone, Quthbullapur(M), GHMC, Medchal - Malkajgiri(Dist) - Building Permission-Instant Approval issued - Reg

**Ref:**
1. Your Application dated: 27-01-2025
2. G.O.Ms.No.168, MA&UD, dt.07-04-2012 and its time to time amendments.

Your application for individual Residential building permission submitted in the reference cited has been sanctioned based on the Self Certification given by you as detailed below and subject to conditions mentioned therein:

| | | | | |
|---|---|---|---|---|
| A | APPLICANT DETAILS | | | |
| 1 | Name | Sri KALLURI SUBRAMANYAM | | |
| B | SITE DETAILS | | | |
| 1 | Survey No | 219 | Plot No | 663/PART, 664/PART AND 665/PART |
| 2 | Unapproved Layout | N/A | | |
| 3 | Street/Road | N/A | Locality | GAJULARAMARAM |
| 4 | Village Name | Gajularamaram | | |
| 5 | Circle Name | Gajularamaram Circle 26 | | |
| 6 | Mandal Name | Quthbullapur | | |
| 7 | Zone Name | Kukatpally Zone | | |

పలువురుని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇదిలా ఉండగా అసలు ఆయన నిర్మిస్తున్న స్థలం పై స్థానికులకు కొన్ని అనుమానాలు ఉన్నాయి. ఆ స్థలం హెచ్ ఏ ఎల్ కు సంబంధించినదా.. దేవాలయానికి చెందిందా లేక వక్ఫ్ కు సంబంధించినదా అనే ప్రచారం జరుగుతుంది.

**తీసుకున్న రెండు అంతస్తుల కైనా అనుమతులు ఎలా..!?**

హెచ్ ఏ ఎల్ కాలనీలో జరుగుతున్న అక్రమ నిర్మాణం అని తెలిసిన అధికారులు ఎందుకు ఆ నిర్మాణం పై చర్యలు తీసుకునేందుకు వెనకడుగు వేస్తున్నారు. ఆ స్థలంపై స్థానిక ప్రజల్లో అనేక అనుమానాలు, ప్రచారాలు ఉన్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఆ రెండు అంతస్తులు నిర్మాణానికైనా అనుమతులు ఎలా ఇచ్చారు అన్నది ఒక ప్రశ్నగా మిగిలింది. సదరు నిర్మాణదారుడు అనుమతులు పొందేందుకు అడ్డదారులు ఏమైనా ఉపయోగించారా అన్నది తెలియాల్సి ఉంది. కానీ ఏది ఏమైనప్పటికీ అధికారులు ఈ అక్రమ్ నిర్మాణం పై చర్యలు తీసుకున్నందుకు ముందుకు రాకపోవడం మరింత వివాదంగా మారుతుంది.

**ఒక్క నోటీస్ తో సరిపెట్టుకుంటే ఎలా..?**

ఇటీవల ఈ నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణం అని గుర్తించి ఒక నోటీసును అందజేసినట్లు తెలిసింది. అధికారులు అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాల్సిన వారు నోటీసు అందజేసి నిర్మాణం శరవేగంగా కొనసాగేందుకు మద్దతు ఇస్తున్నట్లు స్పష్టమవుతుంది. బాధ్యత కలిగిన అధికారులు అయితే పట్టణ ప్రణాళిక విభాగంలో పనిచేస్తున్న వారు, ప్రభుత్వ ఆదాయానికి కృషి చేయాలి తప్ప, అడ్డదారులు అక్రమ సంపాదనకు అలవాటు పడడం అత్యంత హేయమైన చర్యని ప్రజలు మండిపడుతున్నారు.




### పనులు ఆపాలి.. కానీ సిబ్బంది కొరత

**: తుల్జా సింగ్ సెక్షన్ అధికారి**


తుల్జా సింగ్ గాజులరామారం సెక్షన్ ఆఫీసర్


హెచ్ ఏ ఎల్ కాలనీలో జరుగుతున్న నిర్మాణంని పరిశీలించగా అది ముమ్మాటికీ అక్రమ నిర్మాణమే, రెండు అంతస్తులకు అనుమతులు ఉండగా, ఆపైన నిర్మాణదారుడు అదనంగా మరో రెండు అంతస్తులు నిర్మిస్తున్నాడు. ఆ నిర్మాణానికి ఒక నోటీస్ అందజేయడం జరిగింది. నోటీసు ఇచ్చిన తర్వాత నిర్మాణ పనులను నిలిపి వేయాలి. కానీ మా దగ్గర సిబ్బంది కొరత ఉండటం మూలంగా ఆ నిర్మాణ పనులను ఆపలేకపోయాము. అయినప్పటికీ ఆ నిర్మాణం వివరాలు స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులకు పంపించాము. త్వరలో వారు కూడా యాక్షన్ లోకి దిగే అవకాశం ఉంది.

## వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ కి

# స్థలం కేటాయించాలి

### వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ల స్వామి

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21, (పీపుల్స్ న్యూస్ ) :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో 5 ఫిర్యాదులు రాగా టౌన్ ప్లానింగ్ విభాగంలో 3, ఇంజనీరింగ్ 1, పారిశుద్ధ్యం 1 ఫిర్యాదులు అందాయని తెలిపారు. గాజులరామారం సర్కిల్ పరిధిలో 9 మంది ఫిర్యాదులు అందాయి. టౌన్ ప్లానింగ్ లో 2, ఇంజనీరింగ్ 4, ఎలక్ట్రిక ల్ 2, రెవెన్యూ 1 ఫిర్యాదు అందినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు. వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ కి స్థలం కేటాయించాలని వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ల స్వామి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో డిస్టిక్ రెవెన్యూ అధికారికి మేమరండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలో దాదాపు 2000 వడ్డెర కమ్యూనిటీ కుటుంబాలు గత 3దశాబ్దం కాలంగా నివాసం ఉంటూ రాళ్లు కొట్టుకొని బ్రతుకు వెళ్లదీస్తున్నారన్నారు. పేద మధ్యతరగతి ప్రజలు కావడం వల్ల కమ్యూనిటీ వాళ్ల శుభకార్యాలు , కమ్యూనిటీ వాళ్లకి ట్రైనింగ్ చేయించడానికి , గ్రంథాలయం ఏర్పాటు కోసం పది నుంచి 20 గుంటల ప్రభుత్వ స్థలం సర్వే నెంబర్ 186 లో కేటాయించాలని కోరారు. బడుగు బలహీన వర్గాల కమ్యూనిటీ అయిన వడ్డెర సంఘానికి 10 నుంచి 20 గుంటల ప్రభుత్వ స్థలం కేటాయించడం వల్ల వడ్డెర కమ్యూనిటీ సంక్షేమానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, మధు, భాస్కర్, శివ, చంద్రశేఖర్, శేఖర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు









# ఆకృతి కన్స్ట్రక్షన్ కు వత్తాసు పలికిన కమిషనర్ చర్యలు తీసుకోవాలి

### ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బీజేపీ నేత ఆకుల సతీష్









It is to inform that Sri A. Sathish has filed Writ petition before Hon'ble High Court requesting to declaring the action of Respondents 6 in granting permission for the construction of proposed Residential building consisting of 1 cellar plus 1 ground plus 5 upper floors in open land situated at Survey No.453/1, 453/2 of Bachupally village belonging to respondent No.8 as same is constructed without approach road by occupying and encroaching on the government land in Sy.No. 454.

According to the above, the Hon'ble High Court disposed the Writ Petition and issued orders mainly **"that directing respondent No.6 to consider the representation dated 04.01.2025 and also the report of respondent No.5 dated 13.11.2024 and take action against respondent No.8, strictly in accordance with the procedure laid down under the 3 Telangana Municipalities Act, 2019 by putting the petitioner and respondent No.8 on notice and affording them an opportunity of hearing. However, he shall complete the said exercise within four (4) weeks from the date of receipt of a copy of this Order. Liberty is granted to the petitioner to submit a representation to the Commissioner, HYDRA, who is Chairman of Lake Protection Committee."**

Therefore, this respondent authority conducted hearing on 26-03-2025 by issued notices to the Writ Petitioner and Unofficial respondent by issued notices in the reference 2nd cited. In the said hearing, the Writ Petitioner and Unofficial respondents have submitted written statements along with connected documents to this respondent/Commissioner. As per decisions in the hearing, the Standing Counsel of Telangana State Municipalities, High Court Hyderabad has been requested in the reference 3rd cited to furnish legal opinion.

In the reference 4th cited, the Standing Counsel, Telagana State Municipalities, High Court of Hyderabad has observed the following and issued legal opinion.



3. The documents supports that, the residential project parameters, including the approach road, were clearly defined in the title deeds and NOC from the Irrigation Department. Moreover, the evidence confirms that, the use of Government Land in Sy.No.454 for the approach road is a matter reuiring resolution by the Revenue Department, as delineated in the file which is pending.

4. As per the documentary evidence and chain of events recorded in the file substantiate that the building permission is granted based on the tile deeds, among other supporting documents.


5. As per the grond situation since this road is already in use by severals citizens to access the near by villas and from the temple from various years, this can also be considered an approach road for that project in accordance with the title deeds and the NOC issued by the Irrigation Department which substantiate the description of lthe road area.


Accordingly, disposed the representation of the writ petitioner's on dated 04.01.2025 by issuing this speaking order under the orders of the Hon'ble High Court in W.P.No. 6783/2025 dated 06-03-2025.

Respondent & Commissioner, Municipal Corporation, Nizampet.

To
Sri A.Satish, Plot No.20, Writ Petitioner, Flat No.402, Hari Sree Avenues-1, Srinivas Nagar Colony, Nizampet.
To
M/s.Akruthi Constructions and Developers Pvt.Ltd. O/o.3171/C1/1, Chakkilam Layout, Road No.5, Nizampet.

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21, (పీపుల్స్ న్యూస్ ) :** ఆకృతి కన్స్ట్రక్షన్ కు వత్తాసు పలికిన నిజాంపేట్ కమిషనర్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నేత ఆకుల సతీష్ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాచుపల్లి నందు ఆకృతి కన్స్ట్రక్షన్ ప్రభుత్వ భూమి (454) ని ఆక్రమించుకొని అప్రోచ్ రోడ్ గా చూపించుకొని అనుమతులు పొందడం తో పాటు ఎమ్మార్వో అప్రోచ్ రోడ్డు కోసం స్థలం కేటాయించాలని ఉత్తర్వుల ఆధారంగా హై కోర్టుకు ఉత్తర్వుల ప్రకారం మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోలేదన్నారు. స్పీకింగ్ ఆర్డర్లో పెద్ద చెరువు కట్ట పైన 100 ఫీట్ల రోడ్డు ఉందని , చెరువు కట్ట కి పది మీటర్ల బఫర్ ఉందని ప్రభుత్వ భూమి కబ్జా కాలేదని అప్రోచ్ రోడ్డు ఉన్నదన్నారు. ప్రభుత్వ భూమిని ఆకృతి కన్స్ట్రక్షన్ దారి కోసం వాడుకుంటున్న చర్యలు తీసుకొని ఎమ్మార్వో పై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.







# అక్రమ నిర్మాణం పై చర్యలు ఉండవా..?

## అనుమతి G+1, నిర్మాణం G+4

**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 21 (పీపుల్స్ న్యూస్)**
దుండిగల్ గండి మైసమ్మ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. అధికారులు నిర్లక్ష్యం ఒకవైపు , అధికారుల అక్రమ సంపాదన మరోవైపు కలగసి అక్రమ నిర్మాణాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఆకాష్ మెడోన్ కాలనీ ఫ్లాట్ నెంబర్ 49 లో ఓ నిర్మాణదారుడు కేవలం దుండిగల్ గండి మైసమ్మ మునిసిపాలిటీ నుండి రెండు అంతస్తులు నిర్మాణానికి మాత్రమే అనుమతులు తీసుకున్నారు. అనంతరం నిర్మాణదారుడు అదనంగా మరో రెండు అంతస్తులు నిర్మించి తను నిర్మాణానికి వచ్చిన సమస్య ఏమి లేదన్నట్లు ఉన్నారు.



TS-bPASS

OFFICE OF THE DUNDIGAL MUNICIPALITY
MEDCHAL - MALKAJGIRI DISTRICT

TS-bPASS - BUILDING PERMIT ORDER U/S.174(2) OF TELANGANA MUNICIPALITIES ACT 2019
(WITHOUT MORTGAGE)

To
Sri. BONDALAPATI RAJESH
S/o SRI.B.VENKATESWARA RAO
PLOT NO.352,GOKUL PLOTS,VENKATA RAMANA COLONY,KUKATPALLY,
HYDERABAD -500085,TELANGANA STATE.

| | |
|---|---|
| Application No / Permit No | 235583/DUND/1003/2022 |
| DATE | 02-12-2022 |

Sir/Madam,
**Sub: Dundigal Municipality, Medchal - Malkajgiri** District - Permission for construction of Individual Residential Building consisting of **Ground Floor + 1 Upper Floor** situated at **Plot No: 49/PART(SOUTHERN SIDE PORTION), Street/Road: AKASH MEADOWS, Colony: AKASH MEADOWS, Survey No: 525,733,734,737,739,739/PART,740,741/PART & 741, Dundigal(V), Dundigal-Gandimaisamma(M), Dundigal, Medchal - Malkajgiri(Dist)** in an extent of **125.42 Sq.Mtrs (150 Sq.Yds).** Building Permit Order- Issued - Reg

Ref: 1. Your Application 235583/DUND/1003/2022, dated: 02-12-2022
2. G.O.Ms.No.168, MA & UD, dt.07-04-2012.
3. G.O.Ms.No.7, MA & UD, dt.05-01-2016.
4. G.O.Ms.No. 62 MA & UD, dt. 21.03.2020.

Your application for individual residential building permission submitted in the reference cited has been sanctioned based on the self-certification given by you as detailed below and subject to conditions mentioned therein

| | | |
|---|---|---|
| A | APPLICANT DETAILS | |
| 1 | Name | Sri. BONDALAPATI RAJESH |
| B | PLOT DETAILS | |
| 1 | Plot No | 49/PART(SOUTHERN SIDE PORTION) |
| 2 | Survey No | 525,733,734,737,739,739/PART,740,741/PART & 741 |
| 3 | Approved LRS | 2622/LPS/HMDA/Plg./2008 |
| 4 | Street/Road | AKASH MEADOWS |
| 5 | Village Name | Dundigal |
| 6 | Town / City | Dundigal |
| 7 | Mandal | Dundigal-Gandimaisamma |
| 8 | District | Medchal - Malkajgiri |
| C | DETAILS OF PERMISSION SANCTIONED | |
| 1 | Extent of Plot | 125.42 Sq.Mtrs (150 Sq.Yds) |
| 2 | Road affected area | 0 Sq. Yards |
| 3 | Net Plot Area | 150.0 Sq. Yards |
| 4 | Height (Mts) | 6 |
| 5 | Setbacks | |
| | a. Front setback (Mts) | 1.5 |



నిర్లక్ష్యం, ధన దాహం వలెనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు సున్నితంగా చెప్పకనే చెబుతున్నారు.

**అంతా అధికారులకే తెలుసు..!**
దుండిగల్ గండి మైసమ్మ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల గురించి మున్సిపాలిటీ అధికారులకు తెలుసునని వారి కను సన్నల్లోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. ఏదైనా ఒక నిర్మాణం జరుగుతున్నప్పుడు, ఆ నిర్మాణ స్థలాన్ని పరిశీలించి అనుమతులు ఇతర వివరాలు తీసుకోవలసిన అధికారులే.. తమకేమీ సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తూ వెనకవైపు నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. అదే గనుక ప్రారంభంలోనే అక్రమ నిర్మాణం పై దృష్టి పెట్టి ఉంటే నేడు రెండు అంతస్తులు అదనంగా నిర్మించి ఉండేవారు కాదని, కేవలం అధికారుల నిర్లక్ష్యం, ధన దాహం వలెనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు సున్నితంగా చెప్పకనే చెబుతున్నారు.

**అధికారులు చర్యలు తీసుకోవాలి..!**
ఆకాష్ మెడోన్ ఫ్లాట్ నెంబర్ 49 లో జరుగుతున్న అక్రమ నిర్మాణం పై దుండిగల్ గండి మైసమ్మ మున్సిపాలిటీ టౌన్ అధికారులు తప్పనిసరిగా స్పందించకపోవడంతో అక్రమ నిర్మాణం శరవేగంగా కొనసాగుతుంది. బాధ్యత కలిగిన ప్రభుత్వ అధికారులుగా అక్కడ నిర్మాణాలను గుర్తించి పనులు నిలిపివేయాల్సినప్పటికీ కూడా నిమ్మకు నీరెత్తినట్లు దుండిగల్ గండి మైసమ్మ మున్సిపాలిటీ అధికారులు ఉన్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఒక బాధ్యత కలిగిన ఉద్యోగాలలో ఉంటూ వారి అక్రమ సంపాదనకు కృషి చేసుకోవడం మరింత వివాదంగా నిలుస్తుంది. ఇప్పటికైనా దుండిగల్ గండి మైసమ్మ మున్సిపాలిటీ అధికారులు అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వేసవిలో ప్రజలకు తాగునీరు అందించేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం



## బాలానగర్ డీసీపీ కొల్లు సురేష్ కుమార్

**సైబరాబాద్ : క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 21, (పీపుల్స్ న్యూస్ )**
వేసవిలో ప్రజలకు తాగునీరు అందించేందుకు పోలీసులు చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ తెలిపారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆయన బాలానగర్ ఏసీపీ హనుమంత రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలు, పనులకోసం వస్తున్నవారికి నీళ్లు అందించడం ఒక రకమైన సమాజ సేవే అని పేర్కొన్నారు. నేర నివారణతో పాటు సామాజిక బాధ్యతలు నెరవేర్చడంలో సైబరాబాద్ పోలీసులు ముందుంటున్నారన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని సూచించారు. పోలీసుల సేవలు, అవగాహన కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ సీఐ నర్సింహారాజు, ట్రాఫిక్ సీఐ ఎన్. సురేష్, డీఐ నాగిరెడ్డి, ఎస్ఐ హాజీ మియా తదితరులు, స్థానికులు పాల్గొన్నారు.






# ఎసీబీ వలలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్

## ఎసీబీ అధికారులకు రెండ్ హ్యాండెడ్కు దొరికిన

# రెవెన్యూ ఇన్‌స్పెక్టర్



**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 21, (పీపుల్స్ న్యూస్)**
జనగాం జిల్లా చిల్పూర్ మండలం తహశీల్దార్ కార్యాలయం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వినీత్ కుమార్ తన కార్యాలయ ఆవరణలో రూ. లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా వరంగల్ రేంజ్ ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రూ.26.000లు అధికారిక సహాయం చేసినందుకు ఫిర్యాదుదారుడు అతని అన్నయ్య యొక్క మ్యుటేషన్ ఫైల్‌కు సంబంధించిన ఫీల్డ్ వెరిఫికేషన్ రిపోర్ట్‌ను సమర్పించినందుకు , తహశీల్దార్ ద్వారా ప్రాసెస్ చేయడానికి ఫిర్యాదుదారు నుండి రూ. ఏఓ ఆదేశాల మేరకు ఫిర్యాదుదారుడు లంచం మొత్తాన్ని ఏఓ కారు వెనుక సీటుపై పెట్టాడు. ఎఒ యొక్క మారుతి స్విఫ్ట్ వాహనం (%ూ 03 జుఖీ% 1458) వెనుక సీటుపై నిర్వహించిన రసాయన పరీక్ష సానుకూల ఫలితాన్ని ఇచ్చింది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుడి గుర్తింపు నిలిపివేశారు. ఎఒ వినీత్ కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తహశీల్దార్ కార్యాలయం, చిల్పూర్ మండలం, జనగాం జిల్లా, వరంగల్‌లోని ఎస్పీఈ , ఎసీబీ కేసుల కోసం అదనపు సెషన్స్ జడ్జి ముందు హాజరుపరిచారు. కేసు విచారణలో ఉంది.

కాల్ ఫోన్ నంబర్-1064 (టోల్ ఫ్రీ నంబర్):
ఏదైనా పబ్లిక్ సర్వెంట్ లంచం డిమాండ్ చేసినట్లయితే, ప్రజలు ఎసీబీ టోల్ ఫ్రీ నంబర్‌ను1064 సంప్రదించాలని అభ్యర్థించారు. చట్టం ప్రకారం చర్య తీసుకోవడానికి 1064. ఎసిబి. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు వాట్సాప్ (9440446106), ఫేస్ బుక్ (తెలంగాణ ఎసీబీ ), గతంలో ట్విట్టర్ (@TelanganaACB) ద్వారా కూడా తెలంగాణను సంప్రదించవచ్చు.

# స్వయంఉపాధిపై ఆశలు..



**రాజన్న సిరిసిల్ల :** నిరుద్యోగ యువతీ, యువకులు స్వయం ఉపాధిపై ఆశలు పెంచుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూత అందించే దిశగా దరఖాస్తులను స్వీకరించింది. దరఖాస్తుల పరిశీలన కార్య క్రమం కొనసాగుతోంది. రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవడానికి మార్చి 17 నుంచి ఏప్రిల్ 14వరకు జిల్లాలో పోటీపడి దరఖాస్తులు చేసుకున్నారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోగా మరికొందరు మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాల ద్వారా దరఖాస్తులు చేసుకున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి 23,477 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఎస్సీ కార్పొరేషన్‌కు 5,946, ఎస్టీ కార్పొరేషన్‌కు 1,264, బీసీ కార్పొరేషన్‌కు 14,807, మైనార్టీ కార్పొరేషన్‌కు 815, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్‌కు 13 దరఖాస్తులు, ఈబీసీ దరఖాస్తులు 632 వచ్చాయి. దరఖాస్తులను మండల కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో పరిశీలిస్తున్నారు.జిల్లాలో కలెక్టర్ నేతృత్వంలో ఎంపిక కమిటీలు ఈనెల 29 వరకు రాజీవ్ యువ వికాసంలో దరఖాస్తుదారుల్లో అర్హులు ఎవరో తేల్చనున్నారు. దరఖాస్తుల పరిశీలన పూర్తిచేసి జూన్ 2న లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలు అందించనున్నారు. కలెక్టర్ చైర్మన్‌గా ఉండే ఎంపిక కమిటీలో ఆయా శాఖల అధికారులు పనిచేస్తారు. ప్రభుత్వం జానాభా ప్రతిపాదికన కులాల వారీగా రాజీవ్ యువ వికాసానికి యూనిట్‌లను ప్రభుత్వం కేటాయించింది. ఈ యూనిట్‌లు ఎవరికి అందుతాయనే ఆసక్తి కూడా నెలకొంది.

## భర్తపై విరక్తితో భార్య చేసింది చూస్తే షాక్ అవ్వాల్సిందే

**హైదరాబాద్, ఏప్రిల్ 21:** ఈ మధ్యకాలంలో భార్యల చేతుల్లో హతమవుతున్న భర్తల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతోంది. ఒకప్పుడు భార్యలను హింసించడం, మరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకుని అడ్డుగా ఉందని భార్యను తొలగించడం వంటి దారుణలు ఎన్నో విన్నాం.. చూశాం. కానీ ఇప్పుడు అంతా రివర్స్ అయిపోయింది. భార్యలే భర్తలపై విరుచుకుపడుతున్నారు. తమ ప్రేమయణానికి అడ్డుగా వస్తున్నారని భర్తలను నిర్దాక్షణ్యంగా వదలించుకుంటున్నారు. అంతవరకు సాఫీగా సాగుతున్న సంసారంలోకి మరొకరి ఎంట్రీతో కుదేలవుతున్న పరిస్థితి. వివాహేతర సంబంధాలు పెట్టుకుని, ప్రియుడి కోసం కట్టుకున్న భర్తను కడతేర్చడానికి సిద్ధమైపోతున్నారు వివాహి తలు. ఇటీవల కాలంలో ఇలాంటి దారుణాలను ఎన్నో చూశాం. ఓ చోట ప్రియుడి కోసం ఓ మహిళ భర్తను చంపి డ్రమ్ముల్లో వేసి సిమెంట్‌తో పూడ్చిపెడితే.. మరోచోట ప్రియుడితో కలిసి భర్తను చంపి




కిరాతకానికి పాల్పడిందో వివాహిత. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే మహిళ గురించి తెలిస్తే మాత్రం వణికిపోవాల్సిందే. అనారోగ్యంతో బాధపడుతున్న భర్తను ఆమె వదిలించుకున్న తీరు చూస్తే ఒళ్లుజలదరించకుండా ఉండదు మరి. ఈ ఘటన భాగ్యనగరం నడిబొడ్డున చోటు చేసుకుంది. ఇంతకీ అనారోగ్యంతో బాధపడుతున్న భర్తను ఎంతో జాగ్రత్తగా చూసుకోవల్సిన భార్య ఏం చేసిందో ఇప్పుడు చూద్దాం.అసలేం జరిగిందంటే..కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో కట్టుకున్న భర్తను భార్య అతికిరాతంగా హత్య చేసింది. కేపీహెచ్‌బీలోని మిత్ర హిల్స్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో కవిత, ఆమె భర్త సాయిలు వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు. అయితే భర్త సాయిలు 15 సంవత్సరాలు భయంకరమైన హెచ్‌ఐవీ వ్యాధితో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ కారణంగా 15 సంవత్సరాలుగా భార్యాభర్తలు విడివిడిగానే ఉంటున్నారు. అయితే కొంతకాలం క్రితమే పెద్దలు పంచాయతీ పెట్టి వీరిద్దరినీ కలిపారు. దీంతో పనిచేసుకునేందుకు స్వగ్రామమైన సంగారెడ్డి నుంచి హైదరాబాద్‌కు వచ్చారు దంపతులు. కూకట్‌పల్లిలోని ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనికి కుదిరారు. అయితే నగరానికి వచ్చినప్పటి నుంచి భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవని తెలుస్తోంది. తాగుబోతు అయిన సాయిలు తరుచూ భార్యను కొడుతూ చిత్ర హింసలకు గురుచేస్తూ ఉండేవాడు. దీంతో విరక్తి చెందిన భార్య కవిత.. భర్తను ఎలాగైన హత్య చేయాలని నిర్ణయించింది. ఇందు కోసం చెల్లెలు, ఆమె భర్త సాయాన్ని తీసుకుంది.

## కుమార్తె అలా చేయడం వల్లే.. హత్యకు గురైన మాజీ డీజీపీ



**బెంగళూరు:** అనుమానాస్పద రీతిలో దారుణ హత్యకు గురైన మాజీ డీజీపీ ఓం ప్రకాష్ (68) కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. 1981 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి నిన్న బెంగళూరులోని తన ఇంట్లో శవమై కనిపించారు. ఆస్తి తగాదాల కారణంగా భార్య పల్లవి చేతిలో హతమైన సంగతి కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఆస్తి విషయమై భార్య పల్లవి భర్తతో తీవ్రంగా గొడవపడింది. ఈ క్రమంలో అతడి ముఖంపై కారం పొడి చల్లి, కట్టేసి, ఆపై కత్తితో పొడిచి చంపినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. వాగ్వాదం జరిగిన సమయంలో ఒక గాజు సీసాతో కూడా దాడి చేసినట్లు సమాచారం.హత్య తర్వాత మాజీ డీజీపీ భార్య పల్లవి మరొక పోలీసు భార్యకు ఫోన్ చేసింది. తానే ఈ హత్య చేసినట్లు చెప్పింది. ఆ మహిళ తన భర్తకు విషయం చెప్పగా అతడు పోలీసులకు సమాచారం ఇచ్చాడు.

## గుర్రాల నరేష్ యాదవ్ కు ఘన నివాళి



**జిన్నారం, ఏప్రిల్ 21, (పీపుల్స్ న్యూస్ ) :** జిన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దమ్మ గూడెం గ్రామానికి చెందిన గుర్రాల నరేష్ యాదవ్ ఈ నెల 11న అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించిన సందర్భంగా సోమవారం 2003- 2004 జడ్.పి.హెచ్.ఎస్ జిన్నారంలో పదవ తరగతి చదివిన తోటి విద్యార్థి మిత్రులు గుర్రాల నరేష్ యాదవ్ నివాసానికి విచ్చేసి



ఆయనకు ఆత్మ శాంతించాలని సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ నరేష్ అకాల మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని అదేవిధంగా వాళ్ళ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనో ధైర్యాన్ని కల్పించాలని కోరుకుంటూ అదేవిధంగా పదవ తరగతి చదివిన 20 సంవత్సరాలు అవుతున్న తోటి మిత్రులు, మహిళ స్నేహితురాలు, తోచిన సహాయం చేసి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం ఇచ్చి ఆ కుటుంబ సభ్యులకు అండదండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నరేష్ భార్య సుమలత, కూతుళ్లు ఐశ్వర్య, నందిని, కుమారుడు భాను ప్రసాద్, కుటుంబ సభ్యులు , తోటి జడ్.పి.హెచ్.ఎస్ జిన్నారం ఎస్ఎస్ సి 2003-2004 బ్యాచ్ మిత్రులు పాల్గొన్నారు

# పోప్ ఇక లేరు ఎలా చనిపోయరు ఆయన తర్వాత ఎవరు



**అమెరికా :** పోప్ ఫ్రాన్సిస్ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సవ స్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సంబంధిత వ్యాధులు ఆయన ఆరోగ్యాన్ని క్షీణింపజేశాయి. ఈ అనారోగ్యం కారణంగానే ఆయన ఫిబ్రవరి 14 నుండి 38 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. గత నెలలో ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయినప్పటికీ, ఆయన ఆరోగ్యం పూర్తిగా కుదుటపడలేదు. చివరికి ఈ సమస్యలతో పోరాడుతూ ఆయన మరణించారు.- చివరి క్షణాల వరకు సేవలో:ఆశ్చర్యకరంగా, పోప్ ఫ్రాన్సిస్ తన మరణానికి కొన్ని గంటల ముందు కూడా ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని వాటికన్‌లోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో భక్తులకు సందేశం ఇచ్చారు. దాదాపు 35,000 మంది ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. "సోదర సోదరీమణులారా, హ్యాపీ ఈస్టర్..!" అని ఆయన స్వయంగా పలికారు. అయితే, ఆయన పూర్తి సందేశాన్ని ఆర్చ్ బిషప్ డియాగో రావెలి చదివి వినిపించారు. ఈ సందేశంలో గాజా, ఉక్రెయిన్, కాంగో, మయన్మార్ వంటి యుద్ధ సంక్షోభిత ప్రాంతాల్లో శాంతి నెలకొనాలని ఆయన ప్రార్థించారు. అనారోగ్యం పాలైన తర్వాత ఇంత పెద్ద సంఖ్యలో ప్రజల మధ్యకు రావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఆయన ప్రత్యేక వాహనంలో ప్రజల మధ్య ప్రయాణిస్తూ, చిన్నారులను ఆశీర్వదించారు. ఈస్టర్ సందర్భంగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఆయన భార్య ఉష పోప్‌ను కలిశారు. వారికి పోప్ చాక్లెట్ ఈస్టర్ ఎగ్స్‌ను బహూకరించారు.-ఫ్రాన్సిస్ నేపథ్యం:పోప్ ఫ్రాన్సిస్ 1938లో అర్జెంటీనాలో జన్మించారు. దక్షిణ అమెరికా ఖండం నుండి పోప్ పదవిని చేపట్టిన తొలి వ్యక్తి. 2013లో పోప్ బెనెడిక్ట్ రాజీనామా తర్వాత ఈ బాధ్యతలు చేపట్టారు. సామాన్య ప్రజలతో ఆయనకున్న అనుబంధం కారణంగా "ప్రజల పోప్"గా పేరుగాంచారు. తరచూ సామాజిక అంశాలపై స్పందిస్తూ, తన అభిప్రాయాలను వెల్లడించేవారు. 2016లో రోమ్ వెలుపల, ఇతర మతాలకు చెందిన శరణార్థుల పాదాలను కడిగి, తన వినయానికి, సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలిచారు.పోప్ ఫ్రాన్సిస్ మరణంతో కేథలిక్ చర్చికి కొత్త అధిపతిని ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈ ప్రక్రియను "కాన్‌క్లేవ్" అంటారు. ఈ ప్రక్రియలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న 80 ఏళ్లలోపు వయసు గల కార్డినల్స్ (చర్చిలో ఉన్నత స్థాయి మత గురువులు) అందరూ వాటికన్‌లోని సిస్టీన్ చాపెల్‌లో సమావేశమవుతారు.- పోప్ ఎన్నిక విధానం:బయటి ప్రపంచంతో సంబంధాలు లేకుండా వీరంతా రహస్య ఓటింగ్ ద్వారా కొత్త పోప్‌ను ఎన్నుకుంటారు. మూడింట రెండొంతుల మెజారిటీ వచ్చే వరకు ఓటింగ్ జరుగుతూనే ఉంటుంది. కొత్త పోప్ ఎన్నిక పూర్తయిన తర్వాత, సిస్టీన్ చాపెల్ పొగ గొట్టం నుండి తెల్లటి పొగను విడుదల చేస్తారు. ఒకవేళ ఎన్నిక పూర్తి కాకపోతే నల్లటి పొగ వస్తుంది. తెల్లటి పొగ వచ్చిన తర్వాత, సెయింట్ పీటర్స్ బాల్కనీ నుండి కొత్త పోప్ పేరును అని ప్రకటిస్తారు.ప్రస్తుతానికి, పోప్ ఫ్రాన్సిస్ తర్వాత ఎవరు బాధ్యతలు స్వీకరిస్తారనే దానిపై స్పష్టత లేదు. కాన్‌క్లేవ్ సమావేశమై, కొత్త పోప్‌ను ఎన్నుకునే వరకు వేచి చూడాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి కొన్ని రోజులు లేదా వారాలు.

# లిక్కర్ స్కాం ఈ ముగ్గురికే పరిమితమా


### సాయిరెడ్డి, మిథున్ రెడ్డి, రాజ్ కసిరెడ్డి..

**అమరావతి:** ఏపీ లిక్కర్ స్కాం.. ఇప్పుడు ఏ ఇద్దరు రాజకీయ నాయకులు కలిసినా దీనికోసమే చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వంలో వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తోంది. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే సీఐడీతో విచారణ జరిపించిన ప్రభుత్వం అనంతరం దర్యాప్తు బాధ్యతలను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు అప్పగించింది. అయితే గత ప్రభుత్వంలో కీలక నేతలకు ఈ స్కాంతో సంబంధం ఉందని టీడీపీ ఆరోపణలు చేసినా, ప్రస్తుతం వైసీపీలోని ముగ్గురు నేతలు చుట్టూనే విచారణ సాగుతోంది. దీంతో మద్యం స్కాంలో ఆ ముగ్గురి పాత్ర? ఏంటన్న చర్చ మరింత ఆసక్తి రేపుతోంది.ఒకప్పుడు వైసీపీలో చక్రం తిప్పిన మాజీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి, ప్రస్తుత రాజంపేట ఎంపీ, మాజీ ముఖ్యమంత్రి జగన్ కు అత్యంత సన్నిహితుడు పి.మిథున్ రెడ్డి, మాజీ సీఎం జగన్ దూరపు బంధవు రాజ్ కసిరెడ్డిపై లిక్కర్ స్కాం ఆరోపణలు చేస్తోంది ప్రభుత్వం. ఈ కేసుతో తనకు



సంబంధం లేదని సాక్షిగా మాత్రమే తనను విచారణకు రమ్మన్నారని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి చెబుతున్నారు. అంతేకాకుండా ఈ స్కాంతో నేరుగా లింకు ఉందని వైసీపీ నేత రాజ్ కసిరెడ్డి పేరును ఆయన బహిరంగంగా ప్రకటించారు. ఇదే సమయంలో మిథున్ రెడ్డి పాత్రపై తనకు ఎలాంటి సమాచారం లేదని చెప్పారు విజయసాయిరెడ్డి.మరోవైపు ఈ కేసులో విచారణకు రమ్మంటూ నాలుగు నోటీసులు ఇచ్చినా మాజీ ఐటీ సలహాదారు రాజ్ కసిరెడ్డి మాత్రం ఉలకుపలుకు లేకుండా తిరుగుతున్నారు. అదేసమయంలో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి సుప్రీంకోర్టు రక్షణతో విచారణను ఎదుర్కొన్నారు. ఐతే ఈ కేసులో ఈ ముగ్గురినే ఎందుకు ప్రశ్నిస్తున్నారనేది సస్పెన్స్ గా మారింది. పార్లమెంటు సభ్యులకు, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం ఏంటి? లిక్కర్ పాలసీ చేయాల్సింది సంబంధిత మంత్రి, అధికారులు, ముఖ్యమంత్రి కదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఆరోపణలు ఎదుర్కొంటున్న మిథున్ రెడ్డి సైతం ఇవే ప్రశ్నలు లేవనెత్తుతున్నారని చెబుతున్నారు. కానీ, అప్పట్లో ఎంపీగా పనిచేసిన విజయసాయిరెడ్డి మాత్రం తన ఇంట్లో లిక్కర్ పాలసీ మీటింగు రెండు సార్లు నిర్వహించారని, దానికి మిథున్ రెడ్డి వచ్చారని చెప్పడంతో ఆయన ఇరుక్కున్నట్లు ప్రచారం జరుగుతోంది. విజయసాయిరెడ్డి వాంగ్మూలాన్ని సిట్ అధికారులు ఎలా పరిగణిస్తారనేది ఆసక్తి రేపుతోంది. మిథున్ రెడ్డి, రాజ్ కసిరెడ్డి కలిసి లిక్కర్ వ్యాపారం చేశారని, అందుకు తాను రూ.100 కోట్లు అప్పుగా ఇప్పించానని కూడా సాయిరెడ్డి చెప్పడంతో ఆ ఇద్దరూ అంటున్నారు.

# ఇది విమానమా వింత లోకమా..ఆకాశంలోనూ రాజభోగమే



**సౌదీ అరేబియా:** సౌదీ అరేబియా వాసుల గురించి ప్రత్యేకంగా చేప్పేదేముంది.. లగ్జరీ జీవితానికి పెట్టి పుట్టినోళ్లు వాళ్లంతా. ఖరీదైన కార్లు, పెద్ద పెద్ద షిప్పులు అంటే వాళ్లకు అమితమైన ఇష్టం. ఇప్పుడు వాళ్ల ఎయిర్ లైన్స్ అయిన రియాద్ ఎయిర్ కూడా ఓ అదిరిపోయే లగ్జరీ విమానాన్ని తీసుకొచ్చింది ఈ విమానం లోపల డిజైన్ చూస్తే ఎవ్వరైనా ఫిదా అయిపోవాల్సిందంతే. బోయింగ్ 787-9 అనే ఈ విమానానికి సంబంధించిన వీడియో ఎక్స్ (ట్విట్టర్)లో పెట్టగానే అందరూ "అబ్బా ఏమి ఉందిరా బాబూ" అంటూ నోరెళ్ల బెడుతున్నారు. అంతా మోడ్రన్ టెక్నాలజీతో పాటు లగ్జరీ హంగులతో విమానాన్ని నింపేశారు. ఈ ఏడాది ఆఖరుకల్లా మనం కూడా ఈ విమానంలో చక్కర్లు కొట్టొచ్చని సమాచారం. రియాద్ ఎయిర్‌లైన్స్‌కు ఇది ఓ పెద్ద మైలు రాయని నిపుణులు అంట్నున్నారు.రియాద్ ఎయిర్‌లైన్స్ వాళ్లు దీనిని మొదటి నుంచి డిజిటల్ ఎయిర్‌లైన్‌లా డిజైన్ చేశారు. ప్రయాణికులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా, టెక్నాలజీతో అన్నీ సెట్ చేశారు.. సౌకర్యాల్లో, కొత్తదనంలో, కంఫర్ట్‌లో కొత్త రూల్స్ తీసుకొస్తున్నారు. రియాద్ ఎయిర్‌లైన్ వాళ్లు తమను తాము ప్రపంచంలోనే మొట్టమొదటి రియల్ డిజిటల్ ఎయిర్‌లైన్‌గా చెప్పుకుంటున్నారు.ఈ కొత్త విమానం లోపలంతా సౌదీ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఉంటుంది. అక్కడి కళలు, డిజైన్లు, స్మార్ట్ టెక్నాలజీ అన్నీ కలిపి ఒక అద్భుతంలా తయారు చేశారు. ఎకానమీ క్లాస్ నుంచి బిజినెస్ క్లాస్ వరకు ఎవ్వరూ ప్రయాణం చేసినా ఒకే లాంటి క్వాలిటీ, కంఫర్ట్ ఉండే విధంగా చూసుకున్నారు. విమానం లోపల అంతా చాలా సౌకర్యంగా, హాయిగా ఉంటుందటి టాక్.రియాద్ ఎయిర్ ఉంటుంది.

# వంశీ 68 డేస్ ఇప్పట్లో ఊరట దక్కదా

**గన్నవరం:** మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ ను హైకోర్టు వాయిదా వేసింది. ఫిబ్రవరి 13న సత్యవర్ధన్ కిడ్నాపు కేసులో అరెస్టు అయిన వంశీ సుమారు 68 రోజులుగా జైలులోనే రిమాండు ఖైదీగా ఉన్నారు. తొలుత సత్యవర్ధన్ కిడ్నాపు కేసులో అరెస్టు అయిన వంశీపై వరుసగా వివిధ కేసులు నమోదు చేయడంతో ఆయన అనేక చిక్కుముళ్ల మధ్య చిక్కుకుపో యారంటున్నారు. దాదాపు ప్రతి కేసులోనూ కోర్టు రిమాండ్ విధిస్తుండటంతో వంశీ ఇప్పట్లో బయటకు వచ్చే సూచనలు కనిపించడం లేదంటున్నారు.మాజీ ఎమ్మెల్యే వల్లభనేని



వంశీకి మరోసారి నిరాశే ఎదురైంది. గన్నవరంలో స్థలం ఆక్రమణ అభియోగాలు ఎదుర్కొంటున్న వంశీకి బెయిల్ ఇవ్వాల్సిందిగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన న్యాయస్థానం వారం రోజులకు వాయిదా వేసింది. వంశీ బెయిల్ పిటిషన్ పై ప్రభుత్వం తరపున వాదనలు వినిపించేందుకు న్యాయవాది గడువు కోరడంతో హైకోర్టు కేసు విచారణను వాయిదా వేసింది.గన్నవరం టీడీపీ కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ గా గతంలో పనిచేసిన సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేశారనే ఆరోపణతో వంశీని విషయం తెలిసిందే.

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్..

**సమర్థవంతమైన పోలీసు వ్యవస్థలో పనిచేస్తున్నాం**
**ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలి...**
**గ్రామాలను సందర్శించి పూర్తి స్థాయిలో నిఘా ఉంచాలి**
**మారకద్రవ్యాలతో నిర్వీర్యమవుతున్న యువతను**
**కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది**
**పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్**









**నిర్మల్ జిల్లా :**పోలీస్ ముఖ్య కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో నిర్మల్ జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల ఐపిఎస్ మొట్ట నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ డా. జానకి షర్మిల మాట్లాడుతూ.ప్రతీ గ్రామాన్ని పోలీసు అధికారులు, గ్రామ పోలీసు అధికారులు సందర్శించి గ్రామాలలో పూర్తి స్థాయిలో నిఘా ఉంచి ఎప్పటికప్పుడు నేరాలకు సంబంధించిన సమాచారం ముందస్తుగా తెలుసుకోవాలని అన్నారు.ఏ.ఎస్పీ, సీఐలు తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను గ్రామాలను సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని , తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పోలీస్టేషన్ పరిధిలో ఇరవై నాలుగు గంటల పెట్రోలింగ్ గస్తీ ఉండాలని అన్నారు. రోజువారీ పెట్రోలింగ్ ను మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు.యువత మారకద్రవ్యాలు, డ్రగ్స్,గంజాయి ఇతర మత్తు పదార్థాల కారణంగా యువత భవిష్యత్తు నిర్వీర్యం అవుతున్నదని, దీనివల్ల దేశ అభివృద్ధి, భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉన్నదని చెప్పారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలుగా మారి విచక్షణ కోల్పోయి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల యువత సైతం గంజాయి సేవించే స్థాయికి గంజాయి విక్రయాలు పెరిగాయని అందువల్ల క్షేత్రస్థాయి నుండి పోలీసు అధికారులు సమాచార వ్యవస్థను మరింత పటిష్ఠం చేసి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు పోలీస్ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా పోలీస్ విధులు ఉండాలనీ, వచ్చిన పిర్యాదు పై చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని, ఆయా కేసులలో నిందితులకు పడే శిక్షల శాతం మరింత పెరిగేలా ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని , ట్రయాల్స్ సమయంలో ఉన్నతాధికారులు మానిటర్ చెయ్యాలని, అలాగే టెక్నాలజీ వినియోగం ను. రైటర్స్ , %జబుచీూ% , రిసెప్షన్, %జణూం% కు వర్టికల్ వారిగా నైపుణ్య శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఆర్గనైజ్డ్ క్రైమ్, ప్రాపర్టీ నేరాలు జరుగకుండ ముందస్తు సమాచారం తోనే నియంత్రించాలని, రాత్రి గస్తీ ను మరింత పెంచాలని అవసరమైతే పట్టణాలలో సైక్లింగ్ చేస్తూ గస్తీ నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలు జరిగే హాట్ స్పాట్స్ ను గుర్తించి ఆ ప్రాంతాల్లో తగిన మార్పులు చేర్పులు చేపట్టాలని, ప్రతీ ఫ్యాటల్ రోడ్డు ప్రమాదంను %ూసూ% స్వయంగా సమీక్షించాలని అన్నారు, రోజూ ఎక్కువ మొత్తంలో తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు నమోదు చెయ్యాలని అన్నారు. జాతీయ రహదారి జంక్షన్స్ దగ్గర, జిల్లా లోని ప్రతి గ్రామం, మున్సిపాలిటీ వార్డు లలో సీసీ కెమెరాలు ఉండేలా చూడాలని, ఏర్పాటు చేసిన చోట పని చెయ్యని కెమెరాలను పునరుద్ధరించడం లేదు మార్పు చెయ్యడం చెయ్యాలని అన్నారు. అన్ని కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానించి పర్యవేక్షించాలని అన్నారు. అధికారులు తమ పరిధిలో శాంతి భద్రతలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలి అని, నిత్యం ఫీల్డ్ లో ఉండాలనీ, హత్య కేసులో నిందితులుగా ఉన్న వారి పై రౌడీ షీట్స్ ఓపెన్ చెయ్యాలని అన్నారు. సోషల్ మీడియాలో ఎల్లపుడూ నిఘా ఉంచాలని, గ్రామాలలో వాట్సాప్ గ్రూపులల్ సైతం నిఘా ఉంచాలని అన్నారు. మహిళలపై జరిగే నేరాలు, వేధింపులపై అలసత్వం వద్దని, అట్టి ఫిర్యాదుల పై వెంటనే స్పందించాలని సూచించారు.తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చున్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మరి, అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, ఆన్నారు. ఆన్లైన్ బెట్టింగ్/ గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ లకు పాల్పడినా, ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించిన చట్ట పరమైన చర్యలు తప్పవని ఎస్పీ తెలియజేసారు. ప్రజలకు %ఎఎవతీ ఎతీఱఎవ టతీఖబన% ల మీద అవగాహన కల్పించి వాటి బారిన పడకుండా చూడాలని తెలియ జేశారు.ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రతి రోజు విజిబుల్ పోలీసింగ్ చేయాలి. బ్లాక్ స్పాట్లను గుర్తించి స్పీడ్ నియంత్రణ కోసం తగు జాగ్రత్తలు తీసుకొని ప్రజలకు ట్రాఫిక్ నియమాలు పాటించేలా అవగాహన కల్పించాలి. ట్రాఫిక్ నియంత్రణ పై మరియు రోడ్డు ప్రమాదాలపై మరియు రోడ్డు ప్రమాదాలు జరిగే కారణాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఇందులో భాగంగానే ఇటీవల ట్రాఫిక్ నియత్రాణ సామాగ్రిని అన్ని పోలీస్ స్టేషన్లు కు సరఫరా చేయటం జరిగింది. వాటిని సమర్థవంతంగా వినియోగించాలి.రాత్రి వేళల్లో హొటళ్లలో , డాబాల్లో మద్యం సేవించి వాహనాలు నడపటం వాళ్ళ ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని గ్రహించి, ఇందులో భాగంగానే మంగళ వారం రోజు రాత్రి డాబా లాపై ఆకస్మిక తనిఖి నిర్వహించటం జరిగింది.చేపట్టిన ప్రతి ప్రోగ్రాం అనగా పోలీస్ అక్క, నారి శక్తి, ప్రజావాణి కార్యక్రమాలను పోలీస్ స్టేషన్ పరిధిలో సీనియర్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలియజేసారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పి ఉపేందర్ రెడ్డి, ఏ.ఎస్పీ లు అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్లు అజయ్, నైలు, గోపినాథ్, గోవర్ధన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, కృష్ణ, మల్లేష్, సమ్మయ్య, ఆర్ఐ రామ్ నిరంజన్ రావ్, రమేష్,, అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్ఐ లు, ప్రొబేషనరీ ఎస్ఐ లు, డీసీఆర్బి , ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో గ్రంథాలయం మంజూరు చేయండి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డికి ఎమ్మెల్యేతో కలిసి**
**వినతి పత్రం అందజేసిన నందిగామ మండల నాయకులు**



**షాద్ నగర్ ఏప్రిల్21:**మండల కేంద్రమైన నందిగామలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి కి సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి స్థానిక మండల నాయకులు వినతి పత్రం అందజేశారు. కొత్తగా మండలం ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా నందిగామలో గ్రంథాలయ ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను కలిసిన వారిలో మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, చించేటి కృష్ణ గౌడ్, తడకల జంగయ్య స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**,షాద్ నగర్ ఏప్రిల్21:**విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాము అని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ రోజు కొందుర్గ్ మండల కేంద్రంలో 1.20 కోట్ల అంచనా వ్యయం తో నిర్మించే శాఖా గ్రంథాలయం భవన కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నిత్యం గ్రంథాలయానికి వెళ్లడం ద్వారా గల్లీ నుంచి ఢిల్లీ వరకు జరిగే అన్ని రకాలు విశేషాలు అవగతమవుతాయన్నారు. నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధమమేందుకు గ్రంథాలయాలు ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..జిల్లాలో అన్ని పెద్ద గ్రామాల్లో గ్రంథాలయాలు మంజూరు చేయుటకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లోని వినియోగదారులను చైతన్యం చేయవలసిన బాధ్యత అందరి మీద ఉన్నది

**డాక్టర్ చదలవాడ హరి బాబు కన్స్యూమర్ కాన్ఫెడేషన్ ఆఫ్ ఇండియా సీనియర్ ఉపాధ్యక్షులు**




**షాద్ నగర్ ఏప్రిల్21:**షాద్ నగర్ సోమవారం నాడు అగ్మార్క్ డిపార్ట్మెంట్ మరియు సిసిఐ తెలంగాణ స్టేట్ కార్యవర్గం సంయుక్తంగా నిర్వహించిన కల్తీలు- ఎలా కనుగొనాలి అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సుకు కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ చదలవాడ హరిబాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ.., కలియుగం అనే కన్నా కల్తీయుగమనాలి అన్నారు. ఎందుకంటే పిల్లలు తాగే పాలదగ్గర్నుంచి, టీ పొడి ,కారంపొడి ,పసుపు పొడి వెల్లుల్లి,అల్లం తోచేసిన పేస్టు మరియు ఫ్రిజ్లలో కుళ్ళిన మటన్ ,చికెన్ల తోటి రుచికరముగా బిర్యానీలు చేసి వండి వడ్డిస్తున్న హొటల్స్, బార్ అండ్ రెస్టారెంట్ వారు ..బాగా కాగిన నూనెలో బజ్జీలు పునుగులు చేస్తున్న వ్యాపారస్తులు వారి చేసిన ఆహారం తిని అనారోగ్యంతో ఆసుపత్రుల్లో పాలవుతున్న వినియోగదారులును రక్షించవలసిన బాధ్యత ప్రతి వినియోగదారుల సంఘాల నాయకుల పై ఉన్నదని హరిబాబు అన్నారు. ఈ సభకు సిసిఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీమిరెడ్డి అధ్యక్షత వహించారు. హరిబాబు ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. అసత్య ప్రకటనలలో కనిపిస్తున్న సిని స్టార్స్ బ్రాండ్ అంబాసిడర్స్ను కూడా 2019 వినియోగదారుల చట్ట ప్రకారము ఐదు సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మరియు ఐదు లక్షల రూపాయల వరకు జరిమానా కమిషన్ వారువిధించవచ్చని చట్టంలో పొందుపరచడం జరిగినదనీ మరియు బంగారంలో కేడియం బదులు ఇరీడియం అనే కెమికల్ పౌడర్ కలపటం వలన వాటితో తయారుచేసిన ఆభరణాలు ధరించిన మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ వస్తుందని భీమిరెడ్డిఅన్నారు. సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు ప్రసంగిస్తూ.. మనం ఉపయోగిస్తున్న వాటర్ క్యాన్ లోని వాటర్ మరియు బ్రాండెడ్ వాటర్ బాటిల్స్ లో మినరల్స్ లేవని వ్యక్తి బజార్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఆర్వో వాటర్ ప్లాంట్స్ అన్నీ కూడా మనము యనలసిస్, వాటర్ కెమికల్ ఎనాలిసిస్ కు పంపిస్తే ల్యాబ్ వారు అన్ సేఫ్ అని రిపోర్ట్ ఇస్తున్నారు కనుక అలాంటి వాటర్ గనుక తగిన వారు ఆర్త్రైడ్స్అనే కీళ్ల నొప్పులకు మరియు ఊబకాయం వస్తుందని మున్సిపల్ అధికారులు సప్లై చేయుచున్న వాటర్ ను కాచి వడబోసుకొని త్రాగటం మంచిదని వెంకన్న బాబు అన్నారు సీసీఐ జనరల్ సెక్రటరీ సుప్రభ ప్రసంగిస్తూ సాయంత్రం పూట మనం తినే పానీపూరీలు లో వాడుతున్న వాటర్ మంచిది కాదని ఆ వాటర్ లో ఈకోలియా బ్యాక్టీరియా ఉంటుందని వాటిని తిన్నా వారు మరణించడం జరుగుతుంది అనికొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల పానీపూరీలు బ్యాన్ చేయడం జరిగినది అన్నారు కార్యక్రమంలో సీసీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ ప్రవీణ ప్రసంగిస్తూ సిటీ నుండి గల్లీ వరకు కర్రీ పాయింట్ వారు వాడే టేస్టెడ్ సాల్ట్ ను అధిక మొత్తంలో వాడుతున్నందున ఆ వంట లు తిన్నా వినియోగదారులు కు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉన్నదని నిపుణులు చెప్తున్నారు అన్నారు ఆగమార్క్ డిపార్ట్మెంట్ చీఫ్ కమిస్టు శ్రీమతి సుభాషిని మరియు జూనియర్ కెమిస్ట్ కుసుమ కుమారి నెయ్యి, పాలు ,తేనె పదార్థాల్లో కల్తి ఎలా కనుగొనవచ్చు చూపించారు అలానే రంగు కలిపిన భటానీలు మిరియాల లోబొప్పాయి గింజలు కలిపిన వి పసుపు, కారం పొడిలలో వ్యాపారస్తులు ఎలా కల్తీ చేస్తున్నారు చిన్నచిన్న ప్రయోగాల ద్వారా చూపించడం జరిగినది ఈ కార్యక్రమంలో అయూబ్ ఖాన్,సువర్ణ ,మాధురి గోపాల నారాయణ ,సత్యనారాయణ రెడ్డి, మల్లికార్జున్ నాయక్ వివిధ అంశములమీద మాట్లాడినారు

## భూ భారతి ద్వారా పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తుల క్రమబద్ధీకరణ

**అవగాహన సదస్సులో కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడి**
**రైతులకు వారి భూములపై సమగ్ర హక్కులు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం భూ భారతి (నూతన ఆర్.ఓ.ఆర్) 2025 చట్టాన్ని తీసుకువచ్చిందని**





**నిర్మల్ జిల్లా :**కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. బాసర రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో కలెక్టర్ అభిలాష్ అభినవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, ధరణి ద్వారా పరిష్కారం కాని సమస్యలకు కొత్త భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సాదా బైనామాల ద్వారా కొనుగోలు చేసిన వ్యవసాయ భూములపై పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ప్రభుత్వం క్రమబద్ధీక రించేందుకు వీలు కల్పించిందని వివరించారు. భూముల హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణ కోసం కొత్త చట్టం అమలులో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ఆ దరఖాస్తులను రెవెన్యూ డివిజన్ అధికారి, కలెక్టర్ పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. అభ్యంతరాలుంటే కలెక్టర్ వద్ద అప్పీల్, ఆపై ల్యాండ్ ట్రిబ్యూనల్ వద్ద అవకాశాలు ఉన్నాయని వివరించారు. పురాతన అప్పీల్ వ్యవస్థలతో పోలిస్తే, ఈ కొత్త రెవెన్యూ కోర్టుల ద్వారా రైతులకు వేగవంతమైన న్యాయం లభిస్తుందని చెప్పారు. చిన్న, సన్నకారు రైతులకు ఉచిత న్యాయ సహాయం అందుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి వార్షికంగా వాటిని ప్రజల ముందు ప్రదర్శిస్తారని, ఆధార్ తరహాలో భూమికి ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అనంతరం రైతులు అడిగిన వివిధ భూ సమస్యలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు.ఈ అవగాహన సదస్సులో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రమణ, తహసిల్దార్ పవన్ చంద్ర, ఎం పి డి ఓ అశోక్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక వికాసానికి దోహదం
## తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి



**తొర్రూరు :**క్రీడలు మనో వికాసానికి దోహదం చేసి శారీరక దృఢత్వానికి తోడ్పడుతాయని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా కీ.శే అనుమాండ్ల మాధవ రెడ్డి జ్ఞాపకార్థం వారి మనవడైన అనుమాండ్ల తిరుపతి రెడ్డి ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఆహ్వానిత వాలీబాల్ క్రీడోత్సవాల బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు స్నేహాన్ని పెంపొందిస్తాయని, శారీరక మనో వికాసాన్ని కలిగిస్తాయని, విద్యార్థులందరూ కూడా క్రీడల పైన దృష్టి పెట్టాలని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రీడలను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు ప్రారంభించినట్లు తెలిపారు.ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గొడిశాల నగేష్ అధ్యక్షతన ముగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. తిరుపతి రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతిని రఘునాథపల్లి, ద్వితీయ మేడారం తృతీయ కొత్తగూడ,చతుర్ద బహుమతిని తాడ్వాయి క్రీడాకారులు గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ వాసిరెడ్డి ప్రవీణ్ రెడ్డి,సూరం ఉపేందర్ రెడ్డి,

కొండం జనార్దన్, ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెల్ల లక్ష్మీనారాయణ,వాలీబాల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్కాల ఆది రెడ్డి, నరెడ్ల శ్రీధర్,ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ ప్రతినిధులు దేవులపల్లి శంకర్, కారంపూడి సురేష్,రామచేంద్రం, నవీన్, సతీష్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమలమ్మ మరణం
# తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది

**పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి.బాధిత**
**కుటుంబానికి తక్షణ సహాయం అందించిన ఝాన్సీ రెడ్డి**
**ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్యే ద్వారా ఎక్స్గ్రేషియా**
**ఇప్పిస్తానని బాధిత కుటుంబానికి హామీ**



**తొర్రూర్ :**మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన అనుమాండ్ల ప్రేమలమ్మ వరి ధాన్యం కొనుగోలు సెంటర్లో వారు పండించిన వడ్లు ఎండపోసి, పనిచేస్తూ ఉండగా ఎండ దెబ్బ తాకి తాను అక్కడికక్కడే కుప్పకూలిపోయి మరణించడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ పరిస్థితి తెలుసుకొని తీవ్ర దుఃఖంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది. అదేవిధంగా తక్షణ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం జరిగింది. దీంతోపాటు వెంటనే సంబంధిత రెవెన్యూ మరియు పోలీస్ అధికారులతో మాట్లాడడంతో పాటు మహబూబాద్ డిఎంహెచ్ఓ తో కూడా మాట్లాడి పోస్టుమార్టం వెంటనే చేపించి పంపించవలసిందిగా ఆజ్ఞాపించారు.అనంతరం మీడియా ముందు మాట్లాడుతూ అకస్మాత్తుగా చనిపోయిన వ్యక్తి పట్ల సంఘీభావం తెలుపుతూ తప్పకుండా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎమ్మెల్యే ద్వారా సంబంధిత మంత్రుల ద్వారా చర్చించి వారి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఎక్స్గ్రేషియా వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, తొర్రూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ రామచంద్రయ్య,చర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి ,కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కందాడి అశోక్ రెడ్డి, సీనియర్ నాయకులు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, గంజి ప్రసాద్ రెడ్డి ముఖ్య నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం,
ఏప్రిల్ 22, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## రోడ్డు ప్రమాదంలో మరణించిన నవీన్, కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ డిపార్ట్మెంట్ భద్రత నుండి వచ్చిన 16 లక్షల రూపాయల చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మేడమ్ గారు



**సిద్ధిపేట:** పోలీస్ కుటుంబాలకు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అండగా భద్రత స్కీమ్ విధినిర్వహణలో మృతిచెందిన పోలీసులకు డిపార్ట్మెంట్ ఎప్పుడు అండగా ఉంటుంది2024 నవంబర్ నెలలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నవీన్, కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున అందవలసిన బెనిఫిట్స్ లో భాగంగా పోలీస్ డిపార్ట్మెంట్ భద్రత నుండి వచ్చిన 16 లక్షలు చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేసిన పోలీస్ కమిషనర్ మేడమ్ గారు. తదనంతరం వాళ్ళ కుటుంబ ఆర్థిక పరిస్థితి తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ప్రతి పైసను జాగ్రత్తగా పిల్లల పేరుపై ఫిక్స్ డిపాజిట్ చేయాలని సూచించారు.ఈ సందర్భంగా మేడం గారు మాట్లాడుతూ విధినిర్వహణలో మృతి చెందిన పోలీస్ కుటుంబ సభ్యులకు డిపార్ట్మెంట్ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.నవీన్ కుటుంబ సభ్యులకు రావలసిన మరికొన్ని బెనిఫిట్స్ త్వరలో అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఓ యాదమ్మ, ఏ, సూపరింటెంట్ మహమ్మద్ ఫయాజుద్దీన్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ రవిరాజు, సీసీ నితిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కమిషనర్ కార్యాలయము నుండి జారీ చేయనైనది.

## అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు

**తల్లిదండ్రుల పేరు నిలబెట్టేలా చదువుకోవాలి**

**సైబర్ నేరాల పట్ల మీరు మీ కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి**

**సిద్ధిపేట:** మిట్టపల్లి తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందిమహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించిన షీ టీమ్ బృందం ఏఎ స్ఐ కిషన్, మరియు షీటీమ్స్ సిబ్బందిఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీ అంజలి, షీటీమ్ సిబ్బంది మహిళా కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతితో భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం భూసమస్యలకు శాశ్వత పరిష్కారమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు**







**నిర్మల్ జిల్లా :**ముధోల్ మండలంలోని కారేగాం గ్రామంలో సోమవారం నిర్వహి ంచిన భూభారతి అవగా హన సదస్సులో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, గతంలో ధరణి వ్యవస్థతో రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని తెలిపారు. ఇప్పుడు భూభారతి చట్టం వాటికి సరైన పరిష్కారం అందించనుందని వివరించారు. ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రైతులు తమ హక్కులను చట్టబ ద్ధంగా నమోదు చేసుకునే అవకాశం కలుగుతుందని వివరించారు. ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో రెవెన్యూ అధికారులు, న్యాయ నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేసి భూభారతి చట్టాన్ని రూపొందించిందని తెలిపారు. గ్రామ పంచాయతీ స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆర్ఓఆర్ అప్డేషన్, సక్సెషన్, మ్యుటేషన్ వంటి సేవలు భూభారతిలో సులభంగా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. కొత్త చట్టంతో 90 శాతం భూసమస్యలు తహసీల్దార్ స్థాయిలోనే పరిష్కారం అయ్యే అవకాశం ఉందని, కేవలం 10 శాతం మాత్రమే ఆర్డీవో, కలెక్టర్ స్థాయికి వెళ్తాయని చెప్పారు. రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం రైతులు తమ సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. భూభారతి మార్గదర్శకాలను పవర్‌పాయింట్ ద్వారా రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాథోడ్ సుదర్శన్, తహసీల్దార్ శ్రీకాంత్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# మంచినీళ్ళ సమస్య పరిష్కరించకుంటే ఉద్యమం

**పెండింగ్ లో ఉన్న క్రమబద్ధీకరణ పట్టాలపై ప్రభుత్వం అధికారులు స్పష్టత ఇవ్వాలి**

**సిపిఎం లీడర్లు బాలరాజు, భూక్యా రమేష్**

**సిపిఎం అధ్వర్యంలో ఒక్కరోజు దీక్ష చేపట్టిన బస్తి ప్రజలు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**కొత్తగూడెం పట్టణంలో హనుమాన్ బస్తీ బూడిద గడ్డ గాజులరాజమ్ బస్తి ప్రజలకు మంచినీళ్ల సమస్య తీవ్రతరం అవుతుందని అప్రకటిత కరెంటు కోతలు ఎక్కువ ఉన్నాయని క్రమబద్ధీకరణ పట్టాలు ఇవ్వాలని డ్రైనేజీ పూడికలు తీయాలని తదితర సమస్యలపై పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హనుమాన్ బస్తీ సెంటర్లో సోమవారం ఒక్కరోజు నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బస్తీ నాయకులు గూగులోతు సక్రం అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ మాట్లాడుతూ బస్తిలలో సమస్యలు పరిష్కరించాలని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందనే చందంగా కిన్నెరసాని నీళ్ళు 10 రోజులకు ఒకసారి వస్తుందని అప్రకటిత కరెంట్ కోత ఎక్కువగా ఉందని డ్రైనేజీ పూడికలు తీయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మూడు బస్తీలలో 76 జీవో ప్రకారం క్రమబద్ధీకరణ పట్టాలు ఇవ్వలేదని వారు పేర్కొన్నారు. ప్రజలకు ఎందుకు ఇవ్వడం లేదు అనేది కూడా సమాధానం చెప్పలేని స్థితిలో అధికారులు ఉన్నారని విమర్శి ంచారు. ఇందిరమ్మ ఇండ్లు అవకతవకలు జరుగుతున్నాయని పారదర్శకత లోపించిందని ఇందిరమ్మ ఇండ్ల పేర్లను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. వితంతు వికలాంగులు వృద్ధాప్య పింఛన్లు దరఖాస్తు చేసుకున్న వారికి ఇవ్వడం లేదన్నారు. ఇస్తున్న పింఛన్లు కూడా చాలా ఆలస్యంగా ఇస్తు న్నారని అలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పేదలు ఎలా బ్రతుకుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల స్థలాలు లేక ప్రజలు అద్దె ఇళ్లల్లో ఉంటూ చాలీచాలని కూలి బతుకులకు అనేక సమస్యలు ఎదుర వుతున్నాయని ధరలు పెరుగుతున్న నేపథ్యంలో సామాన్య జీవి తాలు దుర్భరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభు త్వం వెంటనే అర్హత కలిగిన వారందరికీ ఇండ్లు ఇందిరమ్మ పథకం పింఛన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్రమ బద్ధీకరణ పట్టాల వెబ్సైట్ ఓపెన్ చేసి పెండింగ్లో ఉన్న సమస్య పరిష్కరించాలని కోరారు. బస్తీలో ఉన్న స్థానిక సమస్యలు పరిష్క రించకపోతే పోరాటాలను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సూరం ఐలయ్య, భూక్యా బాబు, ఎన్ ఎస్ రాజు, గిరి, విజయ్ మోహన్, రాంబ ాబు, రాము, చల్ల నరసింహారావు, అల్తాఫ్, సునీల్, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాతో ఒప్పందం భారత వ్యవసాయ రంగానికి ఉరితాడు లాంటిది

**వామపక్ష పార్టీల నాయకుల డిమాండ్**




**తొర్రూరు :**భారత్, అమెరికా స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో వ్యవసాయ రంగానికి, పాడి పరిశ్రమ, మత్స్య రంగానికి నష్టం చేసే ఒప్పందాలు చేసుకుంటే ఈ భారత రైతాంగానికి ఉరితాళ్ళుగా మారుతాయి అని కిసాన్ సంయుక్త మోర్చా నాయ కులు ముంజంపల్లి వీరన్న, ఎండి యాకుబ్, ఊడుగుల లింగన్న.ఆలకుంట్ల సాయిలు అన్నారు. సోమవారం రోజు తొర్రూర్ మండల కేంద్రం గాంధీ సెంటర్లో కేంద్ర ప్రభుత్వం అమెరికాతో స్వేచ్ఛ మార్కెట్ ఒప్పందాలను రద్దు చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ భారత్ రాకకు వ్యతిరేకంగా తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు. అమెరికాతో భారతదేశ ఒప్పందాలకు దేశ వ్యవసాయ రంగాన్ని సామ్రాజ్యవాద బహుళ జాతి కంపెనీలకు అప్పజెప్పి మోడీ దేశద్రోహానికి పాల్పడుతున్నాడని వారు ఆరోపించారు. ఇప్పటికే అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న భారత వ్యవసాయ రంగం ముఖ్యంగా ఆహార ఉత్పత్తులు పాలు చేపలు తదితర వృత్తుల్లో కోట్లాదిమంది జీవిస్తూ వారి కుటుంబాలను పోషించుకుంటే ఒక కలం పోటుతో వారి బతుకుల్లో నిప్పు లు పోస్తున్న మోడీ కుహనా దేశభక్తిని ప్రతి ఒక్కరు ప్రశ్నించాలని అన్నారు. గతంలో ఢిల్లీ మహానగరంలో రైతాంగం 13 నెలలు ఆందోళన చేసి మోడీ మెడలు వంచిన చారిత్రాత్మక పోరాటాన్ని మరిచిపోరాదని వారు గుర్తు చేశారు. భారత రాజ్యాంగం అది ఇచ్చిన హక్కులను కాలరాస్తూ ప్రజల ఆహార భద్రత ప్రమాదంలో పడవేస్తే చూస్తూ దేశ ప్రజలు సహించరని హెచ్చరించారు. అమెరికా ఉపాధ్యక్షుడితో నేడు సంతకం చేయబోతున్న పొందాలని ఒప్పందాలను.ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు చిన్న వృత్తులు కార్మికులు అన్ని రంగాల ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్కేఎం నాయకులు బొల్లం అశోక్ ,జమ్ముల శ్రీను, ఏకాంతం, వల్లపు సాయిలు, గద్దల వెంకటయ్య, గజ్జి యాకయ్య, యాకుబ్, నాగరబోయిన సంపత్, అనిల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పెండింగ్ సీఎంఆర్ బకాయిలను వెంటనే చెల్లించండి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ బకాయిలను వెంటనే చెల్లించాల్సిందిగా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాలు జారీ చేశారు**



**నిర్మల్ జిల్లా :** బైంసా ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ రైస్ మిల్లర్లతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, గతంలో మిల్లర్లు ప్రాసెసింగ్‌కు తీసుకున్న ధాన్యానికి సంబంధించి బకాయిలు ఇంకా చెల్లించకపోవడాన్ని గుర్తు చేశారు. రైస్ మిల్లర్ల వారీగా పెండింగ్ బకాయిలను త్వరగా చెల్లించాలన్నారు. గడువు లోపు చెల్లించని మిల్లర్లపై రెవెన్యూ రికవరీ చర్యలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. మిల్లింగ్ ప్రక్రియలో పారదర్శకత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతకుముందు ఆర్డీవో కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి రికార్డు రూమ్, సిబ్బంది విధులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, సివిల్ సప్లై డీఎం సుధాకర్, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకై పోలీస్ జాగిలంతో ఆకస్మిక తనిఖీలు

**కిరాణా షాపులు, పంట పొలాలలో తనిఖీలు**

**మత్తు పదార్థాలు వినియోగించిన, అమ్మిన రవాణా చేసిన కూడా నేరమే**




**మద్దూరు, కోస్గి ( ఏప్రిల్ 21) :**సోమవారం రోజు కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించినట్టు డిఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలన గురించి అక్రమ రవాణా జరగకుండా కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించామని , ముఖ్యంగా కిరాణా షాపులలో, అనుమానంగా ఉన్న పంట పొలాల్లో, పాన్ షాప్ లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న, అమ్మిన లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వా లని , ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎ స్ఐ ఆంజనేయులు, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి , డాగ్ హ్యాండ్లర్ పరమేష్ పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు గజమాలతో సత్కారం

**ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో సన్మాన సందడి**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**ప్రభుత్వ హెడ్మాస్టర్ గా సామాజిక సేవకురాలిగా ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ ఉమెన్స్ గిల్డ్ ఫౌండర్ గా విశిష్ట సేవలు అందించి ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఎం.జ్యోతిరాణికి సోమవారం కొత్తగూడెం కృష్ణా ఇన్ హోటల్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా సన్మానం జరిగింది. ఎస్జీఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసిం, ఉమెన్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ నూరి మెహరున్నిసా, చిట్టిమల్ల శ్వేత ఆధ్వర్యంలో జ్యోతిరాణికి గజమాలతో సత్కరించారు. శాలువా కప్పి జ్ఞాపిక ను అందజేశారు.తన సర్వీస్ లో ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు విద్యార్థులను తీర్చిదిద్దటంలో రాష్ట్ర జాతీయస్థాయిలో అవార్డులు అందుకొని అధికారుల ప్రశంసలు అందుకున్న జ్యోతి రాణి శేష జీవితం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఎస్.జి.ఎఫ్ సభ్యులు ప్రతినిధులు సభ్యులు ఆకాంక్షించారు. ఎస్జీఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, కోశాధికారి చిట్టి మళ్ల బ్రహ్మం చారి, జిల్లా ప్రతినిధులు జరీనా, హైమావతి, నసీం పాషా, సోనా, అంజలి, కళ్యాణి, సమ్మయ్య, ఖాదర్ మోహినుద్దీన్, విజయకుమార్,
నజీర్, డింపుల్ శర్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బాసర సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా :**బాసరలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సరస్వతి అమ్మవారికి కలెక్టర్ అభిలాష్ అభినవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అనంతరం దేవస్థాన విశేషాలు కలెక్టర్‌కు వివరించారు. ఆలయ పరిసరాల్లో స్వచ్ఛత, భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ అభిలాష్ అభినవ్ పరిశీలించారు. భక్తుల సౌకర్యాల కోసం మెరుగైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్ డి ఓ కోమల్ రెడ్డి, తహసీల్దార్ పవన్ చంద్ర తో పాటు దేవస్థాన సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టులు జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలి

**సిపిఐ( ఎంఎల్ )న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి .సక్రు**
**గార్ల మండలం తహసిల్దార్ లేకపోవడంతో సీనియర్ సహాయకులు కి వినతి పత్రం**
**ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి సక్రు మాట్లాడుతూ**



:-గార్ల :గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన సీతారామ ప్రాజెక్టు 2016 ప్రతిపాదిత నమూనా డిపిఆర్ ను మార్చి ఇల్లందు మహబూబాబాద్ .డోర్నకల్ .పాలేరు నియోజకవర్గాల ప్రజలకు త్రాగు సాగునీరు అందించవలసి ఉండగా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అనైన్మెంట్ మార్చి ఇక్కడ చుక్క నీరు ఇవ్వకుండా పాలేరు ఖమ్మం వైరా .కల్లూరు .సత్తుపల్లి ప్రాంతాల కు నీళ్లను తరలించడం తిరీకరించడం రెండు పంటలకు అక్కడికి నీళ్లను తరలించుకోకపోవడం స్థానిక ఈ నియోజకవర్గ ప్రజలకు కచ్చితంగా మోసం చేయడమే ఈ కుట్రపూరిత చర్య వెనుక ఉన్నటువంటి మంత్రులు ఎమ్మెల్యేలు ఈ దుశ్చర్యపై ఏమాత్రం మాట్లాడకుండా నీటిని తరలించే కుట్ర పూర్తి చర్యలు భాగస్వాములై ఏమాత్రం పెదవి విప్పకుండా ఉండడం విచారకర గతప్రభుత్వం 2016లో7926. పాయింట్ 147 కోట్ల రూపాయలు తో డిజైన్ చేయగా నేటి ప్రభుత్వం 13 వేల 243.3 . 50 కోట్ల రూపాయలకు పెంచి స్థానిక పినపాక ఇల్లందు కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు బడ్జెట్ను పెంచి కాంట్రాక్టర్ తో కుమ్మక్కైపనికిమాలిన చర్యలకు దరిద్రం కావున ఇట్టి విషయాల పైసమగ్ర విచారణ చేపట్టి సీతారామ ప్రాజెక్టులు అలైన్మెంట్జరిగిన సమగ్ర మార్పులపై మరియు ఇక్కడి స్థానిక ప్రజల ప్రజలకు రైతులకు జరుగుతున్న అన్యాయాలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ పార్టీ తో పాటు ఆయా గ్రామాల రైతులు జాస్తి సత్యనారాయణ జాస్తి సాగర్ బాబు ఎస్ కే సలీం యాకూబ్ ఏఐకేఎంఎస్ మండల నాయకులు ఎం మానియా పీవైఎల్ జిల్లా నాయకులు సిహెచ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ యువవికాసం దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్రాజీవ్ యువవికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు**



**నిర్మల్:**-పట్టణంలో సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, బ్యాంకర్లతో ఆయన రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, మండల స్థాయిలో దరఖాస్తులను ఎంపీడీవోలు, బ్యాంకు అధికారులు పరస్పర సమన్వయంతో పరిశీలించాలన్నారు. మొదటి ప్రాధాన్యతగా మహిళలు, వికలాంగులను, లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారులకు రుణం మంజూరు చేసే ముందు ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాలు తెరిపించాలన్నారు. ఒకే గ్రామంలో ఎక్కువమంది ఒకే రకమైన యూనిట్లు పెట్టే పరిస్థితి లేకుండా చూడాలన్నారు. ఇదివల్ల వ్యాపారంలో పోటీ పెరిగి నష్టాలు వస్తాయన్నారు. సరైన లబ్ధిదారుల ఎంపికకు పారదర్శకత పాటించాలన్నారు. ఎంపికైన యూనిట్లకు సంబంధించిన గ్రౌండింగ్ పూర్తయిందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ఏవైనా సందేహాలుంటే వెంటనే పై అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఇంచార్జి డిఆర్డిఓ శ్రీనివాస్, డిడిఎం నాబార్డ్ వీరభద్రుడు, సంక్షేమ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్, బాబుసాహెబ్ అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలి బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి




**నారాయణపేట జిల్లా:** కేంద్రంలో బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాలమేరకు శ్రీ బి.ఆర్.అంబెద్కర్ గారి జయంతి ఉత్సవాలలో భాగంగా కోలార్ మాజీ ఎంపీ శ్రీ మునిస్వామి గారు, మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు శ్రీ కొప్పు భాషా గారు పాల్గొన్న కార్యక్ర మానికి అధ్యక్షత వహించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీ సత్య యాదవ్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీజేపీ జిల్లా నాయకులు, కార్యకర్తల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ,భారత రత్న, న్యాయకోవిదుడు, భారతావని ముద్దు బిడ్డ శ్రీ %ణతీ%.బి.ఆర్.అంబెద్కర్ గారి అడుగు జాడల్లో నడుస్తూ, వారి ఆశయాలని కొనసాగించాలని ఈ సందర్భముగా మాట్లాడారు.మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం శ్రీ అంబెద్కర్ గారి ఆశయాలకు ప్రాధాన్య మిస్తూ వారి జీవితానికి సంబందించిన ప్రదేశాలను కోట్లాది రూపాయలను వెచ్చించి 1..జన్మభూమి, 2,అంత్యక్రియలు జరిపిన భూమి,3.ఉన్నత విద్యను అభ్యసించిన ప్రదేశం 4.బౌద్ధ మతాన్ని స్వీకరించిన ప్రదేశం 5.అంబెద్కర్ గారు తుది శ్వాస విడిచిన ప్రదేశాలను పంచ తీర్థాలుగా అభివృద్ధి చేసి,వాటిని చారిత్రక మరియు సాంస్కృతిక కేంద్రాలుగా తీర్చిదిద్ది భారతీయ జనతా పార్టీ తన నిబద్ధతని చాటుకుందని కొనియాడారు.అదేవిదంగా మైనారిటీ వర్గాలకు చెందిన శ్రీ రాంనాథ్ కోవింద్ గారు,శ్రీమతి ద్రౌపది ముర్ము గారు,మరియు శ్రీ ఏపీజే అబ్దుల్ కలామ్ గార్లని భారత దేశ అత్యున్నత పదవి అయినటువంటి రాష్ట్రపతి పదవిలో కూర్చోబెట్టిన ఘనత బీజేపీదేనని బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడారు.

# సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 22 మందికి 50,500/- వేల రూపాయల జరిమానా

**సిద్ధిపేట:**సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 22 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 22 మందికి ? 50,500/-వేల రూపాయల జరిమాన విధించారుఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కె. ప్రవీణ్ కుమార్ సిద్ధిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

# మహబూబాబాద్ బాలికల ఆశ్రమ పాఠశాల హాస్టల్ వార్డెన్ అనితను సస్పెండ్ చేయాలి

**మరిపెడ గిరిజన గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి**
**గిరిజన సంక్షేమ శాఖలో ఉద్యోగాల డిప్యూటేషన్లను రద్దు చేయాలి**
**ఐటీడీఏ పీవో ను కోరిన బోడ రమేష్ నాయక్**
**ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్**
**తేజావత్ వాసు నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**మరిపెడ** :సోమవారం ఏటూరు నాగారం ఐటిడిఏ పిఓ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా ను కలిసి మహబూబాబాద్ లో గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహా లలో మరియు గురుకుల పాఠశాలలో విద్యార్థిని విద్యా ర్థులపై జరుగుతున్న దాడులపై, అవినీతి అక్రమాలపై పి ఓ కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో ఆఫీస్ వద్ద గల బాలికల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అమ్మాయిని కానిస్టేబుల్ పేరును వాడుకొని అమ్మాయిని హాస్టల్ నుండి బయటకు తీసుకెళ్లడంలో నిర్లక్ష్యం వహించిన హాస్టల్ వార్డెన్ అనిత ను సస్పెండ్ చేయాలని అదేవిధంగా గత మూడు రోజుల క్రితం మరిపెడ మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి కార్తీక్ హాస్టల్లో పురుగుల అన్నం పెడుతున్నందున ఆ పురుగుల అన్నం తినక బయట నుండి తెచ్చుకున్న అన్నాన్ని తినడంతో పాఠశాల ప్రిన్సిపల్ ఆ విద్యార్థి పై దాడి చేశారు. ఆ భయంతో ఆ విద్యార్థి పురుగుల మందు తీసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఈ విధంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతు, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హాస్టల్ వార్డెన్, ప్రిన్సిపల్ లను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. గతంలో కూడా మహబూబాబాద్ బాలికల వసతి గృహంలో గుర్తుతెలియని వ్యక్తులు హాస్టల్లో ప్రవేశించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఈ విషయాన్ని ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కమిటీ పిఓ ఏటూరునాగారం మరియు పిఓ భద్రాచలం దృష్టికి తీసుకువెళ్లిన విషయాన్ని కూడా పి ఓ కి మరొక్కసారి గుర్తు చేశారు. గతంలో కూడా అదే వసతి గృహంలో పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఒక కానిస్టేబుల్ అన్ని తానై వార్డెన్గా వ్యవహరించి వసతి గృహానికి కోడిగుడ్లు, చికెన్, మటన్, స్నాక్స్ వంటి వస్తువులను తానే స్వయంగా హాస్టల్ కు అందించేవాడు. ఇకనైనా పి ఓ స్పందించి సదరు వార్డెన్ అనిత పై మరియు మరిపెడ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లను సస్పెండ్ చేయాలని కోరారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో మరియు వసతి గృహాలలో ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉద్యోగుల యొక్క డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ విషయంలో పిఓ స్పందించి వెంటనే విచారణ చేపట్టి బాధ్యులైన సదరు ఉద్యోగస్తులపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భూక్య బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విద్యాసంస్థలకు అటాచ్డ్ హాస్టల్ అనుమతులు మంజూరు చేయాలి

**విద్యార్థి సంఘం నేత కోట శివశంకర్ డిమాండ్ అధికారులకు వినతులు ఫిర్యాదులు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాలకు కాలేజీ అటాచ్డ్ హాస్టల్ అనుమతులు మంజూరు చేయాలి కోట శివశంకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన హైదరాబాద్ కాలేజీ ఎట్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ యాదగిరిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించి హాస్టల్ ఏర్పాటు చేయడం వల్ల కలిగే లాభాల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ
గత 15 సంవత్సరాల నుంచి తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం గత ప్రస్తుత సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్లుఎన్ శ్రీధర్, బలరాంకి వినతిపత్రం సమర్పించగానే సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీకి జూనియర్ కాలేజీకి కాలేజీ అటాచ్డ్ హాస్టల్ అనుమతులు తీసుకురావాలని కమిటీలు వేయడం జరిగిందన్నారు. గత ప్రిన్సిపాల్ ప్రస్తుత ప్రిన్సిపాల్ గత హాస్టల్ వార్డెన్లు అవినీతికి పాల్పడుతూ కాకతీయ యూనివర్సిటీకి వెళ్లకుండా హాస్టల్ అనుమతులు తీసుకురా కుండా కాలేజ్ ఎట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కి ప్రిన్సిపల్ సెక్రెటరీకి తప్పుడు రిపోర్టు పంపుతూ నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల పోట్టగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీ పీజీ కాలేజీకి కాలేజీ ఎటాచ్డ్ హాస్టల్ అనుమతులకు ఒక కమిటీని వేసి కాలేజీ ఎటాచ్డ్ హాస్టల్ మంజూరు చేస్తూ ఒక కమిటీని పంపాలని ఆ కమిటీ వెంటనే సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో ఉన్న సౌకర్యాలకు సెక్యూరిటీకి వెంటనే హాస్టల్ అనుమతులు మంజూరు చేస్తుందని దాని ఆధారంగా కాకతీయ యూనివర్సిటీ వాళ్ళు కూడా కాలేజీ అటాచ్డ్ హాస్టల్ అనుమతులు మంజూరు చేస్తే షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపుల్ సెక్రటరీ ఎన్ శ్రీధర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి ఎన్ని డబ్బులు అయినా ఖర్చు పెడతాము ఎన్ని మెస్ చార్జీలు అయినా విడుదల చేస్తామని హామీ ఇస్తూ విపరీతంగా మునుపెన్నడూ లేని విధంగా మెస్ చార్జీలను పెంచడం జరిగిందని వివరించారు. సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ కరస్పాండెంట్ ముఖ్యంగా సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్గా బాధ్యతలు నిర్వహిస్తున్న డైరెక్టర్(పా) ప్రత్యేకమైన శ్రద్ధ వహించి నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల కోసం వెంటనే సింగరేణి ఉమెన్స్ జూనియర్ కాలేజ్ డిగ్రీ కాలేజీ జూనియర్ ఇంటర్ డిగ్రీ పీజీ కాలేజీలకు పాలిటెక్నిక్ కాలేజీలకు మొత్తం సింగరేణి వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలన్నిటికీ కాలేజీ ఎటాచ్డ్ హాస్టల్ అనుమతులు జూన్ 2 తారీకు కల్లా కాలేజీలు ఓపెన్ అయ్యే సరికి తీసుకురావాలని కోరారు. లేకపోతే పెద్ద ఎత్తున సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో జూనియర్ ఇంటర్ డిగ్రీ పీజీ కాలేజీలో పాలిటెక్నిక్ కాలేజీలో ఒక విద్యార్థి కూడా చేరొద్దని పెద్ద ఎత్తున నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ తల్లితండ్రులను మేల్కొల్పుతామని హెచ్చరించారు. పేద బిడ్డలకు తెలంగాణ ప్రభుత్వం గురుకులాలు గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో నాణ్యమైన విద్యతోపాటు ఆరోగ్యకరమైన పౌష్టికి ఆహారాన్ని అందించడం జరుగుతుందని ఒక సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో జూనియర్ ఇంటర్ డిగ్రీ పీజీ చదివే విద్యార్థులకు హాస్టల్ విద్యార్థులకు సుమారు 50 వేల రూపాయలు ఒక్క సంవత్సరానికి ఖర్చు వస్తుందని నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల కోసం తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం 15 సంవత్సరాల నుంచి చేస్తున్న పోరాటానికి ముగింపు పలికి నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆర్థికంగా నష్టపరచకుండా కాలేజీ ఎటాచ్డ్ హాస్టల్ అనుమతులు మంజూరు చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ హైదరాబాదు నాంపల్లిలో ఉన్న హైయర్ ఎడ్యుకేషన్ విద్యా భవన్ లో కాలేజీ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేనని, కాలేజీ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ యాదగిరిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాలు ఫిర్యాదు అందించడం జరిగింది.

# 27 న మహబూబాబాద్ ఐఎంఏ బిల్డింగు లో జరగబోయే పూలే అంబేద్కర్ జన జాతర సభ ను జయప్రదం చేయాలి



**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేలా రామ్మూర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సూర్ణపు సోమయ్య**

**మహబూబాబాద్** :భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని అణిచివేత ఆధిపత్యం పై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఏప్రిల్ 27 న ఉదయం 10:30 గంటలకు ఐఎంఏ హాల్ నందు జరుగు పూలే అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహించటంతో పాటు కుల వివక్ష పై ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు చేపట్టాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, సూర్ణపు సోమయ్య మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పిలుపునిచ్చారు.సోమవారం నాడు గుమ్మునూరు సెంటర్లో కేవీపీస్ జిల్లా కమిటీ అధ్యక్షులు చీపిరి యాకయ్య అధ్యక్షతన జరిగిన సభలో పాల్గొని పూలె అంబేద్కర్ జన జాతర సభ పోస్టర్, కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు కుల వివక్ష ఆదిపత్యానికి వ్యతిరేకంగా కెవిపిఎస్ గత కొన్ని సంవత్సరాలుగా పూలే అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తుందన్నారు. మను ధర్మశాస్త్రం పేరుతో వేల సంవత్సరాలుగా దేశంలో మెజారిటీ ప్రజలను అణిచివేశారని చెప్పారు. నేడు ఆ భావజాలంతో దేశాన్ని ఏలుతున్న మనువాద పాలకులు వారి విధానాలు హిందూ మతంలోని మెజారిటీ ప్రజలను అణిచివేయటానికి అవమానించటానికి ఉపయోగపడుతున్నాయన్నారు. ధరలు పెంచడం నిరుద్యోగాన్ని పెంచడం ఆర్థిక అసమానతలు పెంచడం వంటి దుష్ట విధానాలను ప్రజలకు అర్థం కాకుండా నిత్యం మతం మత్తులోముంచుతుందనివారు విమర్శించారు. దేశవ్యాప్తంగా లక్షలాది బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేయకుండా దళిత గిరిజనుల ఉపాధి ఎలా మెరుగుపడుతుందన్నారు.
దేశంలో దళితులపై 300 రెట్లు దౌర్జన్యాలు పెరిగాయన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన నేతలు వారి మనువాద దుష్ట విధానాలతో దేశాన్ని పరిపాలిస్తు రాజ్యాంగాన్ని తొలగించాలని చూస్తున్నారని విమర్శించారు. పూలే అంబేద్కర్ ఆశయాలకు తిలోదకాలు ఇస్తూ దేశంలో క్యాపిటలిస్టుల ప్రయోజనాల కోసం పాటుపడుతున్నారని అన్నారు. జ్యోతిబాపూలే అంబేద్కర్ ఆశయాలను నేటి తరంలోకి విస్తృతంగా తీసుకెళ్లే క్రమంలో రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను ప్రభుత్వ రంగ సంస్థలను సామాజిక న్యాయాన్ని సాధించడానికి పూలే- అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో కులవివక్ష అంటరానితనం ఎక్కడ ఉన్న ప్రతిఘటించి పోరాడుదామని అన్నారు. ప్రజలు పౌర సమాజం కుల వివక్షను పారద్రోలాలని జిల్లాలో కులవివక్షపై ప్రత్యక్షంగా ప్రతిఘటన చేపడుతామని చెప్పారు. 27 న 10:30గంటలకు ఐఎంఏ బిల్లింగ్ నందు లో జరిగే జన జాతరలో ప్రధాన వక్త . ప్రొఫెసర్ గడ్డం కృష్ణ కాకతీయ యూనివర్సిటీ మరియు వక్తలు ధర్మారపు పీరోజీ గణేష్ లెక్చరర్ పొలిటికల్ సైన్స్ మహబూబాబాద్ సాధుల శ్రీనివాస్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు.ఏర్పుల వీరస్వామి రిటైర్డ్ ప్రిన్సిపాల్ జి జె సి బయ్యారం సువర్ణపు సోమయ్య మాజీ వైస్ చైర్మన్ మున్సిపాలిటీ మహబూబాబాద్ దుడ్డేల రామ్మూర్తి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గార్లు హాజరవుతున్నారు పాట మాట కార్యక్రమాలు, వుంటాయని అన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు ప్రముఖులు కవులు కళాకారులూ మేధావులు మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ పోస్టర్ కరపత్రల ఆవిష్కరణలో పాల్గొన్నవారు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య, సూర్ణపు రాజు, బేతమల్ల విజయలక్ష్మి, నూనె శ్రీనివాస్, మట్టి నరేష్, పాక నాగార్జున, దుడ్డేల యుగేందర్, వజ్రీ మల్లయ్య, రాంబాబు, కాగితపు ఐలయ్య, చాగంటి ముత్తయ్య, మాదాసు శ్రీను,బట్టు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ జిల్లా కార్యదర్శి గా మేరుగు మల్లేశం గౌడ్



**తొర్రూరు** :మహబూబాబాద్జిల్లా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా కార్యదర్శిగా తొర్రూర్ మండలం గుర్తూరు గ్రామానికి చెందిన మేరుగు మల్లేశం గౌడ్ ను నియమించినట్లు మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నియామాక పత్రం మల్లేశం గౌడ్ ఇచ్చినట్లు తెలిపారు. మల్లేశం గౌడ్ గత కొన్నేళ్లుగా గౌడ కులానికి చేస్తున్న సేవలను గుర్తించి కార్యదర్శిగా నియమించినట్లు రమేష్ గౌడ్ తెలిపారు. ఈ నియామకం ప్రకారం రెండు సంవత్సరాలు పదవిలో ఉండనున్నట్లు రమేష్ గౌడ్ వివరించారు. తనను కార్యదర్శి గా నియమించిన మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ కు, తన ఎన్నికకు సహకరించిన మోకు దెబ్బ గౌరవ అధ్యక్షులు సొల్తీ సారయ్య గౌడ్ కు,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్ కు మల్లేశం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధి పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు మెరుగుపరచాలి

**కేంద్ర బడ్జెట్ లో నిధులు పెంచాలి**
**పెండింగ్ లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ ల వేతనాలు వెంటనే చెల్లించాలి**
**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న**




**మరిపెడ** :జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు మెరుగుపరిచి ఉపాధి కూలీలను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిల్లంచర్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి, సంఘ సభ్యత్వం చేర్పించి, అనంతరం రాజన్న మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకుందాం జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధికి నిధులు పెంచకుండా రెండున్నర లక్షలు ఉపాధి అవసరం ఉండగా బడ్జెట్లో 86000 కేటాయించి ఉపాధిని నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతుందని రాజయ్య అన్నారు పని ప్రదేశాలలో కూలీలకు నీడకు చెంటు కూలీలకు నీడకు టెంటు త్రాగడానికి మంచినీరు మెడికల్ కిట్టు చిన్నపిల్లల సంరక్షణకు ఆయాను ఉంచటం వంటి సౌకర్యాలు కల్పించాలి ఇలాంటి సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని వారన్నారు ప్రభుత్వం పని చూపకపోతే చటపకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలి పనిచేసిన కూలీలకు వారం వారం డబ్బులు చెల్లించాలి మెట్ల వ్యవస్థను పునరుద్దించాలి కేరళ వాపక్ష ప్రభుత్వం మోడలుగా పట్టణ ప్రాంత ప్రజలకు ఉపాధి పని వర్తింపజేయాలని పని దినాలు 150 రోజులకు పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు పెంచి నెలవారీగా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చిన్నబోయిన వెంకన్న, పిట్టల ధనంజి, సురేష్ అలవాల, నరేష్,చెన్నబోయిన ముత్తయ్య,లక్ష్మయ్య,పులి ఎంకన్న, భద్రయ్య, బండి మల్లయ్య,గాడిదల మాధవి,కేతమ్మ, బంధు సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు

# శివ శంభో సినిమా పాటలకు పల్లెర్ల వాసి కొరియోగ్రఫీ






**మద్దూరు, (ఏప్రిల్ 21) :** ఈనెల 25 న విడుదల కాబోతున్న శివశంభో సినిమా పాటలకు మద్దూరు మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన కృష్ణవేణి వెంకట్ కొరియోగ్రఫీ అందించారు.సీనియర్ యాక్టర్ తనికెళ్ళ భరణి, హీరో సుమన్, యాక్టర్స్ టార్జాన్ మరియు విజయ్ రంగరాజన్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా పాటలకు కొరియోగ్రఫీగా అవకాశం కల్పించినందుకు డైరెక్టర్ నర్సింగ్ కు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వివరాల్లోకి వెళ్తేఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మద్దూరు మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన దాసరి పద్మమ్మ మరియు చెన్నయ్య (ఆడిటర్) గార్ల కూతురు కృష్ణవేణి తన తండ్రి యొక్క ఆశయాన్ని నెరవేర్చేందుకు కుటుంబ సహకారంతో చిన్నప్పటి నుంచి కష్టపడి భరతనాట్యంలో ప్రావీణ్యత పొంది వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ మరియు ఒక ప్రైవేటు సంస్థ నుండి డాక్టరేట్ ని కూడా అందుకున్నారు. కాగా హైదరాబాద్ లో గత 10 సంవత్సరాలుగా తాండవ డ్యాన్స్ అకాడమీ ని నడిపిస్తూ ఎంతో మంది పిల్లలకి నృత్యం నేర్పిస్తూ శివశంభో సినిమాలోనీ పాటలకు కొరియోగ్రఫీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# విద్యుత్ ఎస్సీ వెంకటరమణ గారికి భారతీయ కిసాన్ సంఘం సభ్యులు సన్మానం కార్యక్రమం




**21/4/2025/ నారాయణపేట జిల్లా :**కొత్తగా వచ్చిన విద్యుత్తు బాధ్యతలు స్వీకరించిన వెంకటరమణ గారికి మర్యాద పూర్వకంగా భారతీయ కిసాన్ సంఘం సభ్యులు కలిసి అభినందనలు తెలపడం జరిగిన సందర్భంగా శాలువాతో సన్మానించడం జరిగినది. కార్యక్రమంలో భాగంగా డి ఈ టీ శ్రీనివాస్ గారునరసింహారాజు గారు మరియు భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ. జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి. జిల్లా ఉపాధ్యక్షులు శాస మూల బాలప్ప. జిల్లా సహాయ కార్యదర్శి ప్రభు మిస్కెన్ జిల్లా కోశాధికారి రంగారెడ్డి పటేల్. నగర అధ్యక్షులు ఆకుల వెంకటప్ప. నగర ఉపాధ్యక్షులు తంగు విశ్వనాథ్ రెడ్డి. నగర కార్యదర్శి ఆంజనేయులు. ఉపాధ్యక్షులు గొడుగు లక్ష్మీనారాయణ. పరిగి మారి మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి పెరపల్ల కిష్టప్ప వల్లంపల్లి శివ హనుమంతు తదితరులు పాల్గొనడం జరిగినది

# ఉపాధి కూలీల పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేయాలి జిల్లేడు చౌదరి కూడా

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య డిమాండ్**




**నమస్తే భారత్,షాద్ నగర్ ఏప్రిల్21:**జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రం ఆర్య సమాజ్ ఆవరణలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లేడు చౌదరిగుడా మండల మహాసభ వి భీమయ్య అధ్యక్షతన జరిగింది ఈ మహాసభ ప్రారంభ ఉపన్యాసం చేసిన తెలంగాణ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిబుద్ధుల జంగయ్య మాట్లాడుతూ నెల 15 రోజులుగా ఉపాధి కూలీలు పనులు చేస్తున్నారు కానీ ఇంతవరకు వారికి పెసిప్పులు ఇవ్వలేదు కూలీ డబ్బులు రాలేదని వాళ్ళు ఏం తిని పనిచేస్తారో ప్రభుత్వం అధికారులు సమాధానం చెప్పాలని ఆయన అడిగారు

ఎర్ర ఎండలో పనులు చేస్తుంటే ప్రభుత్వానికి అధికారులకు కనికరం లేకుండా వ్యవహరించడం సరైనది కాదు అని ఆయన మండిపడ్డారు ఎమ్మెల్యేలకు ఎంపీలకు లక్షలాది రూపాయలు వేతనాలు వస్తున్నాయి అట్టడుగు పేదలైనకూలీలు ఓట్లు వేసినందుకు మీరు ప్రభుత్వాలు ఏర్పాటు చేయగలిగారు మీరు జీతాలు తీసుకున్న గలుగుతున్నారు కానీ ఓట్లేసిన కూలీలనే మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు దేశవ్యాప్తంగా 100 కోట్ల మంది ఉపాధి కూలీలకు రెండు లక్షల 86 వేల కోట్లు అవసరం ఉంటే ఉట్టి 86 వేల కోట్లు మాత్రం కేటాయించి చేతులు దులుపుకుంది నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అని విమర్శించారు పనుల దగ్గర కనీస వస్తులైన మంచి నీళ్లు నీడ కోసం టెంటు వైద్య కిట్టు పారా గడ్డపార గంపలు లాంటివి ఎలాంటివి ఏర్పాటు చేయకుండా ఉపాధి కూలీలతో వెట్టి చాకిరి చేయిస్తున్నారు అని తియ్యబట్టారు

ఉపాధి కూలీలకు 200 వందల రోజులు పనులు కల్పించాలని కొలతలతో సంబంధం లేకుండా 700 వందల రూపాయలు కూలివ్వాలి రవాణా సౌకర్యం కల్పించాలని అలాగే 8 వారాలుగా పెండింగ్లో ఉన్న బిల్స్ అన్ని విడుదల చేసి వెంటనే వారి అకౌంట్లో వెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ జిల్లా నాయకులు జిల్లాల వెంకటేష్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు నాలుగు నెలల నుంచి జీతాలు రావడం లేదని సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని వేతనాలు ఇవ్వాలని హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని

టిఎడిఎ ఇవ్వాలి ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం 26000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది గౌరవాధ్యక్షులుగా వి భీమయ్య అధ్యక్షులుగా కే లింగం ఉపాధ్యక్షులుగా కే రామచెంద్రి యాదమ్మ కార్యదర్శిగా ఎం కృష్ణ సహాయ కార్యదర్శిగా కృష్ణయ్య సురేష్ కోశాధికారిగా పి బాలు కమిటీ సభ్యులుగా మరో ఏడు మందిని ఎన్నుకున్నారు మహాసభ అనంతరం సమస్యలపై ఎంపీడీవో కి విన్నతి పత్రం ఇవ్వడం జరిగింది ఎంపీడీవో మాట్లాడుతూ మీరిచ్చిన డిమాండ్లన్నీ కూడా ఉపాధి హామీ పీడీకి రాసి పరిష్కారమయ్యే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బాల్ రాజ్ జంగయ్య నర్సమ్మ సునీత గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వీరేశం పాపయ్య వివిధ గ్రామాల ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం: రాజ్ కుమార్ రెడ్డి

**భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'పేట'లో 3న మెగా జాబ్ మేళా**



**నారాయణపేట :** జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ ఎనలేని కృషి చేస్తుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి తెలిపారు. భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట కూరగాయల మార్కెట్ రోడ్డులో ఉన్న ఎస్.ఆర్.గార్డెన్స్ లో మే 3వ తేదీ శనివారం ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను నారాయణపేటలో ఫౌండేషన్ సభ్యులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో చదువులు పూర్తి చేసి ఉద్యోగాలు, ఉపాధి లేక అనేక మంది యువతీ యువకులు ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని తెలుసుకుని వారికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 25 ప్రముఖ ఎం.ఎన్.సీ కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. నారాయణపేట జిల్లాలో ఉన్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ మెగా జాబ్ మేళాను ఉపయోగించుకోవాలని రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గోపాల్ గౌడ్, రుద్రారెడ్డి, హనుమంతు, వై.సంతోష్, శివరాజ్, ఎం.సంతోష్, నరేష్ గౌడ్, ప్రవీణ్, విజయ్, రాజు తదితరులు ఉన్నారు.

# ఆత్మ కమిటీ ద్వారా రైతాంగానికి మరిన్ని సేవలందించాలి

**ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్**
**ఆత్మ కమిటీ రైతులకు మరిన్ని సేవలందించే విధంగా చురుకైన పాత్ర పోషించాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పిలుపునిచ్చారు**



**మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం లొని మరిపెడ మండలం గిరిపురం రైతు వేదికలో మరిపెడ డివిజన్ వ్యవసాయ అధికారి విజయ్ చందర్ ఆధ్వర్యంలో ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి మరియు 23 మంది డైరెక్టర్స్ చే ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ నిబద్ధత నిజాయితీ క్రమశిక్షణ గల నాయకులకు మాత్రమే పదవులు వస్తాయని ఆ కోవలోనే రెండు దఫాలుగా నాకోసం నాతోపాటు కష్టించిన సిపిఐ నాయకునికి ఈ పదవి ఇవ్వడం జరిగిందని పార్టీ నాయకత్వానికి కూడా కష్టపడ్డ వారికి తప్పనిసరిగా ఫలితం ఉంటుందని అన్నారు ఆత్మ కమిటీ సుధాకర్ రెడ్డి నాయకత్వంలో అన్ని మండలాలలో సమావేశాలు ఏర్పాటు చేసిన రైతులకు మరిన్ని సాంకేతిక విషయాలను చేరవేయాలని ఆ కమిటీకి సార్ధకత ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, పెళ్లి రఘువీర్ రెడ్డి, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి ,తాజ్ పాషా ,అభినవరెడ్డి , అఫ్జల్ ,ఆల్వాల్ ఉపేందర్, కాలం రవీందర్ రెడ్డి, డీఏవో కార్యాలయ అధికారి మురళి, 9 మండలాల వ్యవసాయ అధికారులు, ఏ ఏ ఓ లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా కర్నాటి కవిత




**భద్రాద్రి కొత్తగూ డెం బ్యూరో:** తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు కర్నాటి కవితను కొత్తగూడెం మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి(ఫస్ట్ అడిషనల్ అసిస్టెంట్ సెషన్ జడ్జి)గా నియమితులయ్యారు. ఈ మేరకు నాంపల్లి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నుండి బదిలీ పై సోమవారం కొత్తగూడెం కోర్టుకు వచ్చిన ఆమె బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లా ప్రధా న న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు

# కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ముస్లిం సోదరుల హక్కులను హరించే వక్స్ బోర్డు బిల్లును వ్యతిరేకిస్తూ

**సోమవారం మహబూబాద్ జిల్లా కేంద్రంలో ముస్లిం సోదరులు నిర్వహిస్తున్న శాంతియుత ర్యాలీకి తెలంగాణ గిరిజన సంఘం సంపూర్ణ మద్దతును ప్రకటించింది**




**మహబూబాబాద్** :ప్రపంచంలోనే భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్నటువంటి గొప్ప పేరు పొందిన భారతదేశంలో మతతత్వం పేరిట హిందూ దేశంగా మార్చాలని కుట్రలో భాగంగానే ఈరోజు వర్ఫ్ బిల్లును ప్రవేశపె ట్టడం జరిగింది ఇటువంటి కుట్రలను యావత్ భారత దేశ ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగానే సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నటువంటి ముస్లిం సోదరుల భారీ ర్యాలీ లో తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్ పాల్గొని మాట్లాడుతూ హిందూ ముస్లిం భాయి భాయి గా ఉన్నటువంటి ఈ భారత దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం ప్రజల మధ్య కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టి భారతదేశాన్ని నాశనం చేసే దిశగా బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తా ఉంది ఇటువంటి కుట్రలను తెలంగాణ గిరిజన సంఘం వ్యతిరేకిస్తా ఉంది.

# నవ లిమిటెడ్ సామాజిక సేవలు హర్షనీయం

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
**పాల్వంచ నవ లిమిటెడ్ సహకారంతో సురక్షిత మంచినీటి కేంద్రం ప్రారంభోత్సవం**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**పా ల్వంచ నవ లిమిటెడ్ సంస్థ సామాజిక బాధ్యత కార్యక్రమాలలో భాగంగా పాలకొయ్య తండా నందు ఏర్పాటు చేసిన 27వ సురక్షిత మంచినీటి కేంద్రాన్ని సోమవారం కొత్తగూడెం శాసనస భ్యులు కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. మంచినీటి సౌకర్యం కొరకు పాలకొయ్య తండా గ్రామస్థులు తీర్మానం చేసుకొని నవ లిమిటెడ్ యాజమాన్యాన్ని సంప్రదించడం జరిగింది. వెంటనే నవ లిమిటెడ్ యాజమాన్యం సురక్షిత మంచినీటి కేంద్రానికి నిర్మాణం చేపట్టి పాలకొయ్య పంచాయతీకి అప్పగించడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. మంచినీటి కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కలుషిత మంచినీటి వలన వచ్చే రోగాలను ఆదిగమించడానికి ఈ సురక్షిత మంచినీటి కేంద్రం ఉపయోగపడుతుందని ప్రజలు అందరూ ఈ సదవకాశాన్ని ఉపయోగిచుకోవాలని కోరారు. అలాగే నవ లిమిటెడ్ చేస్తున్న వివిధ సంఘ సేవా కార్యక్రమాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సి.యస్. ఆర్. ఎం. జి.ఎం. ప్రసాద్ చీఫ్ లైజన్ ఆఫీసర్ వి.ఖాదరేంద్ర బాబు, మున్సిపల్ కమిషనర్ సుజాత, తహసీల్దార్ వివేక్, డిజిఎం గిరిధర్, ఎన్ శ్రీనివాస్ సివిల్ ఇంజనీర్, సి హెచ్ శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా ప్రభుత్వ అధికారులు, సి.యస్. ఆర్ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి నవ లిమిటెడ్ కృషి మరువలేనిది

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
**అదనపు తరగతి గది వాష్ రూమ్స్ ప్రారంభోత్సవం**




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** నవ లిమిటెడ్ పాల్వంచ సంస్థ తన సామాజిక కార్యకలా పాలలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కేశవపురం నందు ఏర్పాటుచేసిన అదనపు తరగతి గదుల వాష్ రూమ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రసంగించారు. సమాజాభివృద్ధికి నవ లిమిటెడ్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. నవ లిమిటెడ్ సంస్థ నిరుద్యోగ యువతకి శిక్షణ ఉపాధి సౌకర్యాలు కల్పించడం హర్షణీయమన్నారు. సామాజిక సేవలతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అతిరామ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి మౌలిక సదుపాయములు కల్పించడంలో నవ లిమిటెడ్ ఎంతో కృషి చేసిందని తెలిపారు. జనరల్ మేనేజర్ సి ఎస్ ఆర్ ఎంజి ఎం ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యం విద్య జీవనోపాదుల కార్యక్రమాలను వివరించారు. గత నాలుగు దశాబ్దాలుగా పలు ప్రభుత్వ పాఠశాలలో చేస్తున్న విద్యా కార్యక్రమాలను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థితిని అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి రామమూర్తి, పాల్వంచ తహసిల్దార్ వివేక్,
డీసిఎం చైర్మన్ కే.శ్రీనివాసరావు, లైసెన్ ఆఫీసర్ ఖాదరేంద్రబాబు, ఎన్. శ్రీనివాస్ సివిల్ ఇంజనీర్, సిహెచ్ శ్రీనివాసరావు, ఏపిపి రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఐపిఎల్ లో రూ.27 కోట్లు, మరి బిసిసిఐ నుండి ఎంతొస్తుందో తెలుసా

అదృష్టమంటే టీమిండియా క్రికెటర్ రిషబ్ పంత్ ది. ఇటీవలే ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలంలో అత్యధిక ధరకు అమ్ముడుపోయాడు. అతడిని రూ.27 కోట్లకు కొనుగోలు చేసి లక్నో సూపర్ జాయింట్స్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. ఇలా ప్రస్తుతం ఐపిఎల్ లో అత్యంత ఖరీదైన ఆటగాడిగా ఉన్న పంత్ కు బిసిసిఐ కూడా బంపరాఫర్ ఇచ్చింది. బిసిసిఐ నిర్ణయంతో పంత్ కు మరో రూ.5 కోట్లు కలిసివస్తున్నాయి. ఇలా ఐపిఎల్, బిసిసిఐ కాంట్రాక్ట్ ద్వారా పంత్ భారీగా సంపాదిస్తున్నాడు... స్టార్ ఆటగాళ్లకు దక్కని అవకాశాలు పంత్ కు వస్తున్నాయి. తాజాగా భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ 2024-25 వార్షిక కేంద్ర కాంట్రాక్ట్ జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో మొత్తం 34 మంది ఆటగాళ్ళు ఉన్నారు. నలుగురు ఆటగాళ్లకు గ్రేడ్, ఆరుగురికి గ్రేడ్, ఐదుగురికి గ్రేడ్, 19 మందికి %జ% గ్రేడ్ లభించింది. వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మ, హర్షిత్ రాణా, నితీష్ కుమార్ రెడ్డి వంటి కొత్త ఆటగాళ్ళు జట్టులోకి వచ్చారు. వీళ్ళందరికీ గ్రేడ్ లభించింది. రిషబ్ పంత్ గ్రేడ్ నుండి గ్రేడ్ కి ప్రమోట్ అయ్యాడు. అంటే ఇంతకాలం అతడు బిసిసిఐ నుండి రూ.3 కోట్లు అందుకుంటే ఇకపై రూ.5 కోట్లు అందుకోనున్నాడు. ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్ తిరిగి జట్టులోకి వస్తారా లేదా అనే అనుమానాలున్నాయి.. ఈ సమయంలో ఇద్దరు ఆటగాళ్లకు బిసిసిఐ కేంద్ర కాంట్రాక్ట్లో చోటు కల్పించింది. 2023-24 కాంట్రాక్ట్ జాబితాలో ఇద్దరూ ఉన్నారు... కానీ కొన్ని కారణాల వల్ల వాళ్ల కాంట్రాక్ట్ రద్దు




అయ్యింది. బిసిసిఐ రూల్స్ ప్రకారం దేశవాళీ క్రికెట్ ఆడకపోవడమే వారి కాంట్రాక్ట్ రద్దుకు ప్రధాన కారణం. అయ్యర్ ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుతంగా రాణించాడు... ప్రస్తుతం జరుగుతున్న ఐపిఎల్లో కూడా అతని బ్యాట్ నుండి పరుగులు వచ్చాయి. అదేవిధంగా ఇషాన్ కూడా దేశవాళీ క్రికెట్లో బాగా ఆడాడు. దీంతో వారిని తిరిగి కాంట్రాక్ట్ జాబితాలో చేర్చారు.టీమిండియా సీనియర్లు రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా, విరాట్ కోహ్లీ 2024 టీ20 ప్రపంచ కప్ తర్వాత ఈ ఫార్మాట్కు వీడ్కోలు పలికారు. అయినప్పటికీ బిసిసిఐ వారిని గ్రేడ్లో ఉంచింది. అంటే ఈ ముగ్గురు ఆటగాళ్లు రాబోయే కొంతకాలం వరకు భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ ప్రణాళికలో భాగంగా ఉంటారు. ఇందుకోసం వీరికి రూ.7 కోట్ల సాలరీ ఇస్తుంది బిసిసిఐ.ఈ కొత్త కేంద్ర కాంట్రాక్ట్ అక్టోబర్ 2024 నుండి సెప్టెంబర్ 2025 వరకు ఉంటుంది. ఈకాలంలో వారివారి గ్రేడ్ ఆధారంగా బిసిసిఐ నుండి డబ్బులు లభిస్తాయి.బిసిసిఐ విడుదల చేసిన కొత్త కేంద్ర కాంట్రాక్ట్ జాబితాలో ఆటగాళ్ల లాభనష్టాల గురించి మాట్లాడితే... ఆస్ట్రేలియా పర్యటనలో అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలికిన రవిచంద్రన్ అశ్విన్ను కాంట్రాక్ట్ నుండి తొలగించారు. శార్దూల్ ఠాకూర్, ఆవేష్ ఖాన్లను కూడా జాబితా నుండి తొలగించారు, ఎందుకంటే వారు గత ఏడాదిలో టీమ్ ఇండియా తరపున ఎక్కువ మ్యాచ్లు ఆడలేదు. జితేష్ శర్మ కూడా తన స్థానాన్ని కోల్పోయాడు, దీనికి ప్రధాన కారణం సంజు శాంసన్ జట్టులో ఉండటమే. కెఎస్ భరత్ కూడా జాబితా నుండి బయటకు వెళ్లిపోయాడు. అయితే రిషభ్ పంత్కు మాత్రం ప్రమోషన్ లభించింది... అతన్ని గ్రేడ్కు మార్చారు.గ్రేడ్ లో ఎలాంటి మార్పులు లేవు... రూ.7 కోట్ల వార్షిక కాంట్రాక్ట్ గల ఈ గ్రేడ్ లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా కొనసాగుతున్నారు. ఈ కేటగిరీ అన్ని ఫార్మాట్లలో ఆడే కీలక ఆటగాళ్లకు ప్రత్యేకం.కారు ప్రమాదం నుండి పూర్తిగా కోలుకుని టీమిండియా లో చేరిన పంత్ గతంలో గ్రేడ్ లో ఉంటే ప్రస్తుతం గ్రేడ్ (రూ.5 కోట్లు) లో చేరాడు. అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయిన రవిచంద్రన్ అశ్విన్ స్థానంలో పంత్ వచ్చాడు. బిసిసిఐ నలుగురు కొత్త ఆటగాళ్లకు గ్రేడ్ కాంట్రాక్ట్స్ ఇచ్చింది... వీరిలో మన తెలుగబ్బాయి నితీష్ కుమార్ రెడ్డితో పాటు హర్షిత్ రాణా, అభిషేక్ శర్మ, వరుణ్ చక్రవర్తి ఉన్నారు.

# బంగారం కాదు, రాగి కొని పెట్టుకోండి



ఓ 50 ఏళ్ల క్రితం తులం బంగారం ధర రూ. 540 ఉండేది అంటే నమ్ముతారా. నమ్మడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజం. 1975లో భారతదేశంలో తులంగా బంగారం కేవలం రూ. 540కి లభించింది. మరి ఇప్పుడు తులం ఏకంగా లక్షకు చేరింది. దీంతో ఆ సమయంలో బంగారం కొనుగోలు చేసి ఉండింటే ఈరోజు ఎంత బిందాస్గా ఉండేవాళ్లమన్న ఆలోచన రావడం సర్వసాధారణం. అయితే ఇప్పుడు ఎంతో కొంత బంగారం కొనుగోలు చేసి పెట్టుకుందామన్న ఆ ఆలోచన చేయాలంటేనే భయపడే పరిస్థితి ఉంది. ఇన్వెస్టర్లు సైతం బంగారం జోలికి వెళ్లాలంటేనే భయపడుతున్నారు. అయితే రాగి భవిష్యత్తులో బంగారంగా మారనుందని విశ్లేషకులు చెబు తున్నారు. రాగి ఏంటి, బంగారంలా మారడం ఏంటని ఆలో చిస్తున్నారా.? అయితే ఈ స్టోరీలోకి వెళ్లాల్సిందే. భవిష్యత్తులో రాగి బంగారంగా మారనుందని చెప్పింది మరెవరో కాదు మల్టీ నేషనల్ మైనింగ్ సంస్థ వేదాంతా గ్రూప్ చైర్మన్ అనిల్ అగర్వాల్. ఈయన రాగిని నెక్ట్స్ గోల్డ్గా అభివర్ణించారు. భవిష్యత్తులో క్లీన్ ఎనర్జీ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన రంగాలలో రాగి ప్రాముఖ్యత భారీగా పెరగనుందని ఆయన అన్నారు.

ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక శక్తి మౌలిక సదుపాయాలు, ఏఐ, రక్షణ పరికరాలలో కాపర్కు పెరుగుతున్న డిమాండ్ను ఆయన ప్రస్తావించారు. కెనడాలోని బారిక్ గోల్డ్ సంస్థ తన పేరులో గోల్డ్ పదాన్ని తొలగించి కేవలం 'బారిక్'గా మార్చడం గ్లోబల్ స్థాయిలో కాపర్ గనులపై పెరగనున్న ప్రాధాన్యతకు సంకేతంగా ఆయన చెప్పుకొచ్చారు. భారతీయులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అగర్వాల్ ఈ సంద ర్భంగా సూచించారు. రాగిపై దృష్టిపెట్టాలని పిలుపునిచ్చారు. వర్ధమాన పారిశ్రామికవేత్తలు, యువ పెట్టుబడిదారులు ఆశాజనకమైన, భవిష్యత్తు ఉన్న లోహాలపై దృష్టి సారించి ఈ అవకాశాన్ని స్వాధీనం చేసుకోవాలన్నారు. ఇక రాగి వంటి ముఖ్యమైన ఖనిజాలను ప్రోత్సహించేందుకు జాతీయ మిషన్ను ప్రారంభించాలని కూడా ఆయన సూచించారు.

ప్రస్తుతం కాపర్ వినియోగం భారీగా పెరుగుతోందని అగర్వాల్ తెలిపారు. దీనికి అనుగుణంగా ప్రపంచవ్యాప్తంగా కాపర్ గను లను పునరుద్ధరించాలని అన్నారు. రాగికి పెరుగుతున్న డిమాం డ్ను తీర్చేందుకు ఈ చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

# జస్ట్ రూ.50 వేలు చెల్లించి టొయోటా ఫార్చ్యూనర్ కారు

ఇంజిన్తో వస్తుంది. అంతేకాకుండా 166 పవర్, 245 గరిష్ట టార్క్ను ఉత్పత్తి చేస్తుంది. విశాలమైన 7 సీట్లు కలిగిన ఈ కారు కొనాలని చాలా మంది కలలు కంటారు. అందుకే టొయోటా చక్కటి ఈఎంఐ ప్లాన్ తో వినియోగదారుల ముందుకొచ్చింది. టొయోటా ఫార్చ్యూనర్ బెస్ట్ ఫీచర్స్ కలిగిన చాలా మంది దీని ధర చూసి కొనేందుకు ముందుకు వచ్చే వారు కాదు. అందుకే టొయోటా సరసమైన ఆర్థిక ప్రణాళికతో వినియోగదారుల ముందుకొచ్చింది. టొయోటా ఫార్చ్యూనర్ ఆన్ రోడ్ ధర దాదాపు రూ.39.32 లక్షలు.అయితే కేవలం రూ.50,000 ముందస్తుగా చెల్లించి ఈ కారు ఇంటికి తీసుకెళ్ల వచ్చు. మిగిలిన రూ.38.82 లక్షలకు కారు లోన్ తీసుకోవచ్చు. మీరు 10 సంవత్సరాల వరకు లోన్ పెట్టుకుంటే నెలవారీ రూ.47,000 నుండి రూ.49,000



వరకు ఉంటుంది. వడ్డీ రేటును బట్టి ఇది సాధారణంగా 9 % నుండి 10 % వరకు మారుతుంది. లాంగ్ టర్మ్ పెట్టుకోవడం వల్ల బడ్జెట్ సమస్యలు రాకుండా ఉంటాయి. ఫార్చ్యూనర్ డ్రైవింగ్ లగ్జరీని ఆస్వాదించడానికి అవకాశం కలుగుతుంది. అయితే లోన్ ఇచ్చే సంస్థల మధ్య నిబంధనలు, షరతులు, వడ్డీ రేట్లు మారవచ్చు. లోన్ను త్వరగా తిరిగి చెల్లించాలనుకునే వారికి 7 సంవత్సరాల (84 నెలలు) వ్యవధి కూడా అందుబాటులో ఉంది. ఇలా చేస్తే నెలకు దాదాపు రూ.62,458 పడుతుంది. మీరు ప్రతి నెలా మంచి ఆదాయం సంపాదిస్తుంటే ఈఎంఐ విధానం సెలక్ట్ చేసుకోవడం బెటర్. ఇది మీకు లాంగ్ టర్మ్ లో వడ్డీ భారాన్ని తగ్గిస్తుంది. ఫార్చ్యూనర్ కేవలం స్టైల్ గురించి మాత్రమే కాదు. ఇది క్రూయిజ్ కంట్రోల్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, పవర్ అడ్జస్టబుల్ మల్టీ ఫంక్షన్ స్టీరింగ్ వీల్ వంటి అధునాతన ఫీచర్లను కలిగి ఉంది. వివిధ రంగుల్లో లభిస్తుంది.

# చమురు దిగుమతులు జూమ్..




**న్యూఢిల్లీ:** మన దేశ చమురు దిగుమతులు ఏటికేటికి పెరిగి పోతున్నాయి. గత ఆర్థిక సంవత్సరం (2024-25) భారత్.. విదేశాల నుంచి 24.24 కోట్ల టన్నుల ముడి చమురు దిగుమతి చేసుకుంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం (2023-24)తో పోలిస్తే ఇది 4.2 శాతం ఎక్కువ. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మన మొత్తం చమురు అవసరాల్లో 89.1 శాతం దిగుమతుల ద్వారానే భర్తీ అయింది. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఇది అర శాతం ఎక్కువ. ఇదే సమయంలో దేశీయ చమురు ఉత్పత్తి మాత్రం 2.94 కోట్ల టన్నుల నుంచి 2.87 కోట్ల టన్నులకు పడిపోయింది.పెరిగిన భారం: 2024-25 ఆర్థిక సంవత్సరంలో చమురు, పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి బిల్లు 15,630 కోట్ల డాలర్ల నుంచి 16,100 కోట్ల డాలర్లకు (సుమారు రూ.13.76 లక్షల కోట్లు) చేరింది. ఇదే సమయంలో గ్యాస్ దిగుమతులూ 15.4 శాతం పెరిగి 3,669.9 కోట్ల ప్రామాణిక ఘనపు మీటర్ల (ఎంఎంఎస్సీఎం)కు చేరాయి. కాగా దేశీయ గ్యాస్ ఉత్పత్తి 3,611.3 ఎంఎంఎస్సీఎంకు పడిపోయింది. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఇది 0.9 శాతం తక్కువ.ఇంధన స్టోరేజీలోకి రూ.4.79 లక్షల కోట్ల పెట్టుబడులు: మన దేశ ఇంధన స్టోరేజీ రంగం 2032 నాటికి భారీగా పెట్టుబడులను ఆకర్షించనుంది. ఇది ఎంత లేదన్నా రూ.4.79 లక్షల కోట్ల వరకు ఉంటుందని ఇండియా ఎనర్జీ స్టోరేజీ అలయెన్స్ (ఐఈఎసఏ) అంచనా. 2026-32 మధ్య కాలంలో ఈ రంగం ఐదింతలు పెరగనుంది. టెక్నాలజీ నవకల్పనలతో గత రెండున్నర సంవత్సరాల్లో నెలకు ఒక మెగావాట్ ఇంధన స్టోరేజీ ఖర్చులు రూ.10 లక్షల నుంచి ఐఈఎసఏ తెలిపింది.

# ఈ వారం నిలదొక్కుకుంటేనే




దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం మిశ్రమంగా కదలాడే అవకాశాలు న్నాయి. డొనాల్డ్ ట్రంప్ టారిఫ్సకు విరామం ప్రకటించటంతో గత వారం దుమ్ము రేపిన మార్కెట్లు ఈ వారం పుంజుకుంటే నిలదొక్కుకున్నట్టే. ఇక ప్రపంచ మార్కెట్లతో సంబంధం లేకుండా దేశీయ మార్కెట్లు స్థిరంగా కొనసాగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఐటీ, ఇన్ఫ్రా, మెటల్స్, ఆటోమొబైల్ యాన్సిలరీ రంగాల షేర్లు బలహీనంగా ఉన్నా బ్యాంకింగ్, ఫైనాన్స్, ఏవియేషన్, షిప్ బిల్డింగ్, టెలికాం రంగ షేర్లు బుల్లిషగా ఉన్నాయి. నిఫ్టీ 23,850 ఎగువన నిలదొక్కుకోవటం కీలకం. అంతర్జాతీయ పరిణామాలు, ట్రంప్ వ్యాఖ్యలపై అప్రమత్తంగా ఉండటం మంచిది.స్టాక్ రికమండేషన్స్ఎన్టీపీసీ గ్రీన్: గత డిసెంబరు నుంచి డౌన్ట్రెండ్లో పయనిస్తున్న ఈ షేరు ప్రస్తుతం ఐపీఓ స్థాయి వద్ద కదలాడుతోంది. మంచి బేస్ ఏర్పడింది. మూమెంటమ్, డెలివరీ వాల్యూమ్ క్రమంగా పెరుగుతోంది. గత గురువారం రూ.108 వద్ద ముగిసిన ఈ కౌంటర్లో మదుపరులు రూ.100/105 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.135/145 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.95 స్థాయిని స్టాప్లాసగా పెట్టుకోవాలి.

## స్టాక్ మార్కెట్లో వరుసగా ఐదో రోజూ లాభాలే లాభాలు



వారం ఆరంభంలోనూ భారత స్టాక్ మార్కెట్లలో బుల్ ర్యాలీ కొనసాగింది. దీంతో వరుసగా ఐదు సెషన్లలో భారత మార్కెట్ సూచీలు లాభాలతో ముగిసి నట్లైంది. బీఎస్ఈ సెన్సెక్స్ 855.30 పాయి ంట్లు లేదా 1.09 శాతం పెరిగి 79,4 08.50 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ కూడా 273.90 పాయింట్లు లేదా 1.15 శాతం పెరిగి 24,125.55 వద్ద ముగిసింది. బ్యాంక్ నిఫ్టీ ఇవాల్టి సెషన్లో కూడా భారీగా పెరిగింది. 1,014.30 పాయింట్లు లేదా 1.87 శాతం పెరిగి 55,304.50 దగ్గర స్థిరపడింది.మరోవైపు నిఫ్టీ మిడ్ క్యాప్ 100, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 వరుసగా 2.50 శాతం, 2.21 శాతం లాభాలతో ముగిశాయి.బీఎస్ఈ సెన్సెక్స్ వరుసగా ఐదు ట్రేడింగ్ సెషన్లలో 7.5 శాతం లేదా 5,562 పాయింట్లు లాభపడగా ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 ఇండెక్స్ 7.7 శాతం లేదా 1,726 పాయింట్లు పెరగడం విశేషం. బ్యాంకింగ్ రంగ షేర్లు, ఐటీ, ఆటో రంగాల్లో భారీ కొనుగోళ్లతో బెంచ్ మార్క్ ఇండియన్ ఈక్విటీ సూచీలు బుల్ ర్యాలీని కనబరిచాయి. టెక్ మహీంద్రా, ఇండస్ఇండ్ బ్యాంక్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు 4.91 శాతం వరకు లాభపడ్డాయి. ఇక, సెన్సెక్స్లోని 30 షేర్లలో 23 షేర్లు ఇవాళ లాభాల్లో ముగియడం మరో విశేషం.మొత్తంగా ఇవాళ (సోమవారం) 91 స్టాక్లు 52 వారాల గరిష్ట స్థాయిని తాకాయి.బజాజ్ ఫిన్సర్వ్, బజాజ్ ఫైనాన్స్, భారతీ లాభాల్లో ముగిశాయి.

## సన్ రైజర్స్ హైదరాబాద్ ఆ కుర్చీని మడత పెట్టి



దేశంలో ఇప్పుడు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సందడి నడుస్తోంది. మొత్తం 200 మంది అంతర్జాతీయ, జాతీయ క్రికెటర్లు భారత్ లోని వివిధ నగరాల్లో ఐపీఎల్ మ్యాచ్ ల కోసం బస చేశారు. మరోవైపు వీరంతా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ అభిమానులను అలరిస్తున్నారు.సినిమాలు.. క్రీడలు చాలా దగ్గరి సంబంధం ఉన్నవి అనే సంగతి తెలిసిందే. గత కొన్ని సీజన్ల నుంచి ఈ బంధం బహిరంగంగా కనిపిస్తోంది. ఉదాహరణకు పాన్ ఇండియా సినిమాగా రికార్డు బద్దలు కొట్టిన పుష్ప-1లోని తగ్గేదేలే మేనరిజంను ఆస్ట్రేలియా బ్యాట్స్ మన్ డేవిడ్ వార్నర్ చాలాసార్లు మైదానంలో చేసి చూపాడు.తాజాగా సన్ రైజర్స్ జట్టులోని గత ఏడాది వచ్చిన తెలుగు సినిమా 'గుంటూరు కారం'లోని బాగా పాపులర్ అయిన పాట 'ఆ కుర్చీని మడతపెట్టి' పాటకు స్టెప్పు లేశారు.హైదరాబాద్ లోనే అనుకుంటా.. ఎక్కడ జరిగిందో కానీ.. ఓ కార్యక్రమంలో సన్ రైజర్స్ హైదరాబాద్ క్రికెటర్లు ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్, తెలుగు ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.అక్కడ భారీ తెర మీద గుంటూరు కారంలోని ఆ కుర్చీని మడతపెట్టి సాంగ్ ప్లే అవుతుండగా ఇషాన్ కిషన్, నితీశ్ రెడ్డి స్టెప్పులేశారు. క్లాసెన్, హెడ్ దానిని ఎంజాయ్ చేశారు. ఇప్పుడీ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.


కాగా, త్రివిక్రమ్ దర్శకత్వంలో 2024లో వచ్చిన గుంటూరు కారం సినిమాలో సూపర్ స్టార్ మహేశ్ బాబు హీరోగా నటించారు. మహేశ్ అందానికి తోడు కథ, కథనం, స్క్రీన్ ప్లే అన్నీ బాగున్నా.. టైమ్ మాత్రం బాగోలేక ఈ సినిమా ఫెయిల్యూర్ జాబితాలో చేరింది. అయితే, అప్పటి సినిమాల ప్రభావంతోనే ఇలా జరిగిందని కొందరు జస్టిఫికేషన్ ఇస్తుంటారు. టీవీ, ఓటీటీలో గుంటూరు కారం చూసినవారిలో చాలామంది ఆ సినిమాను ఫ్లాప్ అని అంటే ఒప్పుకోరు.. మరీ ముఖ్యంగా క్లయిమాక్స్ కు ముందుగా రాజమండ్రి రాగమంజరి అంటూ సాగుతూ 'ఆ కుర్చీని మడత పెట్టి' సాంగ్

## పంజాబ్ ఆటగాడికి లిప్ లాక్ ఇచ్చిన ప్రీతి జింటా




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, దాని వల్ల కొన్ని అనర్థాలు కూడా ఉన్నాయి. ఏమాత్రం సంబంధం లేని వ్యక్తులను కలుసుకున్నట్టు ద్వారా చిత్రీకరిస్తున్నారు. క్రికెటర్ షమీ, టెన్నిస్ స్టార్ సానియా మీర్జాకు ద్వారా పెళ్లి చేశారు. అలాగే హీరో ప్రభాస్, హీరోయిన్ అనుష్కలకు పెళ్లి చేసి, పిల్లల్ని కూడా కన్నట్టుగా ద్వారా చూపించారు. చాలామంది సెలబ్రిటీలు బాధితులుగా మారుతున్నారు. తాజాగా ఈ లిస్ట్లో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింటా కూడా చేరారు.తాజాగా సోషల్ మీడియాలో ప్రీతి జింటాకు సంబంధించిన వీడియో వైరల్గా మారింది. ఈ వీడియోలో ప్రీతి జింటా పంజాబ్ కెప్టెన్ అయ్యార్కు లిప్ లాక్ ఇచ్చినట్టుగా చిత్రీకరించారు. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట సంచలనంగా మారింది. ఈ వీడియోపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఇలాంటి వీడియోలు క్రియేట్ చేయడానికి సిగ్గుడాలంటూ నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెళ్లై, ఇద్దరు పిల్లలున్న మహిళను ఇలా చిత్రీకరిస్తారా అంటూ వారు ఫైర్ అవుతున్నారు. సెలబ్రిటీల పరిస్థితే ఇలా ఉంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని మహిళలు ప్రశ్నిస్తున్నారు.ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఇక ప్రీతి జింటా విషయానికి వస్తే.. ప్రీతి జింటా సైతం పంజాబ్ కింగ్స్ మ్యాచ్ల్లో సందడి చేస్తుంటారు. పంజాబ్ కింగ్స్ జట్టుకు ప్రీతి జింటా సహ యజమానిగా కొనసాగుతున్నారు.ప్రీతి జింటా జట్టు మ్యాచ్లలో తరచుగా కనిపిస్తూ, జట్టును ఉత్సాహపరుస్తూ ఉంటారు..ఈ ఏడాది జరుగుతున్న ఐపీఎల్లో పంజాబ్ కింగ్స్ జట్టు అదరగొడుతుంది.ప్రీతి జింటా వ్యక్తిగత విషయానికి వస్తే.. ఆమె 2016లో అమెరికన్ వ్యాపారవేత్త జీన్ గుడ్ఎనఫ్ను వివాహం చేసుకున్నారు. దంపతులకు 2021లో సరోగసీ ద్వారా కవల పిల్లలు జన్మించారు. వీరికి ఒక బాబు (జై) , ఒక పాప (జియా) ఉన్నారు.ప్రస్తుతం ఆమె తన కుటుంబంతో లాస్ ఏంజెలెస్లో నివసిస్తున్నారు.

## ఉప్పల్ స్టేడియంలో భారత మాజీ కెప్టెన్ కు హెచ్సీఏ షాక్



భారత మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్ కు ఘోర అవమానం జరిగింది. హైదరాబాద్ ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలోని నార్త్ స్టాండ్ నుండి ఆయన పేరును తొలగించాలని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అంబుడ్స్మన్ జస్టిస్ ఈశ్వరయ్య హెచ్సీఏను ఆదేశించారు.అయితే, ఈ ఉత్తర్వులపై స్టే విధించాలని కోరుతూ భారత మాజీ కెప్టెన్ అజారుద్దీన్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించాలని యోచిస్తున్నాడు. సభ్య విభాగాలలో ఒకటైన లార్డ్స్ క్రికెట్ క్లబ్ దాఖలు చేసిన పిటిషన్ ఆధారంగా జస్టిస్ (రిటైర్డ్) ఈశ్వరయ్య ఈ నిర్ణయం తీసుకున్నారు. అజారుద్దీన్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం ద్వారా అప్పటి అధ్యక్షుడిగా తన పదవిని దుర్వినియోగం చేశాడని ఆరోపించడంతో పాటు ఇందులో విరుద్ధమైన ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. 99 టెస్టులు, 334 వన్డేలు ఆడిన మహ్మద్ అజారుద్దీన్ 2019 డిసెంబర్లో మాజీ హెచ్సీఏ అధ్యక్షుడిగా అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కూర్చుని నార్త్ స్టాండ్కు తన పేరు పెట్టాలనే తీర్మానాన్ని ఆమోదించారు. అయితే, ఒక అధ్యక్ష స్థానంలో ఉండి స్టేడియంలోని ఒక స్టాండ్ కు తన పేరును పెట్టాలనే నిర్ణయాలు తీసుకుని నిబంధనలను ఉల్లంఘించారని పిటిషన్లో ఆరోపించారు. విచారణ తర్వాత ఈ నిర్ణయం చెల్లదనీ, ఇందులో వ్యక్తిగత, విరుద్ధమైన ప్రయోజ నాలున్నాయని పేర్కొంటూ జస్టిస్ ఈశ్వరయ్య తీర్పును ఇచ్చారు.నిబంధనల ప్రకారం ఏదైనా ప్రతిపాదనను సాధారణ సమావేశం ఆమోదించాలి. 'ఈ ఉత్తర్వుపై స్టే విధించాలని నేను ఖచ్చి తంగా చట్టపరమైన సహాయం తీసుకుని హైకోర్టులో అప్పీల్ చేస్తాను' అని అజారుద్దీన్ తెలి పారు. ఒక భారత కెప్టెన్ పేరును తొలగించమని అడగడం సిగ్గుచేటు అంటూచేశారు.

## ఒక్క రోజులోనే భారీగా పెరిగిన బంగారం



ప్రపంచ ఆర్థిక అస్థిరత కారణంగా భారతదేశంలో బంగారం ధర భారీగా పెరుగు తోంది. ముఖ్యంగా అక్షయ తృతీయ దగ్గరప డుతోంది. ఈ సమయంలో కనీసం గ్రాము బంగారం అయినా కొనాలని చాలా మంది భారతీయులు అనుకుంటూ ఉంటారు. కానీ, వారి ఆశలకు బంగారం ధర కల్లెం వేస్తోంది. రోజు రోజుకీ ధర ఆకాశాన్ని అంటుంది. తాజాగా ఒక్క రోజులోనే భారీగా పెరిగింది. మరి, ఇప్పుడు ధర ఎంత పెరిగింది..? ఎంతకు చేరుకునే అవకాశం ఉంది అనే విషయాలు తెలుసుకుందాం..ఇప్పటికే బంగారం ధర రూ.లక్షకు చేరువలో ఉంది. మరి కొద్దిరోజుల్లో అది రూ.1.25 లక్షల దాకా కూడా వెళ్లే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే సామాన్యుల బంగారం కొనాలనే కోరిక ఎప్పటికీ కోరికగానే మిగిలిపోతుంది.గత ఐదు సంవత్సరాల్లో, బంగారం ధర 110% కంటే ఎక్కువ పెరిగింది. ఇది ఏప్రిల్ 2020లో 10 గ్రాములకు రూ.44,906గా ఉండగా, ఏప్రిల్ 2025లో రూ.95,239కి చేరుకుంది. వాణిజ్య వివాదాలు,అమెరికా మాంద్యం ముప్పు వంటి అనేక ప్రపంచ ఆర్థిక కారకాల వల్ల ఈ ధర పెరుగుదలకు కారణమని నిపుణులు చెబుతున్నారు.అంతర్జాతీయ బంగారం ధర ఔన్స్కు 3,700కి చేరుకుంటుందని, వాణిజ్య ఉద్రిక్తతలు మరింత పెరిగితే4,500కి చేరుకుంటుందని గోల్డ్మన్ సాచ్స్ అంచనా వేసింది.

# సన్నీ డియోల్ అసలు స్టామినా బయటకు..



సన్నీ డియోల్ ప్రస్తుతం జాట్ సినిమాతో బాక్సాఫీసు వద్ద స్ట్రగుల్ అవుతున్నాడు. ఆయన తెలుగు డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో తీసిన జాట్ మూవీ థియేటర్లలో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుంది. అయితే ఇది నెమ్మదిగా పుంజుకోవడం విశేషం.ఇప్పుడు ఏ సినిమా అయినా మొదటి వారానికే క్లోజ్ అవుతుంది. కానీ రెండో వారం కూడా నిలబడిందంటే అది హిట్ గ్యారంటీ. ఈ నేపథ్యంలో సక్సెస్ దిశగా వెళుతుందని చెప్పొచ్చు. ఇక తాజాగా కలెక్షన్లు బయటకు వచ్చాయి. చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. 11 రోజుల్లో ఈ చిత్రం వంద కోట్లు దాటినట్టుగా వెల్లడించింది. 102.13 కోట్లు వసూలు చేసినట్టుగా వెల్లడించింది.మాస్ కమర్షియల్ మూవీ సింగిల్ స్క్రీన్స్ లో విజయవంతంగా రన్ అవుతుందని, మాస్ ఆడియెన్స్ సెలబ్రేట్ చేస్తున్నట్టుగా వెల్లడించారు. అయితే ట్రేడ్ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్ ప్రకారం ఈ మూవీ సుమారు ఎనభై కోట్లు రాబట్టిందని అంటున్నారు. మాస్ యాక్షన్ కమర్షియల్ మూవీగా తెరకెక్కింది గోపీచంద్ తన మార్క్ భారీ యాక్షన్ సీన్లతో సినిమాని డిజైన్ చేశారు. సన్నీ డియోల్ ని మరో బాలకృష్ణలా చూపించారు.అయితే కథ పరంగా ఇది రెగ్యూలర్ కమర్షియల్ ఫార్మాట్‌లో ఉండటం గమనార్హం. ఇదే సినిమాకి మైనస్. కొత్త పాయింట్ ఉండి ఉంటే సినిమా వేరే లెవల్‌లో ఉండేది. మాస్, యాక్షన్ మూవీస్‌ని ఇష్టపడేవారు ఈ చిత్రాన్ని ఆదరిస్తున్నారు. ప్రారంభంలో కాస్త డల్‌గానే ప్రదర్శించబడింది. కానీ తర్వాత నెమ్మదిగా పుంజుకుంది. రెండో వారంలో మంచి కలెక్షన్లు రావడంతో ఇది వంద కోట్ల వరకు వెళ్లిందని చెప్పొచ్చు. అయితే ఇప్పుడు ఈ మూవీకి అక్షయ్ కుమార్ వల్ల దెబ్బ పడే ఛాన్స్ ఉంది. దానికి పాజిటివ్ టాక్ రావడంతో ఈ మూవీపై ప్రభావం పడుతుంది. మూడో వారంలో నిలబడేదాన్ని బట్టి ఈ మూవీ విజయం ఆధారపడి ఉంది. చిత్రంలో సన్నీ డియోల్ హీరోగా నటించగా, రెజీనా హీరోయిన్ గా చేసింది.

### నితిన్
### 'తమ్ముడు' రిలీజ్ డేట్, తెలివిగా ప్లాన్ చేశారుగా.. విశ్వంభర కంటే ముందుగానే..





యంగ్ హీరో నితిన్ కి ఇటీవల రాబిన్ హుడ్ చిత్రం తో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. నితిన్ ఆశలు పెట్టుకున్నంతగా ఈ చిత్రం ఆడలేదు. వాస్తవానికి రాబిన్ హుడ్ బ్యాడ్ మూవీ ఏమీ కాదు. కానీ వర్కౌట్ కాలేదు అంతే. ఇప్పుడు నితిన్ ఫోకస్ తన నెక్స్ట్ మూవీ తమ్ముడుపై మళ్లింది. వకీల్ సాబ్ తర్వాత వేణు శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ఇదే. దీనితో నితిన్ తమ్ముడు చిత్రంపై భారీగా ఆశలు పెట్టుకున్నారు. రాబిన్ హుడ్ ప్రచార కార్యక్రమాల సమయంలో తమ్ముడు చిత్రం గురించి నితిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ్ముడు మూవీ రేంజ్ వేరు అని నెక్స్ట్ లెవల్ లో ఉంటుంది అని తెలిపాడు. రాబిన్ హుడ్ చిత్రంతో నితిన్ మార్కెట్ కి చాలా డ్యామేజ్ జరిగింది. ఈ డ్యామేజ్ ని సరిచేసుకోవాలంటే అర్జెంట్ గా హిట్ కావాలి. అందుకే తమ్ముడు చిత్రాన్ని వీలైనంత త్వరగా దించాలని నితిన్ భావిస్తున్నాడు. మరోవైపు నిర్మాత దిల్ రాజు కూడా సరైన టైం కోసం ఎదురుచూస్తున్నారు.తాజాగా తమ్ముడు చిత్రానికి రిలీజ్ డేట్ దొరికినట్లు వార్తలు వస్తున్నాయి. జూలై 4న ఈ చిత్రాన్ని రిలీజ్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. అయితే చిత్ర యూనిట్ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. కానీ ఇదే డేట్ కంఫర్మ్ అని త్వరలో అనౌన్స్ మెంట్ ఉంటుందని అంటున్నారు. జూలై 4 మంచి రిలీజ్ డేట్, తమ్ముడు చిత్ర యూనిట్ అంటున్నారు.

# కోడి పందేలు చూసి.. పొలాల్లో ఫస్ట్ నైట్ సీన్ పెట్టాం..
# డైరెక్టర్ సంపత్‌నంది షాకింగ్ కామెంట్స్

ఓదెల సినిమా కథ విషయానికి వస్తే.. ఓదెల అనే గ్రామంలో నర హత్యలు జరుగుతుంటాయి. ఈక్రమంలో తిరుపతి (వశిష్ట)ని రాధా (హెబ్బా పటేల్) చంపేస్తుంది. ఆ తర్వాత కొన్నాళ్లకు ప్రేతాత్మగా మారిన తిరుపతి గ్రామానికి వస్తాడు. కొత్తగా పెళ్లైన నవ వధువులను అతను టార్గెట్ చేస్తాడు. ఇలా ఇద్దరు ముగ్గురిని చంపిన తర్వాత గ్రామస్థులు రాధ దగ్గరికి వెళ్లగా ఆమె.. తన సోదరి, నాగసాధువు అయిన భైరవి (తమన్నా భాటియా) ఈ అతీత శక్తితో పోరాడగలదని చెప్తుంది. తిరుపతి ఆత్మను అంతం చేసే లక్ష్యంతో ఓదెల గ్రామంలో భైరవి అడుగుపెడుతుంది. ఇక తిరుపతి నుంచి ఊరి ప్రజల్ని భైరవి ఏవిధంగా రక్షించింది. ఎలా ఎదుర్కొంది అన్నదే సినిమా కథ. ఓదెల-2 చిత్రం ఇటీవల విడుదల కాగా.. సినిమాకు సంబంధించి సక్సెస్ మీట్‌ను రీసెంట్‌గా హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంపత్ నందికి ఓ వ్యక్తి నుంచి ఇంట్రెస్టింగ్ ప్రశ్న ఎదురైంది. ఓదెల గ్రామంలో పెళ్లైన నవ దంపతులకు మొదటి రాత్రిని పంట పొలాల్లో పెడుతుంటారు.. అది మీ రియల్ ఎక్స్‌పీరియన్స్ నుంచి వచ్చిన ఆలోచన అని అడిగారు.. ఈ ప్రశ్నతో అవాక్కైన సంపతి నంది.. అలాంటిది ఏమీ లేదని సమాధానమిచ్చాడు. తనకు అలాంటి అనుభవాలు ఏమీ లేవని నవ్వుతూ, సిగ్గుపడుతూ సమాధానం ఇచ్చారు. పండల సమయంలో ముఖ్యంగా



సంక్రాంతి కోడి పందేలు పొలాల్లో నిర్వహిస్తారు కాదా.. అలానే ఒక్కోచోట ఒక్కో ఆచారం అన్నట్లు ఆ ఆలోచనలో అక్కడ పెట్టినట్లు సంపత్ చెప్పుకొచ్చాడు. వారికి మొక్కజొన్న పొలాల్లో మంచెలు ఉండేవని, అక్కడే పైకి ఎక్కి కూర్చోని తినడం, పడుకోవడం వంటికి చేసేవారని అలా డిఫరెంట్ థాట్‌తో చేసిన సీన్లు అవి అని సంపత్ నంది తెలిపారు. అయితే.. అసలు ఇలాంటి ప్రశ్న అడుగుతారని కూడా గెస్ చేయని సంపత్ నంది.. కాస్త షాక్‌కి గురయ్యాడు.

### రామ్
### చరణ్ తో సూపర్ హిట్ కొట్టిన డైరెక్టర్ ఏంటి ఇలా అయిపోయాడు



చాలా మంది కొత్త డైరెక్టర్స్ కు పెద్ద హీరోలతో ఒక్క సినిమా అయినా తీయాలని కలలు కంటూ ఉంటారు. ఇండస్ట్రీలోకి వచ్చినప్పటి నుంచి పాన్ ఇండియా స్టార్స్ తో ఒక్క అవకాశం వచ్చినా చాలు.. టాలెంట్ నిరూపించుకోవడానికి అని ఉవ్విళ్లూరుతుంటారు. చేతిలో సాలిడ్ స్క్రిప్ట్ ఉన్నా పెద్ద పెద్ద హీరోల దగ్గరికి వెళ్లాలంటే చాలా మందికి ఆ స్టోరీ వినిపించాల్సి ఉంటుంది. అందిరినీ సంతృప్తి పరిస్తేనే బడా హీరోల దగ్గరకు వెళ్తారు.అలా ఏకంగా మెగా పవర్ స్టార్.. ఇప్పటి గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తో సినిమా తీసి సూపర్ హిట్ కొట్టిన డైరెక్టర్.. ఇప్పుడెలా ఉంటారని మీరు అనుకుంటున్నారు. పాన్ ఇండియా రేంజ్ లో ఉంటాడని మీరు అనుకుంటారు. కానీ ఇప్పుడు ఆ డైరెక్టర్ ఎలా అయిపోయాడో తెలుసా? అసలు చేతిలో సినిమాలు లేని పరిస్థితి.. నమ్మి సినిమా సినిమా చేతిలో పెట్టే నిర్మాత కరువై పోయాడు. మరి ఇంతకీ ఎవరా డైరెక్టర్?సంపత్ నంది.. ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండా టాలెంట్ ను నమ్ముకుని ఇండస్ట్రీలోకి వచ్చిన కొద్ది మంది డైరెక్టర్స్ లో ఒకరు. ఆయన తొలి సినిమా ఏమైంది ఈవేళ. ఈ మూవీ 2010లో రిలీజై మంచి యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా

### త్రిషకు
### లిప్ లాక్ ఇవ్వనని తేల్చి చెప్పిన స్టార్ హీరో

హీరోయిన్ త్రిష్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 20 ఏళ్లుగా హీరోయిన్‌గా నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో త్రిష నటించింది. ముఖ్యంగా తెలుగులో టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. మహేష్ బాబు, ప్రభాస్, చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ వంటి టాప్ హీరోల సరసన నటించి తన పాపులారిటీని మరింత పెంచుకుంది. యంగ్ హీరోయిన్స్ ఎంట్రీ ఇవ్వడంతో త్రిష హవా తగ్గిపోంయింది.అయితే త్రిష ఇటీవలే మళ్లీ వరుస సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా మారింది. పొన్నియర్ సెల్వం రెండు పార్ట్‌ల్లో అలరించిన త్రిష, తమిళ స్టార్ హీరో విజయ్ , లోకేష్ కనకరాజ్ కాంబినేషన్‌లో తెరకెక్కిన లియో సినిమాలో హీరోయిన్‌గా నటించింది. లియో సినిమా సక్సెస్ తో త్రిష డిమాండ్ పెరిగిపోయింది. ప్రస్తుతం చేతి నిండా సినిమాలతో బిజీ బిజీ అయిపోయింది బ్యూటీ. సౌత్ స్టార్ హీరోలుగా వెలుగు వెలుగుతున్న చిరంజీవి, విజయ్, అజిత్, అయిపోయింది .



# నా గురించి తప్పుడు ప్రచారం చేస్తే
## చట్టపరమైన చర్యలు తీసుకుంటా..

ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్ ధామ్ సమీపంలో తన పేరున ఆలయం నిర్మించినట్లు ఆరోపిస్తూ నటి ఉర్వశి రౌతేలా వీడియో ఒకటి ఆన్‌లైన్‌లో వైరల్ అయిన తర్వాత, ఆమె సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్లు, మత పెద్దలు కూడా నటిపై తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని, మత విశ్వాసాలని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు.ఉర్వశి టీమ్ నుండి వివరణ, ప్రకటన ఈ విషయంపై తన మౌనాన్ని భగ్నం చేస్తూ, ఉర్వశి శనివారం తన బృందం ద్వారా ఖండనను జారీ చేసింది. నటి తన పేరు మీద ఆలయం నిర్మించినట్లు ఎప్పుడూ చెప్పుకోలేదని అధికారిక ప్రకటన నొక్కి చెప్పింది. బదులుగా, ఆమె "ఉత్తరాఖండ్‌లో నా పేరుతో ఒక ఆలయం ఉంది" అని మాత్రమే చెప్పింది. "ఉర్వశి" అనే పేరు చారిత్రక, పౌరాణిక వ్యక్తికి సంబంధించినదే కానీ తనకు కాదని చెప్పింది."ఇది ఉర్వశి రౌతేలా ఆలయం కాదు, నా పేరుతో ఉన్న ఆలయం" అని ఆమె పేర్కొంది. ప్రజలు 'ఉర్వశి' అనే పేరు, 'ఆలయం' అనే పదాన్ని విని, నటి తనను పూజించడం గురించి మాట్లాడుతున్నట్లు భావించారు" అని ప్రకటన స్పష్టం చేసింది. నెటిజన్లు, మీడియా సంస్థలు తన వ్యాఖ్యలను పూర్తిగా అర్థం చేసుకోకుండా తొందరపాటుతో తీర్మానాలకు వచ్చాయని నటి విమర్శించింది.ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ఉర్వశిని "దమ్దమి



మాయి" అని పిలిచేవారని, ఈ ప్రస్తావన కూడా అనవసరమైన దృష్టిని, తప్పుడు అర్థాలను ఆకర్షించిందని ప్రకటనలో తెలిపారు. దీనిని ధృవీకరించే ప్రచురిత కథనం ఉందని ఆమె బృందం తెలిపింది. తప్పుదారి పట్టించే లేదా అవమానకరమైన కంటెంట్‌ను వ్యాప్తి చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.ఆలయ అధికారుల స్పందన ఈ వివాదం మధ్య, బద్రీనాథ్ ధామ్‌కు చెందిన ఒక పూజారి ఈ గందరగోళాన్ని తొలగించడానికి ముందుకు వచ్చారు. ఉర్వశి చెప్పిన ఆలయం బద్రీనాథ్ సమీపంలో ఉందని, కానీ అది దేవత సతికి అంకితం చేయబడిందని, 108 పవిత్ర శక్తిపీఠాలలో ఒకటిగా గుర్తించబడిందని ఆయన పేర్కొన్నారు. "ఉర్వశి" అనే ఆలయానికి పౌరాణిక ప్రాముఖ్యత ఉందని, నటితో ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.చట్టపరమైన ఫిర్యాదు దాఖలుఉర్వశి రౌతేలాపై మత విశ్వాసాలని దెబ్బతీశారనే ఆరోపణలతో ఉత్తరాఖండ్‌లోని పూజారుల సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనికి ప్రతిగా, నటి తన గురించి "గందరగోళం, తప్పుదారి పట్టించే" వ్యాఖ్యలు చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని బెదిరించింది.గౌరవం, బాధ్యత కోసం పిలుపుపుకార్లు వ్యాప్తి చేయడానికి లేదా ఆరోపణలు చేయడానికి ముందు వాస్తవాలను ధృవీకరించుకోవడం యొక్క ప్రాముఖ్యత ముగిసింది.

### పవన్
### కల్యాణ్‌తో సినిమానా అయితే నటించను..షాకిచ్చిన హీరోయిన్



హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్‌కు తెలుగులో మంచి క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా యూత్‌లో అనుపమ ఫుల్ పాపులారిటీ సంపాదించుకుంది. తన అందం, నటన, క్యూట్ ఎక్స్ ప్రెషన్స్‌తో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోంది ఈ కేరళ కుట్టి. త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన అ..ఆ సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అయిన అనుపమ పరమేశ్వరన్.. ఆ తరువాత యూత్‌ఫుల్ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది.రామ్, నాగ చైతన్య, నిఖిల్, నాని వంటి యంగ్ స్టార్స్‌తో ఈ అమ్మడు నటించింది. ప్రస్తుతం నాలుగైదు సినిమాలకుపైగానే అనుపమ చేతిలో ఉన్నాయంటే ఆమె డిమాండ్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా జోన్నలగడ్డ సిద్దుతో టిల్లు స్క్వేర్ సినిమాతో అనుపమ రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. సిద్దు జోన్నలగడ్డతో రెచ్చిపోయి రొమాన్స్ చేయడంతో అనుపమ పరమేశ్వరన్ ఒక్కసారిగా ట్రెండింగ్‌లో వచ్చింది.గతంలో ఎన్నడు లేనంత హాట్ కనిపించి అభిమానులకు షాకిచ్చింది. టిల్లు స్క్వేర్‌లో ఓ రేంజ్‌లో అందాలు ఆరబోసింది. సిద్దు జోన్నలగడ్డతో లిప్ లాక్‌లతో అమ్మడు రెచ్చిపోయింది. దీంతో ఇప్పుడు ఎక్కడ చూసిన కూడా అనుపమ రొమాన్స్ గురించే విపరీతమైన చర్చ సాగుతోంది. ప్రేమమ్ మూవీతో అడుగుపెట్టిన గుర్తింపు తెచ్చుకుంది.

# సమంత ప్రియుడు రాజ్ నిడిమోరు గురించి ఈ విషయాలు తెలుసా తిరుపతితో ఆయనకు లింకేంటంటే



సమంతా ప్రియుడు రాజ్ నిడిమోరు : నటి సమంతా తరచూ ప్రేమ వ్యవహారాలలో చిక్కుకుంటూ వార్తల్లో నిలుస్తున్నారు.

సినిమాల్లోకి వచ్చిన కొన్ని సంవత్సరాలకే నటుడు సిద్ధార్థ్‌తో ప్రేమలో పడ్డారు. ఇద్దరూ జంటగా చాలా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.వీరి ప్రేమ పెళ్లి వరకు వెళ్లి చివరి నిమిషంలో ఆగిపోయిందని వార్తలు వచ్చాయి. సిద్ధార్థ్‌తో విడిపోయిన తర్వాత నటనపై దృష్టి పెట్టిన సమంతా, తెలుగు, తమిళంలో అగ్ర హీరోలతో నటించి స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు.విడాకుల్లో ముగిసిన సమంతా మొదటి పెళ్లి ఈలోగా నటుడు నాగ చైతన్యతో సమంతా ప్రేమలో పడ్డారు. ఇరు కుటుంబాలు అంగీకరించడంతో 2017లో వీరి వివాహం ఘనంగా జరిగింది. నాలుగేళ్లకే వీరి వైవాహిక జీవితం ముగిసింది. 2021లో నాగ చైతన్యతో విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత నాగ చైతన్య నటి శోభితను రెండో పెళ్లి చేసుకున్నారు.నాగ చైతన్య రెండో పెళ్లి చేసుకున్న తర్వాత, ఇప్పుడు సమంతా కూడా రెండో పెళ్లికి సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం రాజ్ నిడిమోరు. ఇటీవల సమంతా, రాజ్ కలిసి చాలా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.దీంతో వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. రాజ్‌తో కలిసి పికిల్ బాల్ పోటీ చూసిన సమంతా, ఇటీవల ఆయనతో కలిసి తిరుపతికి వెళ్లారు. దీంతో వీరి ప్రేమ వ్యవహారం చర్చనీయాంశమైంది.ఎవరీ రాజ్ నిడిమోరు? తిరుపతికి ఆయనకు సంబంధం ఏంటి?రాజ్ నిడిమోరు దర్శక ద్వయంలో ఒక దర్శకుడు. వీరిద్దరు కలిసే సినిమాలు రూపొందిస్తున్న విషయం తెలిసిందే. బాలీవుడ్‌లో విజయవంతమైన 'ది ఫ్యామిలీ వహించారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com